# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం, 05 నవంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 178 | పేజీలు: 12 | వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:12 AM , సూర్యాస్తమయం : 05:53 PM. దిన ఆనందాది యోగము : ఉత్పాత యోగము , ఫలితము: కష్టములు కలుగును, ధననష్టము కలుగును

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com


## నేడు నగరానికి రాహుల్

400 మంది ప్రతినిధులతో ఇంటరాక్షన్
కులగణనపై చర్చించే ఛాన్స్

హైదరాబాద్,నవంబర్4(ప్రజాజ్యోతి): ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మంగళవారం హైదరాబాద్ రానున్నారు. బోయిన్ పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్ లో మేధావులతో జరిగే సమావేశంలో పాల్గొంటారు. దాదాపు 400 మంది వివిధ వర్గాల వారితో ఇంటరాక్ట్ అవుతారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణలో కులగణన

## జనవరి 1నుంచి ఆన్‌లైన్‌లో టెట్ పరీక్ష

తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్,నవంబర్4(ప్రజాజ్యోతి): తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదలైంది. పాఠశాల విద్యాశాఖ ఈమేరకు నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. నవంబర్ 5 వ తేదీ నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తులు

మిగతా 2లో..

# నేడే అమెరికా అధ్యక్ష ఎన్నికలు

ట్రంప్, కమలాహారిస్ మధ్య పోటాపోటీ

గెలుపోటములపై స్వల్ప తేడా అంటున్న విశ్లేషకులు

న్యూయార్క్ రాష్ట్రంలో బెంగాలీలోనూ బ్యాలెట్

న్యూయార్క్,నవంబర్4(ప్రజాజ్యోతి): ఇప్పుడు అందరి దృష్టి అమెరికా అధ్యక్ష ఎన్నికలపైనే ఉంది. నవంబర్ 5న అంటే మంగళవారమే ఓటింగ్ జరుగగనుంది. అధ్యక్ష ఎన్నికలు తుది దశకు చేరుకోగానే ఇప్పుడు అందరి దృష్టి స్వింగ్ స్టేట్స్ పైనే ఉన్నాయి. అమెరికా ఎన్నికల ఫలితాలను మూడు రకాల రాష్ట్రాలు నిర్ణయిస్తాయి. వీటిని రెడ్, బ్లూ, స్వింగ్ స్టేట్స్ అంటారు. 1980 నుంచి రిపబ్లికన్స్ విజయం సాధిస్తున్న వాటిని రెడ్ స్టేట్స్ అంటారు. అలాగే 1992 నుంచి డెమోక్రాట్లకు అనుకూలంగా ఉన్న రాష్ట్రాలను బ్లూ స్టేట్స్ అంటారు. ఇక స్వింగ్ స్టేట్స్ లో రెండు పార్టీల మధ్య గెలుపోటములు దోబూచులాడుతాయని భావిస్తారు. ఈసారి ఎవరు గెలిచినా స్వల్ప మెజారిటీతోనే గెలువనున్నారు. ఎందుకంటే పోటీ చాలా తీవ్రంగా ఉన్నది. రాయిటర్స్, ఐపిఎస్ఓఎస్ పోల్ గత వారం అక్టోబర్ 29న ప్రచురించిన దాని ప్రకారం కమలా హారిస్ కే ఆధిక్యత ఉంది. సింగిల్ పర్సంటేజ్ ఆధిక్యతతో డెమోక్రట్లు ఉన్నారు. డెమోక్రాట్లు 44 శాతం, రిపబ్లికన్లు 43 శాతం మేరకు ఓట్లు పొందనున్నారని అంచనా. ఓ సర్వే ప్రకారం స్వింగ్ స్టేట్స్ అరిజోనా, జార్జియా, మిచిగాన్, నెవడా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్ లలో రిపబ్లికన్ నామినికే మొగ్గు ఉంది. అమెరికాలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త నేట్ సిల్వర్ తాజాగా తన అంచనాలను వెల్లడించారు. ట్రంప్-హారిస్‌ల మధ్య హోరాహోరీ పోరు తప్పదన్నారు. అయితే కొంచెం మొగ్గు మాత్రం రిపబ్లికన్ల వైపే ఉందని చెప్పారు. ఈమేరకు న్యూయార్క్ పోస్టు కథనం ప్రచురించింది. సిల్వర్ మోడల్ అంచనాల ప్రకారం ట్రంప్‌నకు ఎలక్టోరల్ కాలేజ్‌లో 51.5 శాతం ఓట్లు లభించే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. హారిస్ వైపు 48.1శాతం మంది మొగ్గు చూపుతున్నారన్నారు.

మిగతా 12లో..




# ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తాం

## త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు

- రాజకీయ పార్టీల రెచ్చగొట్టే ప్రకటనలు నమ్మొద్దు
- గత పదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన విద్యా వ్యవస్థ
- ప్రజా ప్రభుత్వంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు
- ప్రభుత్వ పాఠశాలలకు, కళాశాలలకు ఉచిత విద్యుత్
- విద్యార్థులతో ఇష్టాగోష్టిగా సీఎం రేవంత్ రెడ్డి
- ధాన్యం కొనుగోళ్లు సాఫీగా సాగేలా ప్రత్యేక అధికారి
- ప్రతి ఉమ్మడి జిల్లాకో ప్రత్యేక అధికారిగా ఐఏఎస్‌లు

హైదరాబాద్, నవంబర్4(ప్రజాజ్యోతి): గత పదేళ్లలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. ప్రజా ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తుందని చెప్పారు.ప్రభుత్వ పాఠశాలలకు, కళాశాలలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నామన్నారు. ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నామన్నారు. విద్యార్థులతో సీఎం ఇష్టాగోష్టిగా మాట్లాడారు.హా’త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. యువజన సంఘాలు బడి బయట ఉన్న విద్యార్థులను బడిలో చేర్పించేలా చొరవ చూపాలి. స్కూల్స్, కాలేజీల్లో డ్రాప్ అవుట్స్ సంఖ్య తగ్గాలి. ఇది

మిగతా 2లో..



## తెలంగాణలో బిసి కమిషన్ ఏర్పాటు

చైర్మన్‌గా విశాంత్ర ఐఏఎస్ వెంకటేశ్వరరావు
ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్, నవంబర్4(ప్రజాజ్యోతి): స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసింది. రిటైర్డ్ ఐఏఎస్ బూసాని వెంకటేశ్వర రావును ప్రభుత్వం ప్రత్యేక కమిషన్‌కు చైర్మన్‌గా నియమించింది. సెక్రటరీగా ఐఎఫ్ఎస్ అధికారి బి.సైదులును నియమించింది. హైకోర్టు ఆదేశాలతో ప్రభుత్వం ఈ కమిషన్ ను ఏర్పాటు చేసింది. రిజర్వేషన్లపై అధ్యయనం చేసి నెల రోజుల లోపు నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును పరిగణనలోకి తీసుకొని ముందుకు వెళ్లాలని ఇప్పటికే సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఇదే అంశంపై ఆదివారం మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్, ఉన్నతాధికారులతో

మిగతా 2లో..

# ప్రజల గొంతుతడిపే అద్భుత స్కీం అమృత్

## ప్రతి ఇంటికీ నీరు అందించాలన్నదే మా లక్ష్యం

అమృత్ స్కీంలో ఇప్పటికే 1 కోటి 34 లక్షల నీటి కనెక్షన్‌లు
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమృత్ పథకం అమలు
అమృత్1, 2 కింద రాష్ట్రానికి రూ.6,876 కోట్లు కేటాయింపు
అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా పనిచేస్తాం
పగలు, పట్టింపులు పక్కన పెట్టి కరీంనగర్ నియోజకవర్గ అభివృద్ధికోసం పనిచేద్దాం
టెంపుల్ సర్క్యూట్ పరిధిలోకి వేములవాడ, కొండగట్టు ఆలయాలు
కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి

- కరీంనగర్ లో అమృత్ 2 పథకాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి
- కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు హాజరు

ప్రజాజ్యోతి, కరీంనగర్ బ్యూరో: ప్రజల గొంతు తడిపేందుకే.. అమృత్-2.0 దేశంలో ఇంటింటికీ నల్లా కనెక్షన్లు ఇచ్చి ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు కేంద్ర ప్రభుత్వం అమృత్ -2.0 కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.సోమవారం కరీంనగర్ లోని ఉజ్వల పార్కు సమీపంలో

మిగతా 12లో..



## యాప్ ద్వారా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక

- అర్హులైన పేదలందరికీ ఇళ్ల నిర్మాణం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



ఖమ్మం,నవంబర్4(ప్రజాజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పార్టీలకు, కులాలకు అతీతంగా గ్రామ సభలు పెట్టి అర్హులైన పేదలకు ఇళ్లు నిర్మించే కార్యక్రమం చేపట్టామని అన్నారు.మరో రెండు రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల పక్రియ మొదలవుతుందని

మిగతా 12లో..

## ప్రజలపై భారం పడకూడదు

- ఆదాయం పెంచే మార్గాలపై దృష్టి సారించాలి
- ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- రిసోర్స్ మొబిలైజేషన్ కేబినెట్ సబ్‌కమిటీ
- ఆదాయా మార్గాలపై ప్రభుత్వం దృష్టి



హైదరాబాద్, నవంబర్4(ప్రజాజ్యోతి): ప్రజలపై భారం పడకుండా ఆదాయం పెంచే మార్గాలపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన రిసోర్స్ మొబిలైజేషన్ కేబినెట్

మిగతా 12లో..

## ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం

లోతైన లోయలోపడ్డ బస్సు
36 మంది ప్రయాణికులు మృతి

అల్మోరా, నవంబర్4(ప్రజాజ్యోతి): ఉత్తరాఖండ్‌లోని అల్మోరా జిల్లాలో సోమవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదం యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఓవర్‌లోడ్‌తో కూడిన బస్సు లోతైన లోయలో పడడంతో 36 మంది ప్రయాణికులు మరణించారు.మరో 19 మంది గాయపడ్డారు. ఈ ప్రమాద ఘటనపై ప్రధాని మోడీ, కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సహా పలువురు నేతలు సంతాపం

మిగతా 12లో..



# పెండింగ్ బిల్లులకోసం చలో హైదరాబాద్

- ఎక్కడిక్కడే మాజీ సర్పంచుల అరెస్టు
- మద్దతుగా బిఆర్ఎస్ నేతల ఆందోళన
- హరీశ్‌రావు, తదితరుల అరెస్టు
- అరెస్టులను ఖండించిన కేటీఆర్, తదితరులు
- మాజీ సర్పంచుల అరెస్టు అప్రజాస్వామికం
- అరెస్టును తీవ్రంగా ఖండించిన బండి సంజయ్

హైదరాబాద్,నవంబర్4(ప్రజాజ్యోతి): పెండింగ్ బిల్లులు విడుదల చేయాలంటూ తెలంగాణలో మాజీ సర్పంచులు పోరుబాట పట్టారు. సీఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రం ఇచ్చేందుకు హైదరాబాద్ చేరుకుని ఓ హోటల్‌లో సమావేశమయ్యారు. అనంతరం హోటల్ బయటకు వచ్చిన వారిని పోలీసులు అరెస్టు చేశారు. ఛలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చారు.మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టిన వారిని ఎక్కడికక్కడ పోలీసులు అరెస్ట్ చేశారు. తమ సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి వినతి పత్రం ఇవ్వనున్నామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేసారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఓ హోటల్‌లో సమావేశమైన మాజీ సర్పంచులను అదుపులోకి తీసుకున్నారు. దీంతో రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండి మధుసూదన్ రెడ్డి,

మిగతా 2లో..



## ఆనాడు సర్పంచులను మోసి చేసి.. నేడు వారితో కలసి ధర్నాలు చేయడమా!

బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం
బకాయిలను మార్చిలోగా చెల్లిస్తామని హామీ
కేంద్రమంత్రులు రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శలు

హైదరాబాద్,నవంబర్4(ప్రజాజ్యోతి): తెలంగాణలో సర్పంచ్‌లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పెట్టిన బకాయిలకు తాము భరోసా అని అన్నారు. అయితే బకాయిలు

మిగతా 12లో..



# అమెరికా ఎన్నికలు.. ఫెడ్ వడ్డీరేట్లు

## దేశీయ మార్కెట్లో భారీ కుదుపు

## ఆరులక్షల కోట్లు ఆవిరి

ముంబయి, నవంబర్4(ప్రజాజ్యోతి): దేశీయ మార్కెట్లు మరోమారు బేర్‌మన్నాయి. భారీగా నష్టాలను మూటగట్టుకున్నాయి. అమెరికా ఎన్నికల ప్రభావంతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి భారీ నష్టాల్లో ముగిశాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్, ఐటీ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి సూచీలను పడేశాయి. సెన్సెక్స్, నిఫ్టీ ఒక్కో శాతం మేర నష్టపోయాయి. అమెరికా ఎన్నికలు, వడ్డీ రేట్లపై త్వరలో ఫెడ్ తన నిర్ణయాలను ప్రకటించనుండడంతో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబర్ 5న జరగనుండటంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లపై ఇది ప్రభావం చూపించే అంశంగా నిలిచింది. ఫెడ్ వడ్డీ రేట్ల నిర్ణయాలు ఈ నెల 7న వెలువడనుండడంతో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరించారు. ఇంట్రాడేలో సెన్సెక్స్ దాదాపు 1500 పాయింట్ల మేర నష్టపోగా.. ఆ తర్వాత కాస్త కోలుకుంది. నిఫ్టీ 24 వేల మార్కును కోల్పోయింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం విలువ



మిగతా 2లో..

# సంపాదకీయం

## నేతిబీర చందంగా.. టిటిడి పాలకమండలి !

క్విడ్‌ప్రోకో...ఈ పదం వైఎస్ హయాంలో జగన్ గురించి బాగా ప్రాచర్యం పొందింది. నీకు మేలు చేసినందుకు...నాకు ఆర్థికంగా మేలు చేయడం అన్న పరిభాషలో వాడారు. తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారం అడ్డం పెట్టుకుని వైఎస్ జగన్ కంపెనీలకు మేళ్లు చేస్తే...అందుకు ప్రతిఫలంగా ఆదాయం పొందారని జగన్‌పై ఆరోపణలు ఉన్నాయి. జగన్ పాలనా కాలంలో కూడా ఇదే వ్యాప్తి చెందింది. చివరకు ఓట్లను రాబట్టు కోవడం కోసం బటన్ నొక్కి..డబ్బుల పందేరం చేశారు. అయితే ప్రజలు ఈ తాయిలాలకు లొంగలేదు. ఇక్కడ క్విడ్‌ప్రోకో పనిచేయలేదు. దీంతో మరోమారు జగన్‌కు అధికారం దక్కలేదు. స్థూలంగా ఇదీ జగన్ క్విడ్‌ప్రోకో.. వ్యవహారం. ఇప్పుడు అచ్చం అలాంటి వ్యవహారమే టిటిడి విషయంలో జరిగింది. చంద్రబాబు కూడా క్విడ్‌ప్రోకోను ఆశ్రయించారు. విపక్షంలో ఉన్న సమయంలో వార్తల పరంగా తనకు అండగా ఉన్న ఓ ఛానల్ ప్రతినిధిని ఏకంగా టిటిడి ఛైర్మన్‌ను చేసేసారు. అనూహ్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కనిపించినా..దీనివెనక క్విడ్‌ప్రోకో దాగి వుందని మెల్లగా జనాలకు ఇప్పుడిప్పుడే అర్థం అవుతోంది. కొండంత రాగం తీసి..ఇప్పుడు చంద్రబాబు తన సహజ రాజకీయన్యాయం పాటించారు. ఒకటి సొంత కులానికి చెందిన కమ్మవారిని నియమించుకున్నారు. జగన్ హయాంలో సొంతకులానికి చెందిన క్రిష్టియన్‌ను నియమించారు. జగన్ నిర్ణయానికి,చంద్రబాబు నిర్ణయానికి పెద్దగా తేడాలేదని గుర్తించాలి. తిరుమలను ప్రక్షాళనచేస్తా... తిరుమలను పరమ పవిత్రంగా మారుస్తానని చంద్రబాబు నాయుడు అధికారం లోకి రాగాను ప్రకటించారు. కొత్త ఇవోగా శ్యామలరావును పంపించారు. జెఇవోగా వెంకయ్య చౌదరిని పంపారు. ఆ తరవాత జగన్ హయాంలో లడ్డూ కల్తీ జరిగిందని గగ్గోలు మొదలయ్యింది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన మొదలయ్యింది. ఆందోళనలు, ధర్నాలు,సనాతన ధర్మం ఇలా..పోరాటాలు సాగాయి. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా సనాతన ధర్మాన్ని భుజానికి ఎత్తుకున్నాయి. అయితే ఇదంతా మంచికే అనుకునే సమయంలో కుండెడు తేనులో నీటిబొట్టు వదిలినట్లుగా తిరుమల పవిత్ర వ్యవహారం సాగింది. టిటిడి బోర్డులో ఆధ్యాత్మికతకు చోటిస్తారని అంతా భావించారు. తిరుమల వ్యవహారాలను చక్కిదిద్దుతానన్న చంద్రబాబు ప్రకటనను నమ్మారు. కానీ చంద్రబాబు తన చాణక్యాన్ని ప్రదర్శించి, తన రాజకీయపోరాటానికి మద్దతుగా నిలిచిన ఓ టీవీ ఛానల్ యజమాని బిఆర్ నాయుడును టిటిడి ఛైర్మన్ పదవికి ఎంపికచేశారు. నిజానికి ఇంత ఉదాత్తమైన పదవిని ఆధ్యాత్మిక ప్రయాణం సాగిస్తున్న ఎందరో మహానుభావుల్లో ఒకరిని ఎంపికచేస్తారి అంతా అనుకున్నారు. ఎందుకంటే చంద్రబాబు అలాంటి వాగ్దానాలు చేశారు. అలాంటి వారిని ఎవరినైనా ఎంపిక చేస్తారని భావించారు. రాజకీయంగా నిస్వార్థంగా ఉన్నవారిని ఎంపిక చేసి, తిరుమల శ్రీవారిని భక్తులకు చేరువ చేస్తారని నమ్మారు. నేను మారానని చెప్పిన చంద్రబాబు మారలేదని రుజువు చేసుకున్నారు. మొత్తంగా టీటీడీ పాలకమండలి నియామకంలో గందరగోళం నెలకొంది. టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడు, కొందరు సభ్యులపై విమర్శలు వచ్చినా ...నిర్ణయం మారలేదు. మిడ్ నైట్ మసాలా షో నడిపిన వాళ్లకి టీటీడీ బాధ్యతలా..? అంటూ సోషల్ మీడియాలో దుమారం రేగుతోంది. కొందరు ఇతర రాష్ట్రాల సభ్యులపై కూడా ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా ఆధ్యాత్మికత కోసం పాటుపడుతున్న ఏ ఒక్కరూ ప్రస్తుత పాలకమండలిలో చోటు దక్కించుకోలేదు. నిజంగానే తిరుమల పవిత్రతను కాపాడాలన్నా, పటిష్టంగా మార్చాలన్నా అనేకమంది అకింత భావంతో పనిచేస్తున్నవారు ఉన్నారు. మాజీ డిజిపి అరవిందరావు ఉన్నారు. ఆయన ఎపికి చెందిన వారే. గతంలో సిఎస్‌గా, టిటిడి ఇవోగా పనిచేసిన ఎల్వీ సుబ్రమణ్యం ఉన్నారు. ఐవైఆర్ కృష్ణారావు లాంటి వారు ఉన్నారు. వీరంతా ఇవోలుగా బాగా పనిచేసిన అనుభవం కలిగిన వారు. వీరు కాకుండా రాజకీయంగా నిస్వార్థంతో ఉన్నవారు కూడా ఉన్నారు. కానీ వీరెవ్వరూ ముఖ్యమంత్రి చంద్రబాబు కళ్లకు ఆనలేదు. కారణం ఏమంటే ఇలాంటి వారితో ..తనకు పెద్దగా రాజకీయంగా ఒరిగేదేమీ ఉండదు కనుక. ఇకపోతే ఆధ్యాత్మిక రంగంలో ఉన్న వారికి కూడా పాలకమండలిలో చోటు దక్కలేదు. టీటీడీ పాలక మండలిలో బ్రాహ్మణులకు మొండి చెయ్యి ఇచ్చారు. ఏపీ నుంచి ఒక్క బ్రాహ్మణ వ్యక్తికి కూడా టీటీడీలో చోటు దక్కలేదు. సీఎం చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన హామీని గాలికి వదిలేశారు. టీడీపీ మేనిఫెస్టోలో టీటీడీ పాలకమండలిలో ఒక బ్రాహ్మణ వ్యక్తికి సభ్యులుగా అవకాశం ఇస్తామని హామీ ఇచ్చి దానిని తుంగలో తొక్కారు. బీఆర్ నాయుడుకు టీటీడీ చైర్మన్ పదవి ఇస్తారని ఎవరు కూడా ఊహించి ఉండరు. అందుకే ఇప్పుడు టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడు నియామకం చర్చనీయాంశంగా మారింది. బిఆర్ నాయుడుతో ఎన్నికల కంటే చాలా ముందే టీడీపీ ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. దానిలో భాగంగానే టిడిపికి ఆయన సారథ్యంలోని ఛానల్ బహుళ ప్రచారం నిర్వహించింది. ఇదంతా ఒక ఎత్తయితే రాష్ట్ర విభజన జరిగిన తరవాత తెలంగాణ ఎమ్మెల్యలేను అవమానాలకు గురిచేస్తున్నారు. వారి సిఫార్సులను పరిగణనలోకి తీసుకోవడం లేదు. మనమంతా ఒక్కటే.. అన్నదమ్ముల్లా కలసి ఉందామని చెబుతున్న వారు తెలంగాణ పట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో(టీటీడీ) తెలంగాణ ఎమ్మెల్యేల సిఫారసు లేఖలు రద్దు చెయ్యడం చాలా బాధాకరమని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఇప్పటికే పేర్కొన్నారు. టీటీడీలో తెలంగాణ భక్తులకు దర్శనాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. టీటీడీ ఇప్పటికైనా తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలు తీసుకొని దర్శనాలు కేటాయించాలని చేసిన డిమాండ్‌పై చంద్రబాబు స్పందించక పోవడం దారుణం కాక మరోటి కాదు. డిసెంబర్‌లో జరిగే తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యేలందరూ కలిసి ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుదని కూడా హెచ్చరిం చారు. కాగా శ్రీవారి దర్శనా నికి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలు తీసుకోవడం లేదనే విషయాన్ని దయల్ యువర్ ఈఓలో శ్యామలా రావు స్వయంగా చెప్పిన విషయాన్ని అనిరుధ్ రెడ్డి ప్రస్తావించారు. శ్రీవారి దర్శనానికి ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన సిఫారసు లేఖలు మాత్రమే అనుమతిస్తు న్నామని చెప్పారని తెలిపారు. అందుకే 'తెలంగాణ ఎమ్మెల్యేల సిఫారసు లేఖలు టీటీడీ రద్దు చేసింది. తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు సమన్యాయం, గౌరవం కల్పించాలి. తెలంగాణలో భద్రాచలంతో పాటు ముఖ్య పుణ్యక్షేత్రాలలో ఏపీ ప్రజాప్రతినిధులకు ప్రాముఖ్యత ఇచ్చి గౌరవిస్తున్నారు. తిరుమలలో కూడా తెలంగాణ సిఫారసు లేఖలు దర్శనాలు కేటాయించి గౌరవించాల్సి ఉంది.

# పెండింగ్ బిల్లులకోసం చలో హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి..

రేపాక నాగయ్య, గుర్రాలదండి ఆంజనేయులు, దుంప ఆంజనేయులుతోపాటు పలువురు మాజీ సర్పంచులను అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా ధరాకు మద్దతగా వచ్చిన మాజీ మంత్రి హరీశ్ రావును అరెస్ట్ చేశారు పోలీసులు. మాజీ సర్పంచులకు మద్దతుగా తిరుమలగిరి పీఎస్ ముందు రోడ్డుపైన హరీశ్ రావుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు మండలి ప్రతిపక్ష నేత మధుసూధనాచారి, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ సంజయ్ తోపాటు పలువురు నిరసనకు దిగారు. దీంతో పోలీసులు వాళ్లను పీఎస్ కు తరలించారు.పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ ఛలో హైదరాబాద్‌కు మాజీ సర్పంచ్ లు పిలుపునిచ్చారు. అయితే హైదరాబాద్ కు వెళ్లకుండా మాజీ సర్పంచ్ లను ముందస్తుగా అరెస్ట్ చేశారు పోలీసులు . జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న పలువురు మాజీ సర్పంచులను అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్లకు తరలించారు. మాజీ సర్పంచుల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సీఎంను కలిసేందుకు వచ్చిన వారిని అడ్డుకోవడం అప్రజాస్వామికమన్నారు. గ్రామాభివృద్ధి కోసం ఖర్చు చేసిన డబ్బు ఇవ్వాలని కోరితే అరెస్టులు చేస్తారా అని ప్రశ్నించారు. వారంతా అప్పులు తెచ్చి, ఆస్తులు అమ్మి, భార్యాపిల్లల బంగారం తాకట్టు పెట్టారన్నారు. ప్రజాపాలన అంటే ఊరికి సేవ చేసిన మాజీ సర్పంచులను అరెస్టు చేయడమేనా?అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తారు.. సర్పంచులకు చెల్లించరా? అని నిలదీశారు. మాజీ సర్పంచులను వెంటనే విడుదల చేయాలని.. బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ పోరుబాటకు పిలుపునిచ్చిన మాజీ సర్పంచ్‌లను రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో మాజీ మంత్రి పోస్టు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని హైదరాబాద్‌కు వస్తే వారిని అడ్డుకోవడం, అక్రమంగా నిర్బంధించడం అప్రజాస్వామికమన్నారు. అప్పులు తెచ్చి, ఆస్తులు అమ్మి, భార్యా పిల్లల మీద ఉన్న బంగారం కుదువ పెట్టి గ్రామ అభివృద్ధి కోసం చేసిన డబ్బులు ఇవ్వాలంటే ప్రభుత్వం అరెస్టులు చేస్తోందని మండిపడ్డారు.ప్రజాపాలన అంటే ఊరికి సేవ చేసిన సర్పంచ్‌లను అరెస్టులు చేయడమేనా అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ, చిన్న పనులు చేసిన మాజీ సర్పంచ్‌లకు మాత్రం బిల్లులు చెల్లించక పోవడంలో ఆంతర్యం ఏమిటని నిలదీశారు. అక్రమంగా నిర్బంధించిన, అరెస్టులు చేసిన మాజీ సర్పంచ్‌లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ బిల్లులను తక్షణం చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీష్‌రావు ఎక్స్‌లో పోస్టు చేశారు. పెండింగ్ బిల్లుల కోసం మాజీ సర్పంచులు ఏడాదిగా తిరుగుతున్నారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. వారి కుటుంబాలను రోడ్డున పడేయడం దారుణమని పేర్కొన్నారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న వారిని ఎందుకు అరెస్టు చేస్తున్నారని ప్రశ్నించారు. పల్లె ప్రగతి పేరుతో తాము చేపట్టిన కార్యక్రమానికి తూట్లు పొడిచారని కేటీఆర్ ఆరోపించారు. పెండింగ్ బిల్లులన్నీ చెల్లిస్తామని చెప్పిన కాంగ్రెస్ మాట తప్పిందని విమర్శించారు. సమస్యను పరిష్కరించకుండా పోలీసులతో ఆందోళనలను అణదొక్కాలని చూడటం అవివేకమన్నారు. అరెస్ట్ చేసిన సర్పంచ్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచ్‌లు అప్పుల పాలవడానికి కారకులు భారాస, కాంగ్రెస్ పార్టీలేనన్నారు.



బిల్లులు విడుదల చేయాలన్న మాజీ సర్పంచులను అరెస్టు చేయడాన్ని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఖండించారు.
ప్రజాపాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్, రేవంత్ సర్కార్ ఉదయం 4 గంటలకే వారిని అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లలో బందించడం హేయమైన చర్య అన్నారు. అప్పులు తెచ్చి చేసిన పనులకు బిల్లులు అడిగితే అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు చేసిన పనులకే డబ్బులు ఇవ్వమంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఇంత కోపమొచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌కు మాజీ సర్పంచులంటే ఎందుకింత కోమని విమర్శించారు. చిన్న కాంట్రాక్టర్లకు చెల్లించేందుకు డబ్బులు ఉండవు కానీ, బడా కాట్రాక్టులకు కమిషన్ల కోసం బిల్లులు చెల్లించేందుకు డబ్బులు ఉంటాయన్నారు. సర్పంచ్‌లకు బిల్లులు చెల్లించడానికి డబ్బులు లేవు కానీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాజగోపాల్ రెడ్డిలకు ఇవ్వడానికి, రూ.లక్షన్నర కోట్లతో మూసీ ప్రాజెక్ట్ చేపట్టడానికి రేవంత్ రెడ్డి దగ్గర డబ్బు ఉందని మండిపడ్డారు. పది నెలలుగా అడుగుతున్నా బిల్లులు చెల్లించకుండా సర్పంచ్‌లను ప్రభుత్వం వేధిస్తున్నదని చెప్పారు. ఇప్పటికే గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడింది, పారిశుద్ధ్యం పడకేసిందని విమర్శించారు. మాజీ సర్పంచ్‌ల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ చేసిన మాజీ సర్పంచ్‌లను బేషరతుగా విడుదల చేయాలన్నారు. మాజీ సర్పంచులను అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి రాగానే పెండింగ్ బిల్లులన్నీ చెల్లిస్తామని చెప్పిన కాంగ్రెస్.. మాట తప్పిందని విమర్శించారు. ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఇవ్వాలని విన్నవించినా చెల్లించకపోవడం సిగ్గుచేటన్నారు. సమస్యను పరిష్కరించకుండా పోలీసులతో అణగదొక్కాలని చూస్తారా? అని మండిపడ్డారు. కాంగ్రెస్, భారాస పార్టీలకు మాజీ సర్పంచ్ కుంటుంబాల ఉసురు తగులుతుందన్నారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లయిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. యూఎస్‌కు చెందిన 'ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ భాజపా' ఎన్ఆర్ఐ నేతలతో ఆయన దృశ్యమాధ్యమం ద్వారా సమావేశమయ్యారు. అతి తక్కువ కాలంలో కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత నెలకొందని, రాష్ట్రంలో సీఎం హామీలకు విలువ లేకుండా పోయిందన్నారు. దక్షిణాదికి అన్యాయం పేరుతో ఆ పార్టీ దుష్ప్రచారం చేస్తోందని, మీడియా ప్రచారం తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. భారాస పనైపోయిందని, ఆ పార్టీలో క్యాడర్ లేరన్నారు. ఆ పార్టీలో కొంతమంది నేతలు అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. 2028 ఎన్నికల్లో తెలంగాణలో భాజపా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఆదాయం కోసం కాకుండా ఆలయాల్లో ప్రజలకు సేవలందిస్తామని, హిందూ ధర్మం, ప్రజల ఆలోచనలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. కనీసం ఐదుగురు విదేశీయులను భారత్‌లో పర్యటించేలా కృషి చేయాలని ఎన్నారైలకు ఆయన సూచించారు. దేశాభివృద్ధి కోసం తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని కోరారు.

## కెనడాలో పరిస్థితులపై కేంద్రం ఆందోళన

### హిందూ దేవాలయంపై దాడి దారుణం తీవ్రంగా ఖండించిన విదేశాంగ శాఖ

న్యూఢిల్లీ,నవంబర్4(ప్రజాజ్యోతి): కెనడాలో ఖలిస్థానీల దాడిపట్ల కేంద్రం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అక్కడి హిందువులు లక్ష్యంగా దాడులు జరగడం దారుణమని పేర్కొంది. కెనడాలో మరోసారి రెచ్చిపోయిన ఖలిస్థానీలు.. అక్కడి బ్రాంప్టన్‌లోని హిందూ ఆలయాన్ని లక్ష్యంగా చేసుకొని భక్తులపై దాడులు చేశారు. దీనిపై భారత ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడారు. ఉగ్రవాదులు, వేర్పాటువాదుల హింసాత్మక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాయమని, ఈ తరహా దాడుల నుంచి అన్ని ప్రార్థనాస్థలాలను సంరక్షించాలని మేం కెనడా ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు. హింసకు కారకులైన వారిని శిక్షిస్తారని మేం ఆశిస్తున్నాం. కెనడాలో మా దేశీయుల భద్రత గురించి భారత ప్రభుత్వం తీవ్ర ఆందోళన చెందుతోంది. భారతీయులకు కాన్సులర్ సేవలు అందించే దౌత్యవేత్తలు ఈ తరహా బెదిరింపులకు తలొగ్గరని జైస్వాల్ అన్నారు. బ్రాంప్టన్‌లోని ఆలయ కాంప్లెక్స్‌లో కొందరు ఖలిస్థానీలు భక్తులపై దాడులు చేస్తున్న వీడియో వైరల్‌గా మారింది. ఈనేపథ్యంలో ఆలయం వద్ద భారీగా భద్రతా దళాలను మోహరించారు. దీనిని ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్రంగా పరిగణించారు. అక్కడి ప్రజలు అన్ని మతాలను పాటించే హక్కును కాపాడతామని పేర్కొన్నారు. మరోవైపు కెనడా ఎంపీ చంద్ర ఆర్య స్పందిస్తూ కెనడాలో ఎంత తీవ్రస్థాయిలో హింసాత్మక తీవ్రవాదం పెరిగిపోయిందో ఈ ఘటన చెబుతోందన్నారు.

## జనవరి 1నుంచి ఆన్‌లైన్‌లో టెట్ పరీక్ష

మొదటిపేజీ తరువాయి..

సమర్పించేందుకు అవకాశం కల్పించారు. వచ్చే ఏడాది జనవరి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహించనున్నారు. పూర్తి వివరాల కోసం రేపటి నుంచి వెబ్‌సైట్‌లో సంప్రదించవచ్చు. కాగా, ఈ ఏడాది మే 20వ తేదీ నుంచి జూన్ 2వ వరకు ఆన్‌లైన్‌లో టెట్ పరీక్షలు నిర్వహించి ఇప్పటికే ఫలితాలు విడుదల చేసిన సంగతి తెలిసిందే. కాగా ఈ ఏడాది ఇది రెండో నోటిఫికేషన్ కావడం గమనార్హం.

## నేడు నగరానికి రాహుల్

మొదటిపేజీ తరువాయి..

ఈ నెల 6 నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో వివిధ వర్గాలతో ఇంటరాక్ట్ అయ్యేందుకు రాహుల్ వస్తున్నారు. కులగణన వాస్తవ పరిస్థితులపై మేధావులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నేతలతో భేటీ అవుతారు. ట్రాన్స్ జెండర్లు, మహిళలతోనూ ముచ్చటిస్తారు. కులగణన ఎలా చేయాలనే అంశాలపై వారితో చర్చిస్తారు. సాయంత్రం 4.45 గంటలకు ఆయన ప్రత్యేక విమానంలో బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుటారు. అక్కడి నుంచి సాయంత్రం 5 గంటలకు బోయిన్ పల్లి బయల్దేరుతారు. 5.20 గంటలకు అక్కడికి చేరుకొని 5.30 గంటల నుంచి 6.30 వరకు ఫ్లంలో అమలు చేయనున్న కుల గణనపై వివిధ వర్గాల, వివిధ రంగాల వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తారు. 7.10 లకు బేగంపేటకు చేరుకొని ఢిల్లీ బయల్దేరి వెళ్తారు.

## తెలంగాణలో బిసి కమిషన్ ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి..

జూబ్లీహిల్‌స్లో÷-ని తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి సమాలోచనలు జరిపారు. కులగణన, స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలో ఇటీవల హైకోర్టు లేవనెత్తిన అంశాలను సమీక్షించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 340, సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం రాజకీయాల్లో బీసీ రిజర్వేషన్ల కల్పన కోసం బీసీల జనాభా లెక్కలు తీసేందుకు ప్రత్యేక కమిషన్ ఉండాలని హైకోర్టు స్పష్టం చేసింది. రాష్ట్రంలో ఈ నెల 6 నుంచి సామాజిక,



ఆర్థిక, విద్య, ఉపాధి, కుల సర్వే ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు, న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా ఉండేందుకు కోర్టు తీర్పులను తప్పకుండా అనుసరించాలని సీఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారు కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్‌కు విశ్రాంత ఐఏఎస్ అధికారి బూసాని వెంకటేశ్వరరావు ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నెల రోజుల్లోగా దీనిపై నివేదిక అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. హైకోర్టు ఆదేశాల మేరకే కమిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

## అమెరికా ఎన్నికలు.. ఫెడ్ వడ్డీరేట్లు

మొదటిపేజీ తరువాయి..

రూ.6 లక్షల కోట్లు క్షీణించి రూ.448 లక్షల కోట్ల నుంచి రూ.442 లక్షల కోట్లకు చేరడం గమనార్హం. సెన్సెక్స్ ఉదయం 79,713.14 స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. క్రమంగా భారీ నష్టాల్లోకి జారుకుంది. ఆద్యంతం నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 78,232.60 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 941.88 పాయింట్ల నష్టంతో 78,782.24 వద్ద ముగిసింది. నిఫ్టీ 309 పాయింట్ల నష్టంతో 23,995.35 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ జీవనకాల కనిష్ఠమైన 84.11 స్థాయికి చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, ఎస్‌బీఐ, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు మినహా అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. అదానీ పోర్ట్స్, రిలయన్స్, సన్‌ఫార్మా, ఎన్టీపీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్ ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ 75 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2753 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇజ్రాయెల్-ఇరాన్‌ల మధ్య ఘర్షణలు పెరుగుతుండటంతో పీపా చమురు ధర సోమవారం రెండు శాతం వరకు పెరిగి 75 డాలర్లకు చేరింది. ఒపెక్? దేశాలు ఉత్పత్తి పెంచే విషయమై పెదవి విరుస్తున్నాయి. మన రూపాయి విలువ భారీగా పతనమైన జీవనకాల కనిష్ఠానికి రూ.84.11 చేరింది. దీంతో భారత విదేశీ కరెన్సీ నిల్వలపై దీని ప్రభావం పడనుంది. చమురు ధరల పెరుగుదల, రూపాయి పతనం వెరసి ఆర్‌బీఐ వద్ద ఉన్న డాలర్ల నిల్వలను తగ్గించే అవకాశం ఉంది. రెండో త్రైమాసిక ఫలితాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం కూడా మార్కెట్ సూచీల పతనానికి కారణంగా నిలిచింది. విదేశీ పోర్టుఫోలియో మదుపరులు భారీగా పెట్టుబడులను ఉపసంహరిస్తుండటం సూచీలు పడిపోవడానికి మరో కారణంగా నిలిచింది. ఒక్క అక్టోబర్ నెలలోనే వీరు రూ.1,13,858 కోట్లను ఉపసంహరించుకొన్నారు.



# ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తాం



మొదటిపేజీ తరువాయి..

యువతపై ఉన్న అతి పెద్ద బాధ్యత. యువతరం విద్యను నిర్లక్ష్యం చేయొద్దు. గంజాయి, డ్రగ్స్ లాంటివి పెను ప్రమాదకరం. అలాంటి వ్యసనాల బారిన పడొద్దు. విద్యార్థులు, నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలి. కొన్ని రాజకీయ పార్టీలు రెచ్చగొట్టే విధంగా చేసే ప్రకటనలు నమ్మొద్దు.విద్యార్థులకు చదువు, సామాజిక స్పృహ రెండూ ముఖ్యమే. చదువుకున్న వారు ప్రయోజకులు అవుతారు. సామాజిక స్పృహతో సమాజానికి సేవచేసే వారు సమాజంలో హీరోలు అవుతారు. పాఠశాలల్లో విద్యతో పాటు సామాజిక అవగాహన కల్పించేలా ఉపాధ్యాయులు గ్రూప్ డిస్కషన్స్ ఏర్పాటు చేయాలి. ఉన్నత చదువులు చదవాలి.. తెలంగాణ పునర్నిర్మాణంలో మీరంతా భాగస్వాములు కావాలి" అని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.హొపకొగా రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా జరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను సమర్థంగా అమలు చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఉమ్మడి జిల్లాకో ఐఏఎస్ ను ప్రత్యేక అధికారి గా నియమించింది. రైతులకు ఇబ్బంది తలెత్తకుండా అన్ని జిల్లాల్లో కొనుగోళ్లు చేపట్టాలని, ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలించి, ఏమైనా సమస్యలుంటే అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు.



దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.
టెండరు ప్రకటన నం..NED/E-28&29/2024-25 dt. 01.11.2024
PUB/1105
www.ireps.gov.inపై ఇ-టెండర్ల కోసం ఆఫర్లు ఆహ్వానించబడ్డాయి.
క్ర.సం.: 1, **టెండర్ నోటీసు నం.:** NED/E-28/2024-25, **పని పేరు:** నాందేడ్ డివిజన్‌లోని ఆదిలాబాద్ పిట్‌లైన్ వద్ద LHB కోచ్‌ల నిర్వహణ కోసం 750 V సబ్‌స్టేషన్ ఏర్పాటు. **సుమారు ఖర్చు:** రూ. 1,07,02,776/-, **బిడ్ సెక్యూరిటీ:** రూ. 2,03,500/-, **ఆఫర్ చెల్లుబాటు:** 60 రోజులు, **పూర్తిచేయు వ్యవధి:** 9 నెలలు, నాందేడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ www.ireps.gov.in వద్ద అందుబాటులో ఉంటుంది. **ముగింపు తేదీ మరియు సమయం:** 25.11.2024న 15.00 గంటలు.
క్ర.సం.: 2, **టెండర్ నోటీసు నం.:** NED/E-29/2024-25, **పని పేరు:** నాందేడ్ డివిజన్: 1. నాగర్‌సోల్ వద్ద ప్రతిపాదిత RPF కోసం 12 పడకల బ్యారక్ వసతి సౌకర్యాన్ని కల్పించడం ఇందులో ఫర్నిచర్, టాయిలెట్లు మొదలైనవి-విద్యుత్ ఏర్పాట్లు. 2. పర్భని & ముఖేడ్ వద్ద ఇప్పటికే ఉన్న RPF బ్యారక్‌ల నవీనీకరణ ఫర్నిచర్, టాయిలెట్లు మొదలైనవి కలుపుకొని విద్యుత్ ఏర్పాట్లు. 3. లాసూర్ మోడల్ పి-వే స్టోర్ డిపో కోసం ప్రతిపాదన-విద్యుత్ ఏర్పాట్లు. **సుమారు ఖర్చు:** రూ. 35,19,687/-, **బిడ్ సెక్యూరిటీ:** రూ.70,400/-, **ఆఫర్ యొక్క చెల్లుబాటు:** 60 రోజులు **పూర్తిచేయు వ్యవధి:** 12 నెలలు, నాందేడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ www.ireps.gov.in వద్ద అందుబాటులో ఉంటుంది. **ముగింపు తేదీ మరియు సమయం:** 25.11.2024న 15.00 గంటలు.
టెండర్ డాక్యుమెంట్ కోసం, పైన పేర్కొన్న విధంగా అర్హత ప్రమాణాలు, ప్రత్యేక షరతులు మొదలైన వాటి వివరాల కోసం మా వెబ్‌సైట్‌కి వెళ్లండి. ఆఫర్‌ను సమర్పించే ముందు ఆన్‌లైన్‌లో ఏదైనా కొరిజెండమ్ ప్రచురించబడిందో లేదో తనిఖీ చేయాలని సూచించబడింది.
**డివిజినల్ రైల్వే మేనేజర్ (ఎలక్ట్రికల్)/నాందేడ్**
A1412
తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in దర్శించండి

## కాగజ్ నగర్ లో గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి

కాగజ్ నగర్ టౌన్, నవంబర్ 4 (ప్రజాజ్యోతి):



కాగజ్ నగర్ పట్టణంలో గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి చెందిన ఘటన కాగజ్ నగర్ పట్టణంలో లో విషాదం చోటుచేసుకుంది స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ మడావి ఆనంద్ కుమార్ ఇంట్లో నిద్రలోనే గుండెపోటుతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు అస్వస్థకు గురైన కానిస్టేబుల్ ఆనంద్ ను గమనించిన స్థానికులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

## ఆపదలో అండగా ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్...!

### పేద కుటుంబానికి 15,000 ఆర్థిక సాయం...!

జైపూర్, నవంబర్ 04 ( ప్రజాజ్యోతి )

జైపూర్ మండలం ముదిగుంట గ్రామనికీ చెందిన పత్తి రజినీకాంత్ కుమారుదు పత్తి సాయి రాహుల్ కి ఎంబీబీఎస్ సీటు రావడం జరిగింది. కానీ వారిది పేద కుటుంబం కావడంతో ఫీజు కట్టలేని పరిస్థితిలో ఉండడం ఈ విషయం ఆత్మీయ చారిటబుల్



ట్రస్ట్ ని సంప్రదించడంతో ఆత్మీయ చారిటబుల్ నుండి వారి వంతుగా 15వేల రూపాయలను ఆర్థిక సాయం చేయడం జరిగింది. అధ్యక్షులు సట్ల మహేందర్ మాట్లాడుతూ. భవిష్యత్తులో ఏ అవసరమున్న మా ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని కుటుంబానికి అండగా నిలుస్తామని చదువుకునే ఏ విద్యార్థి కూడా ఆర్థిక ఇబ్బందులు పడకూడదని ఎవరికైనా ఆర్థిక ఇబ్బందులు ఉన్న సమస్యలున్న మాకు తెలియజేస్తే వారికి అండగా ఉంటామని మాట్లాడారు. పత్తి రజినీకాంత్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ ప్రజల మన్ననలు పొందుతూ, సేవా కార్యక్రమాలు చేస్తున్నారని వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సట్ల మహేందర్, కాయం తిరుపతి,బొద్దుల సతీష్,బి సతీష్, బి సంపత్, సిహెచ్ అశోక్, కే సంపత్,సుభాష్, కే అశోక్, పాల్గొన్నారు.

## 2వ వార్డులో ఇంటి ఇంటికే జీవన్ ప్రమాన్ కార్యక్రమం

బెల్లంపల్లి, నవంబర్ 04(ప్రజా జ్యోతి)

బెల్లంపల్లి పట్టణం లోని 2 వ వార్డులో ఉన్నటువంటి విశ్రాంత సింగరేణి కార్మికులకు మరియు వయో వృద్ధులకు పూర్తి ఉచితంగా, ప్రతి సంవత్సరం బ్యాంక్ లో అందచేయవల్సిన జీవన్ ప్రమాణ్/లైవ్ సర్టిఫికెట్ నమోదు ప్రక్రియ మరియు సింగరేణి హెల్త్ కార్డ్ రెన్యువల్ ను 2 వ వార్డు కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు నిచ్చకోల వంశీ కృష్ణ బస్తీలోని ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ స్వయంగా వయో వృద్ధుల వివరాలు ఆన్లైన్ ద్వారా నమోదు ప్రక్రియను ప్రారంభించాడు. అనంతరం వంశీ మాట్లాడుతూ వయోభారంతో ఉన్న వృద్ధులు ఇంటర్నెట్ సెంటర్ కి వెళ్ళటం జీవన్ ప్రమాన్ నమోదు చేయించుకోవడం ఇబ్బందికరంగా మారిందనే విషయాన్ని తెలుసుకొని బస్తి వాసుల కొరకు ప్రత్యేకంగా ఈ ప్రక్రియను ప్రారంభించానని తెలిపారు. బస్తి ప్రజలు ప్రతి ఒక్కరు ఈ అవకాశం ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇలా ఇంటి వద్దకే వచ్చి జీవన్ ప్రమాన్ వివరాలు నమోదు చేయటం పైన బస్తి వయోవృద్ధులు ఎంతో సంతోషించారు.

## వార్డులో మంచినీటి సరఫరా చేయాలి

బెల్లంపల్లి, నవంబర్ 04(ప్రజా జ్యోతి):

మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల బెల్లంపల్లిలో త్రాగునీరు సమస్యతో



అల్లాడుతున్నామని 6వ వార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు. అడా ప్రాజెక్టు నీరు రాక 4రోజులు గడుస్తున్నాయని బస్తివాసులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే చొరవ తీసుకొని బస్తీవాసులకు త్రాగడానికి నీరు అందించేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని వార్డు ప్రజలు డిమాండ్ చేశారు.

## రైతాంగానికి మద్దతు ధర కల్పించేందుకు సిసిఐ కొనుగోలు కేంద్రాలు

### ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

నవంబర్ 4 ముధోల్ (ప్రజజ్యోతి)

మార్కట్ లో పత్తి రైతుకు మద్దతు ధర కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా సి. సి. ఐ.కొనుగోళ్లు ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు.





భైంసా మార్కెట్ యార్డ్ లో సీసీఐ కొనుగోళ్లు ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హయాంలో నే రైతంగానికి మద్దతు ధరలు పెరిగాయి అన్నారు. రైతులకు ఇబ్బంది పెట్టవద్దని, అధికారులకు సూచించారు. 12 తేమ శాతం ఉంటే క్వింటాలుకు 7521 రూపాయల ధర ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ మార్కెట్ లో ధర తక్కువ ఉన్న నేపథ్యంలో, రైతులకు ధర రావాలన్న ఉద్దేశ్యం తో సిసిఐ కొనుగోళ్లపై దృష్టి పెట్టడం జరిగిందన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్ మాట్లాడుతూ, రైతుల సమస్య ల ఫరిష్కారం కోసం మార్కెట్ కమిటీ పాలక వర్గం పాటు పడుతుందన్నారు. నిరంతరం రైతులకు అందుబాటులో ఉంటానని ఏమైనా సమస్యలుంటే తెలియజేయాలన్నారు. కార్యక్రమం లో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్, డైరెక్టర్ లు, నాయకులు, వ్యాపారులు, రైతులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమం సకాలంలో పూర్తి చేయాలి

### కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా

కాగజ్ నగర్ టౌన్ నవంబర్ 4, 2024 :(ప్రజా జ్యోతి)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమాన్ని సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా అన్నారు. సోమవారం జిల్లాలోని కాగజ్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో, కాగజ్ నగర్ మండలంలోని వంజరి గ్రామంలో గల రైతు వేదిక లో నిర్వహించిన ఎన్యుమరేటర్ శిక్షణ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ అంజయ్య తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరగనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, పంచాయితీ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు ఎన్యుమరేటర్లకు సర్వే ప్రక్రియలో భాగంగా సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఎన్యుమరేషన్ బ్లాక్ లను కేటాయించడం




జరుగుతుందని, సూపర్వైజర్ల పర్యవేక్షణలో ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్లను సందర్శించి కుటుంబ సభ్యుల వివరాలను నిర్ణీత నమూనాలు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. సర్వే నిర్వాహణలో ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే సంబంధిత అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకొని ప్రక్రియను ఇలాంటి అంతరాయం లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువు తేదీలోగా సర్వే ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ కిరణ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్, మండల విద్యాధికారి ప్రభాకర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థలాన్ని కబ్జా చేసి రాత్రికి రాత్రే సెట్టర్ నిర్మించిన వ్యక్తిపై, సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి: ఎంసిపిఐ(యు),ఎన్సీపీ పార్టీల డిమాండ్

బెల్లంపల్లి, నవంబర్ 04(ప్రజా జ్యోతి):

బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ,సింగరేణి భూములను యథేచ్ఛగా



ఆక్రమించుకుంటున్నారని, సింగరేణి ఫంక్షన్ హాల్ పక్కన ఉన్న స్థలాన్ని ఆక్రమించుకొని సెటర్ ఏర్పాటు చేసిన వ్యక్తిపై,వారికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్,ఎన్సీపీ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ మంచిర్యాల కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ సింగరేణి భూములను కొంతమంది అధికారులు అండదండలతో కబ్జా చేస్తున్నప్పటికీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని,గత నాలుగు ,ఐదు రోజుల క్రితం బెల్లంపల్లి సింగరేణి ఫంక్షన్ హాల్ పక్కన గల కాళీ స్థలంలో గుర్తు తెలియని వ్యక్తి ఒక అతిపెద్ద సెటర్ ను స్థలాన్ని కబ్జా చేసి రాత్రికి రాత్రే ఏర్పాటు చేశాడని,ఈ విషయాన్ని బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్, చైర్మన్ మరియు సింగరేణి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటివరకు దానిని తొలగించ లేదని,ఇందులో అధికార పార్టీ నాయకుల అండదండలతో పాటు అధికారుల హస్తం ఉందని ప్రజలు భావిస్తున్నారని, దీనివల్ల నీతి నిజాయితీగా పనిచేసే అధికారులకు చెడ్డ పేరు వస్తుందని,సామాజిక మాధ్య మాలలో, పేపర్లలో వార్తలు వచ్చినా మున్సిపల్ కమిషనర్ గారు కాని చైర్మన్ గారు గాని ఇతర అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని వెంటనే ఈ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై, సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆ సెటర్ ను తొలగించాలని, లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.

## అంబేద్కర్ అభయ హస్తం అమలు చేయాలి

### పోరాటాల ఫలితమే మెస్ చార్జీల పెంపు

### ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి

### కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్

కొమురం భీం వాంకిడి, నవంబర్ 04 ప్రజా జ్యోతి :

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల కు ముందు దళితుల సంక్షేమం కోసం అంబేద్కర్ అభయ హస్తం పేరుతో 12లక్షల రూపాయలు ఇస్తామని ఇచ్చిన వాగ్దానం చిత్తశుద్ధితో అమలు చేయాలని కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి దుర్గం దినకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .సోమవారం ప్రజాసంఘాల కార్యాలయంలో కేవిపిఎస్ జిల్లా స్థాయి సమావేశం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ అధ్యక్షతన వహించారు ముఖ్యఅతిథిగా హాజరైన కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ మాట్లాడుతూ కేవిపిఎస్ విద్యార్థి సంఘాలు దశల వారిగా సాగించిన పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచుతూ జీవో నెంబర్ 9 విడుదల చేసిందన్నారు. ప్రీ మెట్రిక్ విద్యార్థులు 3 నుంచి 7తరగతుల విద్యార్థులకు 380రూ.లు 8 నుంచి 10 తరగతి విద్యార్థులకు 44%గా%రూపాయలు, పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు ఇంటర్ నుంచి పీజీ వరకు 600 రూపాయలు పెంచిందన్నారు. . ఈ పెంపు పెరిగిన ధరల కనుగుణంగా లేదన్నారు . ప్రీ మెట్రిక్ 3నుండి 7 తరగతుల విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు 50 రూపాయలు నుండి 175 రూపాయలకు, 8 నుండి 10 తరగతి లకు 75 నుంచి 275 కు పెంచడం పట్ల వారు హర్ష వ్యక్తం చేశారు. విద్యార్థుల మెస్ ఛార్జీలపెంపు కోసం కేవీపీ ఎస్ దశల వారిగా అధ్యయన యాత్రలు సర్వే లు ధర్నా లు నిర్వహించిందన్నారు సమస్యల పరిష్కారంకోసం విద్యార్థులకు పోరాట మార్గం తప్ప మరో మార్గం లేదన్నారు గత ప్రభుత్వం 10 సంవత్సరాల నుంచి విద్యార్థుల మెస్చార్జీలు పెంచలేదు ఈ ప్రభుత్వం కొంతమేరకైనా విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు, మెస్




చార్జీలు పెంచడానికి పెంచడం హర్షనీయమన్నారు అదేవిధంగా వాంకిడి ఆశ్రమ బాలికల పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థులను నేటి వరకు అధికారులు పరామర్శించక పోవడం బాధాకరం అన్నారు వెంటనే విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం.రాజ్ కుమార్ కేవిపి ఎస్ జిల్లా జిల్లా నాయకులు ప్రసాద్.పవన్ వినోద్ రామచందర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా , నవంబర్ 4,( ప్రజాజ్యోతి ):



నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు తదితర సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యల దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని, పరిష్కారానికి సంబంధించిన వివరాలను సంబంధిత దరఖాస్తుదారుడికి అందజేయాలన్నారు. అలాగే జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా కొనసాగించాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, గన్ని బ్యాగ్స్, టార్ప లీన్, వేయింగ్ మిషన్ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ హాస్టలను నిరంతరం పర్యవేక్షించి విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈనెల 6న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేర్ల నమోదు ప్రక్రియ గడువు ముగుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## చదువుల తల్లికి... ఆర్థిక సాయం

### -అండగా మేమున్నామంటూ ఆర్థిక సహాయం
### -అన్నలుగా మేమున్నామన్నా భరోసా
### -బోథ్ ఫ్రెండ్స్ యూత్ మండలి పెద్దమనసు

బోథ్, నవంబర్ 4 (ప్రజా జ్యోతి)

బోథ్ మండల కేంద్రంలోని సాయి నగర్ కాలనీకి చెందిన టేకులపల్లి మౌనిక ఇటీవల విడుదలైన బిఎస్సి నర్సింగ్ ఫలితాల్లో ఆర్మూర్ లోని ప్రైవేట్ కళాశాలలో సీటు సాధించారు. కానీ నర్సింగ్ విద్య అభ్యసించడానికి రూపాయి కూడా పెట్టలేని



స్థితిలో ఆమె కుటుంబం ఉన్నది. అలాగే ఆమెకు తండ్రి కానీ అన్న తమ్ముళ్లు కానీ లేరు తన తల్లే అన్ని తానై అమ్మాయిని ఇంతవరకు చదివించారు. ముఖ్యంగా రెక్కడితే కానీ డొక్కాడని పరిస్థితి లో ఉన్న వారికీ ఒక అన్నల మేమున్నాం అని బోథ్ మండల కేంద్రానికి చెందిన ఫ్రెండ్స్ యూత్ గణేష్ మండలి అధ్వర్యంలో సోమవారం ఆ చదువుల తల్లికి ఆర్థిక సహాయాన్ని అందించారు. ముఖ్యంగా ఫ్రెండ్స్ యూత్ గణేష్ మండలి గత సంవత్సరం మిగిలిన గణపతి లక్కీ డ్రా బహుమతుల ద్వారా మిగిలిన డబ్బులను ఎవరికైనా కష్టాల్లో ఉన్న వారికి సహాయార్థం ఇద్దామని అనుకోవడం అందులో భాగంగా గత సంవత్సర విగ్రహ దాత అన్నదాత బొడ్డు రాజ్ కుమార్ చేతుల మీదుగా అమ్మాయి చదువుకి ఉపయోగపడేలా రూ. 10వేలు అందించడం జరిగింది అని పేర్కొన్నారు. వారికీ ఒక అన్నలాగా తోడుంటామని భరోసా ఇచ్చారు, భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని అనుకున్నది సాధించాలని అభినందించారు. అంతేకాకుండా ఇలా సహాయం అందించిన ఫ్రెండ్స్ యూత్ మండలిని పలువురు గ్రామ ప్రజలు అభినందించారు.

## పలుఅభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవంబర్ 4 ముధోల్ (ప్రజా జ్యోతి):

ఈరోజు కుంటాల మండలంలోని కల్లూరు గ్రామంలోని సాయి బాబా మందిర





కళాతోరణం మరియు ప్రహరీ గోడ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని దేవాదాయ మంత్రిత్వ శాఖ ద్వారా 45 లక్షల సీజీఎఫ్ నిధులతో నిర్మాణ పనులను ప్రారంభంచిన ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ,ఈ కార్యక్రమంలో క్రమంలో బైంసా మార్కెట్ కమిటీ ఛైర్మన్ సిందే ఆనంద్ రావ్ పటేల్, కుంటాల మండల భారతీయ జనతా పార్టీ నాయకులు కల్లూరు గ్రామ ప్రజలు ఆలయ అర్చకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సోషల్ మీడియా... అంకితభావంతో పనిచేయాలి

బోథ్, నవంబర్ 4 (ప్రజా జ్యోతి)

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని సోమవారం గాంధీభవన్ లో మర్యాదపూర్వకంగా కలిసిన అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ రేమేష్ బత్తుల. అనంతరం రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తో



అదిలాబాద్ జిల్లా సోషల్ మీడియా టీం మర్యాదపూర్వకంగా భేటీ అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సోషల్ మీడియా ఎన్నికల్లో ప్రధాన పాత్ర పోషించాలని సమావేశంలో సూచించినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా డిపార్ట్మెంట్ ని కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల ఆదుకుంటుందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సోషల్ మీడియా మరింతగా అంకితభావంతో ముందుకు సాగాలని కార్యకర్తలు అందరూ కలిసి పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ నవీన్ అదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ రమేష్ భత్తుల, అదిలాబాద్ అసెంబ్లీ కోఆర్డినేటర్ రవికిరణ్ రెడ్డి, బోథ్ అసెంబ్లీ కోఆర్డినేటర్ కానిందే దినేష్ , నేరేడు గొండ మండల కోఆర్డినేటర్ పవర్ రాజేష్ తదితరులుపాల్గొన్నారు.

## పెట్టుబడులే లక్ష్యంగా విదేశీ పర్యటన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్, నవంబర్ 05 (ప్రజాజ్యోతి):
పెట్టుబడులే లక్ష్యంగా ప్రభుత్వ అధికార పర్యటనలో భాగంగా టూరిజం శాఖ



నేతృత్వంలో ఈ నెల 5, 6, 7, తేదీలలో ) లండన్ లో జరుగుతున్న వరల్డ్ ట్రావెల్ మార్కెట్లో ప్రభుత్వం తరపున పాల్గొనేందుకు ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నేతృత్వంలో ఉమ్మడి మహబూబ్ నాగర్ ఎమ్మెల్యేలతో కలిసి పర్యటిస్తున్నట్లు నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి తెలిపారు.తెలంగాణ టూరిజాన్ని ప్రమోట్ చేయడం,పర్యాటక రంగంలో పెట్టుబడులే లక్ష్యంగా పర్యటన కొనసాగుతుందని ప్రపంచ పర్యాటకులకు తెలంగాణ చరిత్ర, వారసత్వ సంపద తెలిసేలా పర్యాటక శాఖ అక్కడ ఓ స్టాల్ను ఏర్పాటు చేయనుందని ఈ టూరిజం ఎక్స్ పో లో సుమారు వందకు పైగా విదేశీ ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

## గర్భవతులు, బాలింతలకు పౌష్టికారం అందజేత

వంగురు(ప్రజా జ్యోతి ), నవంబర్ 4 :
మండల కేంద్రంలో గాజర శాఖల గుడిసెలు గ్రామంలో గర్భవతులు బాలింతలకు ఆయుర్వేద లక్ష్మి పథకం కింద ప్రభుత్వం సరఫరా చేసిన పౌష్టికాహారం గుడ్లు, పాలు బాలంబృతం తగ్గేళ్లను అందజేశారు . ఈ కార్యక్రమంలో గాజరంగన్వాడి టీచర్ భారతమ్మ, చాగల గుడిసెల, అంగన్వాడి టీచర్ మంజుల పాల్గొన్నారు. ప్రభుత్వం అందించిన పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

అడ్డాకుల, నవంబర్ 04 (ప్రజా జ్యోతి)
అడ్డాకుల మండలంలోని కందూరు గ్రామానికి చెందిన మూల సాయి రిషి అనారోగ్యంతో ఆదివారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుసుకున్న



బిజెపి సీనియర్ నాయకులు, మాజీ జిల్లా అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ సోమవారం ఉదయం మృతుని కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నేరడి కొమ్మ మల్లేష్, బొంబాయి బుచ్చయ్య, రాములు, జగన్, మహేష్, జంగం రమేష్, నాగరాజు, సిద్దుల సతీష్, వెంకటయ్య, కులపెద్దలు పాల్గొన్నారు.

## నేత్రధానం -మహాధానం

### యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు

వనపర్తి ప్రతినిధి, నవంబర్04(ప్రజా జ్యోతి):
నేత్రదానం మహాదానం అని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు అన్నారు. ఖిల్లా గణపురం మండల కేంద్రంలోని వెంకటంపల్లి గ్రామానికి చెందిన 30సంవత్సరాల వయస్సు గల కొండ బాలయ్య సోమవారం ఉదయం పాము కాటుతో మృతి చెందారు.ఆ నేత్రాలను కుటుంబీకులు ఎల్వీ ప్రసాద్ ఐ క్లినిక్



అందించారు.ఈ సందర్భంగా కాగితాల మధు మాట్లాడుతూ మరణానంతరం మరొకరికి చూపునిచ్చే అవకాశం పొందాలంటే నేత్రధానం చేయాలన్నారు. వ్యక్తి మృతి చెందిన 6గంటలలోపు నేత్రధానం చేయడం వల్ల చనిపోయిన కూడా మరో ఇద్దరి జీవితాల్లో బతికి వెలుగులు నింపే అవకాశం ఉందన్నారు. మరనానంతరం ప్రతి ఒక్కరు నేత్ర దానం చేసి అంధులకు చూపు కల్పించాలని మండలం కేంద్రంలోని ప్రజలకు అవగాహనా కల్పించారు.మండలంలో ఆరోగ్యావంతమైన వ్యక్తులు ఎవరైనా చనిపోతే 9908806285 నెంబర్ కి ఫోన్ చేయడం ద్వారా అవగాహన కల్పించిన నేత్రలను హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ కంటి హిస్పిటల్కి పంపిస్తామని కాగితాల మధు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాజీ సర్పంచ్ అరుణ సురేందర్, మార్కెట్ డైరెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి,రామాంజనేయులు, కేశవులు, వెంకటంపల్లి మాజీ డిప్టీ సర్పంచ్ రామస్వామి, మహేష్.వెంకటస్వామి, రామకృష్ణ మాసయ్య, యాదయ్య పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా బెన్ షాలం బాధ్యతలు

నారాయణపేట, నవంబర్04(ప్రజాజ్యోతి):
నారాయణపేట జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా నుండి బదిలీపై నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా పి. బెన్ షాలం బాధ్యతలు తీసుకున్న అనంతరం జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల, నవంబర్04(ప్రజా జ్యోతి ప్రతినిధి):
ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా



కలెక్టర్ బి.ఎం.సంతోష్ ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజలు ప్రజావాణి కార్యక్రమం ద్వారా



అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుంచి మొత్తం 40 అర్జీలు వచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు, పాల్గొన్నారు.

## అర్ టీ సీ కార్మికోద్యమం పై ఆంక్షలు ఎత్తివేయాలి - ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో కార్యదర్శి ఏ కృష్ణయ్య

వనపర్తి ప్రతినిధి, 04(ప్రజా జ్యోతి):
ఆర్ టీ సీ కార్మికోద్యమం పై ఆంక్షలు ఎత్తివేయాలి,ప్రజాతంత్ర హక్కులు పునరుద్ధరించాలి టీ ఎస్అర్టీ సీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో కార్యదర్శి కృష్ణయ్య డిమాండ్.సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో గేటు ఎదుట ఎస్ జీ



ఎఫ్ ఆధ్వర్యంలో రీజియన్ కమిటీ సభ్యులు ఎండి ఖయ్యూం,డిపో అధ్యక్షులు జె.వి స్వామి,నాయకులు కర పత్రాలను విడుదల చేసారు.ఈ సందర్భంగా వనపర్తి డిపో కార్యదర్శి ఏ కృష్ణయ్య మాట్లాడుతూఆర్టీసిలో యూనియన్లపై వున్నఆంక్షలనుఎత్తివేయాలని,ప్రజాతంత్రహక్కులుపునరుద్ధరించాలని,ఆర్టీసి నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించి,అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని టిఎస్ ఆర్టీసి స్టాఫ్ మరియు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందని తెలిపారు.ఆర్టీసి కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఆర్టీసిలో ప్రజాతంత్ర హక్కుల పునరుద్ధరణ ప్రధానం అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం భారత రాజ్యాంగం కల్పించిన ప్రాధమిక హక్కులను తుంగలో తొక్కారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసి కార్మికులకు 2017 వేతన పెంపుదలపై ఏకపక్షంగా ప్రకటన చేసిందిని,కార్మిక సంఘాలతో కనీసం చర్చించలేదు,వారి అభిప్రాయాలు పరిగణన లోకి తీసుకోలేదు. వేతనాలు పెంచినట్లే పెంచి, 7సం ల ఏరియర్ లను రిటైర్మెంటు అయ్యేటప్పుడు చెల్లిస్తామని,గత ప్రభుత్వం విలీనం ప్రకటన చేసినప్పుడు, విలీనం కంటే ముందే 11 సమస్యలను పరిష్కరించాలని,విలీన ప్రక్రియలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలని కోరుతూనే,ఆ క్రమంలో 12 అంశాలలోని 80 సమస్యలకు సరైన పరిష్కారం చూపాలని కోరుతూ వినతిపత్రాలు,బుక్లెట్ అందించామన్నారు. కార్మికులకు సరైన న్యాయం జరగాలంటే కార్మిక సంఘాల పాత్ర కీలకమన్నారు.అలాగే డిపో స్థాయిలో వస్తున్న సమస్యలు పరిష్కారం కావాలంటే కూడా కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేసి, స్వేచ్ఛగా పని చేసే వాతావరణం కల్పించాలన్నారు.అర్ టీసీ సంస్థ రక్షణ, కార్మిక హక్కుల పరిరక్షణలో కీలకమైన పాత్ర పోషించేవి కార్మిక సంఘాలు. అటువంటి కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేసి, ప్రజాతంత్ర హక్కులు పునరుద్ధరించాలని.ఆర్టీసి నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలని,గుర్తింపు సంఘంఎన్నికలునిర్వహించాలన్నారు.ప్రజాతంత్ర హక్కులు పునరుద్దరించబడితేనే పని భారాలు, వేధింపులు వంటి వాటిని నిలువరించే అవకాశాలు మెరుగవుతాయన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

### –నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్లు సీతారామరావు దేవ సహాయం

నాగర్ కర్నూల్, నవంబర్ 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి):
ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి నిర్వహిస్తున్నామని నాగర్కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవ



సహాయం వ్యాఖ్యానించారు సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణికి 49 ఫిర్యాదులు అందాయని జిల్లా అదనపు కలెక్టర్లు కె సీతారామారావు దేవ సహాయం లు తెలిపారు. ఫిర్యాదుదారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత ఆయా శాఖల అధికారులకు అందజేశారు. ప్రజావాణి కి వచ్చిన ఫిర్యాదుల్లో ధరణి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి 21,రెవిన్యూకు సంబంధించి17, డిపిఓ కు 3 డిస్టిక్ ఎంప్లాయిమెంట్ కు 2, డీఈఓ కు 2, డి ఏ ఓ, డి ఆర్ డి ఓ, డి సి ఓ శాఖలకు



ఒక్కొక్కటి చొప్పున ఫిర్యాదులు అందాయని కలెక్టర్లు వెల్లడించారు. ఈ సందర్భంగా అధికారులతో అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులు పరిశీలన చేసి ఫిర్యాదుదారునికి తగిన సూచనలు సలహాలు ఇస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి చిన్న ఓబులేసు కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కులగణనతో సామాజిక వర్గాలకు చేయూత

అలంపూర్ (ప్రజా జ్యోతి) నవంబర్04:
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన కార్యక్రమం అన్ని సామాజిక వర్గాలకు చేయూతనందించేందుకే చేపట్టినట్లు అలంపూర్ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాసులు, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దేవరపోగు నరసింహ తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలోని టూరిజం అత్యధిక గృహంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే కులగణనకు అలంపూర్ మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,



కార్యకర్తలు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. సర్వే నిమిత్తం గ్రామాలకు వచ్చే ప్రభుత్వ అధికారులకు, ఎన్యుమారేటర్స్ కు సహకరించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేదలకు, అర్హులందరికీ అందే విధంగా సహకరించాలని వారు తెలిపారు.ప్రజా సంక్షేమ పథకాలన్నీ అర్హులకు అందే విధంగా కులగనన చేపట్టడం జరుగుతుందన్నారు.బడుగు బలహీన వర్గాలైన బీసీ సామాజిక వర్గానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసిందని విమర్శించారు. రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన కాకుండా కేవలం నియంత ధోరణితో బడుగులకు రాజ్యాధికారం చేపట్టకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా పనిచేయడం జరిగిందన్నారు. కేంద్రంలో బీసీ ప్రధానమంత్రి అని చెప్పుకునే బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు పెంచెందుకు ఎలాంటి చట్టపరంగా చర్యలు చెప్పట్టలేదన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెపట్టే కులగణనకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సహకరించలని కోరడం జరుగుతుంది. సమావేశంలో అల్లంపూర్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు ఎస్.బుచ్చన్న, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రంజిత్ కుమార్,రాముడు తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి నవంబర్04:
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే



పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ 15 అర్జీలు సమర్పించారు.కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్,ఏవో జయసుధ,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో డయల్ - 100 సేవలు కీలకం

### సంఘటన స్థలాలకు వీలైనంత త్వరగా చేరుకోవాలి
### బాధితుల సమస్యలను పరిష్కరించే దిశగా విచారణ చేపట్టాలి
### పోలీస్ కంట్రోల్ రూమ్ ద్వారా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరగాలి
### జిల్లా ఎస్పీయోగేష్ గౌతమ్ ఐపీఎస్



నారాయణపేట, ప్రజాజ్యోతి నవంబర్04:
ఆపదలో ఉన్న ప్రజలకు తక్షణమే సహాయ సహకారాలు అందించే సదుద్దేశంతో ప్రారంభించబడిన డయల్ 100 సేవల




నిర్వహణ పై జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ బ్లూ కోర్ట్స్ ,పెట్రో కార్ సిబ్బందికి, కంట్రోల్ రూమ్ పోలీసులకు దూరదృశ్య మధ్యమం ద్వారా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారు చేయవలసిన విధులు,పాటించవలసిన నియమాల కీలక సూచనలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ ప్రతిరోజు ఎలాంటి సమస్యలపై డయల్ 100 కాల్స్ వస్తున్నాయా వచ్చినప్పుడు ఏం చర్యలు తీసుకుంటున్నారని ఎస్పీ సిబ్బందిని అడిగి తెలుసుకొని పలు సూచనలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలో శాంతిభద్రతలను కాపాడటంలో మరియు సమస్యలతో ఉన్న ప్రజల నుండి వచ్చే డయల్ 100 కాల్స్ పట్ల వేగవంతంగా స్పందించి అతి త్వరగా సంఘటన స్థలానికి చేరుకుని బాధితుల సమస్యలకు పరిష్కారం అందించే దిశగా డయల్ 100 పోలీసులు కృషి చేయాలని ఎస్పీ గారు తెలిపారు. డయల్ 100 కాల్స్ వచ్చినప్పుడు హైదరాబాద్ కంట్రోల్ రూమ్ నుండి నేరుగా డయల్ 100 డ్యూటీలో ఉన్న పిసికి, ఎస్హెచ్ఓ కి, కంట్రోల్ రూమ్ కి సమాచారం వస్తుందని వాటిని వెంటనే గుర్తించి సంఘటన స్థలానికి డయల్ 100 పోలీసులు చేరుకునే విధంగా అందరూ చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా డయల్ 100 కాల్ వచ్చినప్పటినుండి త్వరగా సంఘటన స్థలాలకు చేరుకునేంతవరకు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సంఘటన స్థలానికి చేరుకున్న తర్వాత బాధితులకు న్యాయం చేకూరే విధంగా విచారణ చేపట్టాలని, సమస్య పెద్దదైతే ఉన్నతాధికారులకు సమాచారం అందించి స్టేషన్ సిబ్బందిని వినియోగించుకొని సమస్యను పూర్తి చేయాలని సూచించారు. జిల్లా పోలీసులు అతి తక్కువ సమయం లో సంఘటనా స్థలాలకు చేరుకోవాలని సూచించారు. డయల్ 100 వినియోగించే టాబ్ లను జాగ్రత్తగా వినియోగించి 24 గంటలు నెట్వర్క్ లో అందుబాటులో ఉండే విధంగా చూసుకుంటూ, అనవసరమైన ఇతర ఏ అప్లికేషన్లను వినియోగించకుండా ఉ ఒడాలన్నారు. సిబ్బంది స్వీయ ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ డయల్ – 100 విధులను నిర్వర్తించడం ద్వారా రాష్ట్ర పోలీసుల కీర్తి జిల్లా పోలీసుల కీర్తి పెరిగేలా చేస్తుంది అని తెలిపారు. రాత్రి సమయాలలో, ముఖ్యంగా పట్టణాల ప్రాంతాలలో గస్తీ లు నిర్వహిస్తూ ఎటువంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా పర్యవేక్షించాలని సూచించారు. కంట్రోల్ రూమ్ సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ మొబైల్ ద్వారా, టాబ్లెట్ ద్వారా, లేదా సెట్ ద్వారా కమ్యూనికేషన్ సమాచారాన్ని సంబంధిత సిబ్బందికి చేరవేసి ప్రజల వద్దకు చేరుకునే విధంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. అలాగే వాహనాలకు సంబంధించిన ఏమైనా సమస్యలు రిపేర్లు ఉంటే వాటికి సంబంధించిన రిక్వెషన్ లెటర్ పంపించి త్వరగా ఎంటీఓ ద్వారా చేయించుకోవాలని సూచించారు. వాహనాలకు సంబంధించి ప్రతినెల కండిషన్, రిపేర్లు మొదలగువి తనిఖీ చేయాలని ఎంటీఓకు సూచించారు. ఈ కార్యక్రమంలో యమ్ టి ఒ, ఆర్ ఎసై శివశంకర్, ఐటీ కోర్ టీమ్, జిల్లాలోని బ్లూ కోట్స్, పెట్రో కార్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఫెర్టిలైజర్స్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, నవంబర్ 04 ( ప్రజాజ్యోతి ) :
మండల కేంద్రంలోని శివుని పల్లి గ్రామంలో నూతన వరలక్ష్మి ఫెర్టిలైజర్స్ ఎరువులు, పురుగు మందుల దుకాణాన్ని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్





ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే షాపు యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు అందుబాటులో ఉండే ధరల్లో మందులు, పురుగు మందులను సకాలంలో అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా షాపు నిర్వాహకులు ప్రొప్రైటర్ బూర్ల సునీల్, బూర్ల లత శంకర్ లు ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకుడు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా మాజీ అధ్యక్షుడు బెలిదే వెంకన్న, అభ్యుదయ యువజన సంఘం జిల్లా కన్వీనర్ పోశాల కృష్ణ, మాజీ ఎంపిటిసిలు రజాక్ యాదవ్, బెల్లపు వెంకటస్వామి, చింత ఎల్లయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య దంపతులు

వర్ధన్నపేట నవంబర్ 04 (ప్రజా జ్యోతి ) :
కార్తీక మాసం పురస్కరించుకొని వందలాదిమంది భక్తులు ప్రముఖ ఆలయాలను సందర్శించారు. కార్తీకమాసం తొలి సోమవారం కావడంతో వేకువజాముననే



భక్తులు పుణ్య స్నానాలు చేసి ప్రధాన ఆలయాలకు చేరుకుంటున్నారు. గంటల కొద్ది క్యూలో నిల్చొని ప్రధాన ఆలయాల్లో స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. నవంబరు 2 నుంచి డిసెంబరు ఒకటో తేదీ వరకు కార్తీక మాసోత్సవాలు ఘనంగా జరగనున్నాయి. కార్తీక మాసం తొలి సోమవారం రోజున ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య దంపతులు వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామం లో శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు సారయ్య దంపతులను ఘనంగా సన్మానించారు.

## వరికోత యంత్రాలకు నిర్ధిష్టమైన ధర నిర్ణయించాలి

వెంకటాపురం నవంబర్ 4 (ప్రజాజ్యోతి) :
ములుగు జిల్లా వెంకటాపురం మండలం వరికోత యంత్రాల ధర ఆకాశాన్ని అంటుతున్నాయని ఏఎన్ఎస్ మండల ఉపాధ్యక్షులు కుంజ.మహేష్ అన్నారు.వరి కోత యంత్రాల ధర అధికంగా నిర్ణయించారని ఒక నిర్ధిష్టమైన ధర నిర్ణయించాలని సోమవారం తహసీల్దార్ లక్ష్మి రాజయ్యకు మెమోరాండం అందించారు.వరి కోత మిషన్స్ ధర అధికంగా ఉండడం కారణంగా రైతులకు భారం అవుతోందని మెమోరాండంలో పేర్కొన్నారు.ప్రస్తుతం ఎకరానికి



2600 వందలు రూపాయలు టైర్ల మిషన్ కు చైన్ మిషన్ కు గంటకు 3500 వందల రూపాయలు తీసుకుంటున్నారని తహసీల్దార్ కు తెలిపారు.జిల్లాలోని వివిధ మండలాల్లో టైర్ల మిషన్ కు ఎకరానికి 1700 వందలు చైన్ మిషన్ కు 2500 గంటకు ఇస్తున్నారని వివరించారు.కానీ ఇక్కడ అధిక%శీ%గా డిమాండ్ చేస్తున్నారని అన్నారు.దీని వల్ల రైతులకు తలకు మించిన భారం అవుతోందని అన్నారు.వరి కోత యంత్రాలకు సంబందించిన యజమానులను పిలిచి వారితో చర్చించి రైతులకు అందుబాటులో ఉండే ఒక నిర్ధిష్టమైన ధరను నిర్ణయించి రైతులకు న్యాయం చేయాలని తహసీల్దార్ రాజయ్యను కోరారు.తహసిల్దార్ స్పందిస్తూ మండలంలోని సంబంధిత అధికారులను సమావేశపరచి ధరల విషయం పైన చర్చించి రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వాసం.నారాయణ,బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు మండల విద్యార్థి ఎంపిక

భీమదేవరపల్లి నవంబర్ 4 ప్రజా జ్యోతి:
త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మండలానికి చెందిన విద్యార్థి ఎంపికైనట్లు ఉపాధ్యాయులు తెలిపారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూరు లోని అలిగి రెడ్డి కాశీ విశ్వనాథ రెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థి మాడుగుల ఆదిత్య ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ భూపతి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో అండర్ 17 విభాగంలో 100, 200 మీటర్ల పరుగు పందెం



పోటీలు నిర్వహించారు. అండర్ 17 పోటీల్లో పాల్గొని 200 మీటర్ల పరుగు పందెం ను 24 సెకండ్లలో చేదించి మొదటి స్థానంలో నిలిచాడు. అదేవిధంగా 100 మీటర్ల పరుగు పందెంను 12 సెకండ్లలో చేదించి మూడో స్థానంలో నిలిచాడు. అండర్ 17 జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొందిన ఆదిత్య రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు ప్రిన్సిపల్ భూపతి శ్రీకాంత్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక పట్ల కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# నాటి తెలంగాణ సాయుధ పోరాట నర “సింహం “ నల్లా నర్సింహులు

నేడు నల్లా నర్సింహులు వర్ధంతి

నేడు నల్లా నర్సింహులు విగ్రహాన్ని పాలకుర్తిలో ఏర్పాటు చేస్తున్న సందర్భంగా...

స్వతంత్ర భారతదేశంలో హైదరాబాద్ స్టేట్ విలీనం ప్రక్రియ పూర్తికావచ్చింది. 1947 సెప్టెంబర్ 13న మొదలైన ఆపరేషన్ పోలో 5 రోజుల్లోనే విజయవంతమైంది. సెప్టెంబర్ 17న విలీనమైంది. 18న నిజాం లొంగిపోయాడు. అప్పటికి ముషీరాబాద్ జైల్లో ఉన్న 50 మంది ఉరిశిక్షితుల్లో 12 మందిని ప్రపంచానికి తెలియనీయకుండా ఉరి కంబాలకు ఎక్కించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఒక అమెరికన్ జర్నలిస్టు ద్వారా టైమ్స్ పత్రికలో ‘బాలుడికి ఉరిశిక్ష’ అనే సారాంశంతో వచ్చిన కథనం ఈ విషయాన్ని బహిర్గతం చేసింది. సుప్రీం కోర్టులో అప్పీలుకు అవకాశం దొరికింది. అంతర్జాతీయ ప్రాముఖ్యతను సంతరించుకున్న ఈ కేసుని వాదించడానికి లండన్ లో సుప్రసిద్ధ న్యాయవాది డి.ఎన్.ప్రిట్ ఢిల్లీకి వచ్చాడు. ఈ నాలుగు రోజుల వాదనలను అప్పటి సోవియట్, అమెరికా, బ్రిటన్ తదితర దేశాలకు చెందిన రాయబారులు హాజరయ్యారు. ఆ 12 మందిలో ఒకడిగా, రేపు ఉరి తీయబడతాడనగా, అంతర్జాతీయ కమ్యూనిస్ట్ సంస్థల, భారత ట్రేడ్ యూనియన్ల ఆందోళనల ఫలితంగా ఉరితీతకు కేవలం 8 గంటల ముందు అప్పటి భారత ప్రభుత్వం నర్సింహులు ఉరి శిక్షను రద్దు చేసింది. మరో కేసులో అరెస్టై నల్లగొండ జైలులో ఉన్న నల్లా నర్సింహులును చూడ్డానికి అపరేషన్ పోలో ఇన్‌చార్జ్, యూనియన్ సైనిక జనరల్ జె.ఎన్. (జయంతో నాథ్) చౌదరి వెళ్ళాడు. అప్పుడు ఆ జిల్లా ఎస్.పి. ధనరాజ్ నాయుడు సంకెళ్ళతో ఉన్న నల్లా నరసింహులును “టైగర్ ఆఫ్ తెలంగాణ” అంటూ పరిచయం చేశాడు. ఎందుకంటే ప్రజల్లో ఆయనకు ఉన్న పేరు, నాటి నిజాం రాజ్యానికి, రజాకార్లకు, దొరలు, జాగీర్దార్లకు ఆయనంటే హడల్ అని చెప్పాడు. ఇదే సమయంలో తన కాళ్ళ సంకెళ్ళు తొలగించాలన్న నల్లా నర్సింహులు మాటను తిరస్కరించడంతో, తన లొంగుబాటు కోసం అరెస్టు చేసిన తన భార్య వజ్రమ్మను విడుదల చేయాలని కోరగా, తర్వాత కొంత కాలానికి విడుదల చేశారు. మొదటి ఘటన బక్కపలచగా, చిన్నగా ఉండే నర్సింహులు ఓ బాలుడిని తలపిస్తే, రెండో సంఘటన ఆ బక్క పలచని వాడి బలాన్ని నిరూపించింది. మూడో ఘటన ఆయనే కాదు ఆయన కుటుంబం పడిన కష్టాలకు తార్కాణంగా నిలిచింది. అక్టోబర్ 2వ తేదీన స్వాతంత్రోద్యమానికి సారథ్యం వహించిన మహాత్మాగాంధీ, దేశానికి రెండో ప్రధానిగా సేవలందించిన జై జైవాన్, జై కిసాన్ అన్న లాల్ బహదూర్ శాస్త్రీలు జన్మించారు. సరిగ్గా ఇదే తేదీన నల్లా నరసింహులు పుట్టాడు. తెలంగాణ సాయుధ పోరాట నర సింహం గా వెలుగొందాడు. విచిత్రంగా వీళ్ళంతా... నీతి, నిజాయితీకి నిలువుటద్దాలు. వ్యక్తిత్వంలో సమున్నతులు. ఉద్యమాల్లో ఉద్దండులు. పోరాటాల్లో వెన్నుచూపని వీరులు. యాదృచ్చికంగా ఈ ముగ్గురు మహోన్నతులు ఒకే తేదీన పుట్టడం కాకతాళీయం కావచ్చు కానీ, దేశం గర్వించదగ్గ భరతమాత ముద్దు బిడ్డలు. ఈ ముగ్గురివి స్వాతంత్ర్య పోరాటాలే కానీ, దారులు వేరు. గాంధీజీ, శాస్త్రీజీ నాటి దేశ దాస్యశృంఖలాలు తెంచడానికి ఉద్యమాలు చేశారు. నర్సింహులు నాటి తెలంగాణ నిజాం నిరంకుశ, దేశ్ ముఖ్‌ల నుంచి ప్రజలను రక్షించడానికి ఉద్యమించాడు. ఆనాడు వారి దారి శాంతియుత మార్గమైతే, నర్సింహులు అనివార్యంగా సాయుధ పంథాని అనుసరించాడు.ఇదే పోరాటం




మరెవ్వరు చేసినా, నర్సింహులు మరే సామాజిక వర్గానికి చెందిన వాడైనా, మరో దేశంలో చేసినా, అసాధారణ పేరు ప్రఖ్యాతులు వచ్చేవి. కానీ తన ప్రాణాలను లెక్క చేయని, నిస్వార్ధ గెరిల్లా పోరాట యోధుడు నల్లా నర్సింహులుకు రావాల్సినంత గుర్తింపు రాలేదు.నల్లా నర్సింహులు 1926 అక్టోబర్ 2న ఇప్పటి జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండిలో జన్మించాడు. మామూలు పేద పద్మశాలి కటుంబం. చేనేత పని చేసి, ఉర్దూ మీడియంలో ఏడవ తరగతి వరకు చదువుకున్నాడు. నాడు తన తండ్రికి జరిగిన అవమానంపై తిరగబడ్డ నర్సింహులు అనుకోకుండానే ఉద్యమ బాట పట్టాడు. రావి నారాయణరెడ్డి అధ్యక్షతన భువనగిరిలో జరిగిన 11వ ఆంధ్రమహాసభలో సభ్యత్వం తీసుకున్నాడు. తెలుగు విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి ఆచార్య పేర్వారం జగన్నాథం 22-01-1989లో చేసిన ఇంటర్వ్యూలో నర్సింహులు చెప్పినట్లు... “ప్రజలను దోపిడీ, వెట్టి నుంచి విముక్తం కావించే శాంతియుత ఉద్యమాలపై దొరల గూండాల దాడులు, వారికి రక్షణగా అప్పటి పోలీసుల కేసులు, నిర్బంధాల నుంచి రహస్య జీవితాలు, సాయుధ పోరాటాలకు దారితీశాయి. నిజానికి సాయుధ పోరాటం పిలుపును కమ్యూనిస్టు పార్టీలు గానీ, పోరాట యోధులు కానీ ఇవ్వలేదు. ఆసరేషన్ పోలో సమయంలోనే సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారు.” ఆ తర్వాత నర్సింహులు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో, కొంత ఊగిసలాట తర్వాత సిపిఐలో జీవితాంతం కొనసాగారు. ‘ఒకనాడు భూస్వామి రామచంద్రారెడ్డి తన విస్నూరు గ్రామంలో దారిలో పోతుండగా, గమనించక, పొరపాటున ఒక రైతు తన ఇంటిముందు అరుగుమీద కూర్చున్నాడు. దీంతో ఆ గ్రామంలోని ప్రజల ఇంటిముందరి అరుగులన్ని మూలమట్టంగా కూలగొట్టించాడు.’ నాటి ‘దొరసాని (విసునూరు రామచంద్రారెడ్డి తల్లి జానమ్మ) దగ్గర పనిచేసే 20 మంది జీతగాళ్లతో సహా ఆ గ్రామంలో జీతగాళ్లందరిని సంఘటిత పర్చి ఒక రోజు సమ్మె జరిపించాడు. 3 రోజుల తర్వాత రైతులు సంప్రదింపులకు దిగారు. రైతులు ఇచ్చే రేటు తాను కూడా ఇస్తానని దొరసాని తన ఏజెంటును సంప్రదింపులకు పంపించింది. 3 కుంచాల జొన్నలకు బదులు నాలుగు కుంచాలకు నెలజీతం పెంచబడింది. తూమెడుకు బదులు ఇద్దుం ధాన్యం సంవత్సరానికి భిక్షం పేర అదనంగా ఇవ్వడానికి ఒప్పందం కుదిరింది. సంవత్సరానికి 15 రోజులు సెలవు కూడా అంగీకరించారు. ఇది నర్సింహులు మొదటి విజయం. ఆరత్వాత అనేక మలుపులు తిరిగిన ఉద్యమంతోపాటు నర్సింహులు పోరాట ప్రయాణం సాగింది. ఒక సందర్భంలో పోలీసులకు దొరికిన నల్లా నర్సింహులుకు నరకం చూపించారు. ‘భూస్వాములకు, పోలీసులకు వ్యతిరేకంగా అలజడి చేస్తారా? సాధారణ యువకుడవు నీవు చెప్పితే ఇన్ని వందల మంది ప్రజలు ఒక్కమాట మీద ఆగి మామీదికి రాకుండా చేయగలిగిన సత్తా ఎక్కడ నుంచి వచ్చిందో చెప్పమని, బోర్లా పండబెట్టి ఒక జవాన్ నడుం మీద కూర్చోని అరికాళ్ల పైకి లేపి పట్టుకున్నాడు. మరొక జవాను కర్రతో అరికాళ్లపై కనీసం 100 దెబ్బలైనా కొట్టాడు. రక్తం ఎర్రగా కమిలి రెండు రోజులు లేవకుండా అడ్డం పడిపోయాను. పోలీసులు మాకు మూత్రం త్రాగించడం, వారి వృషణాలను నోటిలో చొప్పించడం లాంటి కిరాతకాలకు పాల్పడ్డారు.’ అని ఆయన చెప్పుకున్నారు. తన ఉద్యమ పథంలో 122 దళాలలను, ఆత్మార్పణ గెరిల్లా సమూహాలనూ నిర్మించి, నాయకత్వం వహించి, అనేకసార్లు పోలీసులను ముప్పుతిప్పలు పెట్టి, అప్పుడప్పుడు పట్టుబడి, నరకయాతన అనుభవించి, జైలులో పెట్టబడి, కొన్నిసార్లు జైలు నుంచి తప్పించుకుని, ఒకసారి కోర్టు నుంచి తప్పించుకుని, అనేక కేసుల్లో ఇరికించబడి, తన కేసులు తానే వాదించుకుని, కోర్టు హాలులో న్యాయమూర్తులకే కమ్యూనిస్టు పోరాట పంథాపై సుదీర్ఘ డాక్యుమెంట్లు సమర్పించి, మూడుసార్లు ఉరిశిక్షలు విధించబడి, రద్దు చేయబడి అజేయంగా నిలిచిన నల్లా నరసింహులు పోరాట పటిమ, వాక్పటిమ అనన్య సామాన్యం. అనితర సాధ్యం. ‘పోరాటం ముగిసిన తర్వాత’ ఆయన మీద పడిన మరణ శిక్షలు, యావజ్జీవ శిక్షలు రద్దయినాక, సుదీర్ఘ జైలు జీవితం అనంతరం 1959లో జైలు నుంచి విడుదలైనారు. 1987లో తెలంగాణ సాయుధ పోరాటం 40వ వార్షికోత్సవం సందర్భంగా సాయుధ పోరాట యోధులు తమ అనుభవాలు నివేదించాలన్న కమ్యూనిస్టు పార్టీ పిలుపు మేరకు నివేదిక బదులు నల్లా నర్సింహులు, ‘తెలంగాణ సాయుధ పోరాటం: నా అనుభవాలు’ అనే పుస్తకమే రాశారు. 1989లో ప్రచురితమైంది. నల్లా నర్సింహులు పోరాటంలో ఉ న్నందు వల్ల ఆయన కుటుంబం, ఆయన బంధు వర్గం కూడా ఇబ్బందుల పాలైంది. వేధింపులకు తాళలేక, ఆయనతోపాటు ఆయన కుటుంబం, బంధువులు కూడా పోరాటంలోకి దిగారు. అజ్ఞాత వాసం, వన వాసం చేశారు. నల్లమల అడవిలోనే నల్లా నర్సింహులు భార్య వజ్రమ్మ ఒక బిడ్డ అరుణకు జన్మనిచ్చింది. విడుదల తర్వాత అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతూ, నరసింహులు నవంబర్ 5, 1993న పరమపదించారు. నాటి ఊచకోతకు కారణమైన రజాకార్ల నాయకుడు ఖాసీం రజ్వీకి నామ మాత్రపు జైలు శిక్ష పడింది. కానీ, భారత ప్రభుత్వంతో యధాతథ స్థితిని కొనసాగిస్తూనే, అవకాశం వస్తే స్వతంత్ర దేశంగా, లేదంటే సరెండర్ కావడానికి నిర్ణయించుకుని, తర్వాత లొంగిపోయి, రాజభరణం పొంది, రాజ ప్రముఖ్ గా నిజాం మిగిలిపోయాడు. పోరాటానికి నాయకత్వం వహించిన పార్టీ పార్లమెంటు ఎన్నికల్లో ఘన విజయం సాధించి, పార్టీ నుంచి గెలిచిన వాళ్ళంతా ప్రజాస్వామికంగా బయట, పార్టీ, నాయకత్వం నిర్దేశానుసారం పని చేసిన వాళ్ళు మాత్రం జైళ్ళల్లో మగ్గిపోయారు. ఉరి శిక్ష పడి, ప్రపంచ ఆహాకారాల వల్ల అది రద్దయి, నిరపరాధిగా విడుదలైన నల్లా నర్సింహులు మాత్రం ఏ గుర్తింపూ లేకుండా మిగిలిపోయాడు. సాయుధ పోరాటం కొనసాగింపా? విరమణా? తేల్చుకోలేకపోయిన ఆనాటి కమ్యూనిస్టు నేతలు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తే బాగుండేది. కమ్యూనిస్టుల స్ఫూర్తిని భారత ప్రభుత్వం గుర్తించేది. యూనియన్ సేనల పై అపవాదు తప్పేది. నల్లా నర్సింహులు లాంటి వారికి ఇంకా గుర్తింపు వచ్చేది. నల్లా నర్సింహులు చేసింది వ్యక్తులపై పోరాటం కాదు, వర్గ పోరాటం. ఆయన త్యాగాలు శ్లాఘనీయం. తన ప్రాణాలను ఫణంగా పెట్టి చేసిన తన పోరాట ప్రస్థానంలో ఏనాడూ నాటి విస్నూరు దేశ్ ముఖ్ రాపాక రామచంద్రారెడ్డిని పల్లెత్తు మాట అనకపోవడం ఆయన నిజాయితీకి నిదర్శనం. ఇంతటి మహోన్నత వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి, మహా పోరాట శక్తి అయిన నల్లా నర్సింహులు జయంతి, వర్ధంతిలను కూడా ప్రభుత్వ పరంగా నిర్వహిస్తే బాగుంటుంది. చిరస్థాయిగా నిలిచేలా ఆయన పేరును ఏదైనా ప్రభుత్వ సంస్థలకు పెట్టడం, యన స్మారకరంగా కొన్ని కార్యక్రమాలు నిర్వహించడం, అవార్డులు పెట్టడం, ఆయన విగ్రహాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం, పాఠ్యాంశంగా



ఆయన జీవితాన్ని భావితరాలకు అందించడం వంటివి చేయాలి. తెలంగాణ సాయుధ పోరాట నర “సింహం “... నల్లా నర్సింహులుకు నిజంగా మనమిచ్చే ఘనమైన నివాళి ఇదే!.

వ్యాసకర్త
-డాక్టర్ మార్గం లక్ష్మీనారాయణ
సమాజ, రాజకీయ విశ్లేషకుడు, జర్నలిస్టు

## శాంతియుత నిరసనలకు వెళ్తున్న సర్పంచ్ లను అరెస్టు చేయడం తప్పు

రాయపర్తి , నవంబర్ 4 ప్రజాజ్యోతి:
రాష్ట్ర వ్యాప్తంగా తాజా మాజీ సర్పంచుల అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.రాయపర్తి బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్అన్నారు.సోమవారం రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాదులో పెండింగ్ బిల్లులు ఇవ్వాలని కోరుతూ నిరసన ప్రదర్శనలకు వెళ్తున్న సర్పంచ్లను అరెస్టు చేయడం సరైన పని కాదని ఆయన అన్నారు. పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఏడాది కాలంగా అడిగినా ఇవ్వకపోవడం సిగ్గుచేటు.రాష్ట్రంలో నిత్యం అరెస్టుల పర్వమే కొనసాగుతోంది– పోలీసులతో సమస్యలను అణగదొక్కాలని చూస్తుంది ప్రభుత్వంరాష్ట్రంలోని సమస్యలు గాలికి వదిలి ముఖ్యమంత్రి, మంత్రులు ఊరేగుతున్నారు.సర్పంచుల కుంటుంబాలు రోడ్డున పడే దాకా ప్రభుత్వం స్పందించదా.శాంతియుత నిరసనకు పిలుపునిచ్చిన సర్పంచులను ఎందుకు అరెస్ట్ చేస్తున్నారు. పల్లె ప్రగతి పేరిట మేము చేపట్టిన కార్యక్రమానికి తూట్లు పొడిచి నిధులు విడుదల చేయకుండా ఆపుతున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్ లు స్వచ్ఛందంగా పెండింగ్ బిల్లులకోసం హైదరాబాద్ లో పెద్దమ్మ గుడి, బంజారాహిల్స్ వద్ద ధర్నా ఉండడం వల్ల.ఆ ధర్నా కార్యక్రమం లో పాల్గొనకుండా ముందస్తుగా రాయపర్తి పోలీస్ స్టేషన్ లో రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, కాట్రపల్లి మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, గన్నరం మాజీ సర్పంచ్ కుక్కల భాస్కర్ లను అరెస్ట్



చెయ్యడం జరిగింది.వీళ్లను పోలీస్ స్టేషన్ లో సంగిభావం తెలిపిఅనంతరం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించరు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్ మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామగళ్ల సంతోష్ కుటుంబానికి పరామర్శ

బచ్చన్నపేట నవంబర్ 04(ప్రజాజ్యోతి):
మండలంలోని చిన్న రామన్ చర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షులు రామగళ్ళ సంతోష్ అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా సీనియర్





నాయకులు జంగిటి విద్యా నాథ్,బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి,పార్టీ నాయకులతో కలిసి వెళ్లి అతని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆర్థిక సాయం అందించారు. అధైర్య పడవద్దని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యమ్ చెప్పరు.ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి నారాయణ రెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యకురాలు పిన్నింటి కావ్య శ్రీ బాపురెడ్డి, చిన్నరామన్ చెర్ల గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మ కర్ణాకర్ రెడ్డి,మండల యూత్ నాయకుడు ఎద్దు హరీష్, బోయిని కొండస్వామి, గుర్రపు బాలరాజు,దిడ్డిగ రమేష్,జ్యోతి భాస్కర్,ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షులు మనుపటి నర్సిములు, గ్రామ మహిళా అధ్యక్షురాలు గుల్లపల్లి ఊర్మిళ,జనగామ జిల్లా కళాకారులు కళ్లెం శైలజ, నూనెముంతలా బాపూగౌడ్,కసాల నరసింహ చారీ, మంగంపల్లి శ్రీనివాస్, కసాల కర్ణాకర్, కంత్రి యాదయ్య, గాదెపాక వెంకటనర్సయ్య, యవల్ల బాలరాజు, గ్రామస్తులు రామగళ్ల ఎల్లయ్య, గాదెపాక లక్ష్మయ, కంత్రి మల్లేష్, యవల్ల అంజనకుమార్, తుర్కపల్లి భాను, కంత్రి అనిల్ కళ్లెం నవీన్, చింతల కర్ణాకర్, మండల యువజన నాయకులు కళ్లెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

రఘునాథపల్లి, నవంబర్ 4( ప్రజాజ్యోతి):
రఘునాథపల్లి మండలంలోఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. వివరాల్లోకి వెళితే మండలంలోని బానాజీపేట కాల్వలపల్లి గ్రామాల మధ్య బులోరా వాహనం ద్విచక్ర వాహనం ఢీ కొంది ఈ ప్రమాదంలో బానాజీపేట గ్రామానికి చెందిన రచ్చ శ్రీహరి తండ్రి పేరు వెంకటయ్య 56 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం తన మోటార్ సైకిల్ హీరో హొండా బైక్ పై ఉదయం 9:36 గంటలకు జనగామ వెళ్తుండగా కాల్వలపల్లి గ్రామ శివారులో ఉన్న



పెద్దాపురం యాదగిరి పొలం వద్దకు చేరుకొనగా శ్రీమన్నారాయణ పురం వైపు నుండి బానాజీపేటకు ఎదురుగా వచ్చే బొలెరో క్యాంపర్ వెహికల్ నడుపుతున్నటువంటి డ్రైవర్ కొలుపుల రాజు తండ్రి పేరు నరసయ్య 26 సంవత్సరాలు డ్రైవర్ నడుపుతున్నటువంటి బులోరా వాహనంను అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి ఢీకొట్టగా చూసినవారు జనగామ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడానికి వెళ్లగా 10:30 గంటలకు చనిపోయాడని రచ్చ శ్రీహరి పెద్ద కొడుకు రచ్చ వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు ఇట్టి ఫిర్యాదు పై దర్యాప్తు చేస్తామని రఘునాథపల్లి ఎస్సై తెలిపినారు.

## ప్రజావాణి వేదికగా ప్రజల సమస్యల పరిష్కారం

### – జిల్లా కలెక్టర్, డాక్టర్ సత్య శారద

వరంగల్ సిటీ, నవంబర్ 4(ప్రజాజ్యోతి):
జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డాక్టర్ సత్య శారద పాల్గొని ప్రజల వినతులను స్వీకరించడమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ప్రజావాణి వేదికగా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. గత వారం సమర్పించిన దరఖాస్తులలో ఎక్కువ మొత్తం పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని పరిష్కరించుటకు వీలుగాని



దరఖాస్తులను దరఖాస్తుదారునికి అర్థమయ్యేలా వివరించాలని అన్నారు. గ్రీవెన్స్ దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం దరఖాస్తులు 87 రాగా అందులో ఎక్కువగా రెవెన్యూ సమస్యలపై 34, కలెక్టరేట్ సంబంధించిన సమస్యలపై 10, డిఆర్డిఓ 8, జి డబ్ల్యూ ఎం సి 9 దరఖాస్తులు రాగా మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని వాటిని వారం వ్యవధిలో పూర్తి చేయాల్సిందిగా జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ (ఇన్చార్జ్ అడిషనల్ కలెక్టర్) వరంగల్ విజయలక్ష్మి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, డి ఆర్ డి ఓ కౌసల్య దేవి జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి సంబంధిత జిల్లా అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## సర్పంచుల అరెస్ట్ లను ఖండిస్తున్నాం

### మాజీసర్పంచ్ ఉద్దమారి మహేష్

టేకుమట్ల,నవంబర్04 ప్రజాజ్యోతిన్యూస్ :
గ్రామపంచాయతీ సర్పంచులపెండింగ్ బిల్లులుమంజూరు చేయాలని



డిమాండ్ చేస్తున్నసందర్భంలో, సర్పంచులనుతెల్లవారుజామున పోలీస్ లు అక్రమఅరెస్టులుచేయడం దురదృష్టకరమనిమండలంలోని సోమనపల్లి గ్రామ మాజీసర్పంచిఉద్ధమారిమహేష్ యాదవ్అన్నారు. ప్రతిగ్రామంలో నిసర్పంచ్ లకు10లక్షలనుంచి కోటిరూపాయలవరకు గ్రామపంచాయతీ పరిధిలోనిఅభివృద్ధికోసంఖర్చుచేసిఅప్పులబాధతో ఉన్నసందర్భంలో, ఎంఎల్ఏలకుమంత్రులకు ఎన్నోసార్లు వినతులు ఇచ్చిన కూడా ఎలాంటినిధులుమంజూరు చేయలేదనీ అన్నారు, సర్పంచుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ,పోలీసు అక్రమఅరెస్టులను రాష్ట్రసర్పంచుల తరఫునతీవ్రంగా ఖండిస్తున్నాంఅనిఅన్నారు, ఈఅక్రమ అరెస్టులో సర్పంచ్ చదువుమధురమహేందర్ రెడ్డి, బిల్లకంటి ఉ మేందర్రావు, గునిగంటిమహేందర్, పండుగశ్రీనివాస్ ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే ఉపాధ్యాయుడిని అయ్యాను

## కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు

## కార్పొరేట్ విద్య కన్నా.. ప్రభుత్వ విద్య మిన్న

తుంగతుర్తి నవంబర్ 4 (ప్రజా జ్యోతి)

తమ పిల్లలకు ఉన్నత విద్యను అందించాలని ప్రతి ఒక్కరూ భావిస్తారు. అందుకోసం ఎంత డబ్బు అయినా వెచ్చించేందుకు వెనుకంజ వేయరు. దీంతో అనేక ప్రైవేటు పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. ఫలితంగా ప్రతి ఒక్కరూ కార్పొరేట్ విద్య కోసం వెంపర్లాడుతున్నారు. అయితే, ఆ ప్రభుత్వ ఉపాధ్యాయుడు మాత్రం కార్పొరేట్ విద్యకు పూర్తి విరుద్ధం. అందుకే తన బిడ్డను తాను విధులు నిర్వహించే మండల పరిధిలోని వెంపటి మండల ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. ఆ ప్రభుత్వ ఉపాధ్యాయుడు పేరు మల్లెపాక రవీందర్. తుంగతుర్తి మండల పరిధిలోని వెంబడి ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈయన తన కుమార్తెను ప్రైవేట్ పాఠశాలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. దీనిపై ఆయన స్పందిస్తూ... నేను ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ఉపాధ్యాయుడిని అయ్యానని అన్నారు.చదువు మాత్రమే జీవితంలో గొప్ప మార్పు తెస్తుందని నమ్మిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు.నా ఆరాధ్య దైవం,నాకు ఆదర్శం అయినా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం నాలో ఇమిడి ఉన్నది కాబట్టి నేను నా బిడ్డను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించానని, తెలియజేస్తూ.. ప్రభుత్వ పాఠశాల విద్య గురించి గొప్పగా వివరించారు. లక్షల రూపాయలు డబ్బులు ఖర్చు చేసి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాలయాలకంటే.. ప్రభుత్వ పాఠశాలలోనే మంచి బోధన లభిస్తుంది అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులు కల్పిస్తూ నాణ్యమైన విద్యను ప్రభుత్వాలు అందిస్తున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలను చాలామంది తల్లిదండ్రులు చులకనగా చూస్తారని, డబ్బులు పెట్టినంత మాత్రాన కార్పొరేట్ విద్య మంచిదని గుడ్డి నమ్మకంలో ఉన్నారన్నారు. కార్పొరేట్ విద్యా కన్నా ప్రభుత్వ విద్యలో రాణించినవారు చాలామంది ఉన్నారన్నారు. తాను ఈ స్థాయికి ఎదిగాను అంటే అది కేవలం ప్రభుత్వ పాఠశాల చదివే అని తెలిపారు. కాగా తన బిడ్డను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఎంతోమంది హృదయాలను గెలుచుకున్న రవీందర్ సార్ ను



గ్రామస్తులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డి గారిని గెలిపించాలి–టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే జంగయ్య

తుంగతుర్తి నవంబర్ 4 (ప్రజా జ్యోతి)

త్వరలో జరగనున్న వరంగల్, ఖమ్మం,నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మరోసారి గెలిపించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే జంగయ్య కోరారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని వివిధ గురుకులాలు, ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ,అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్సీ శ్రీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటుతో మరోసారి గెలిపించాలని కోరుతూ తుంగతుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న అన్ని గురుకులాలు ఉన్నత పాఠశాలలో వాల్ పోస్టర్ ను ఆవిష్కరించి,




కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కే. జంగయ్య మాట్లాడుతూ... విద్యారంగ, ఉపాధ్యాయ పక్షపాతి, విద్యారంగం మీద పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి, నిజాయితీ, నిబద్ధత గల వ్యక్తి అయిన ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. నర్సిరెడ్డి లాంటి వారు ప్రస్తుత విద్యారంగ పరిస్థితులలో చాలా అవసరం అన్నారు. ప్రభుత్వానికి ప్రశ్నించే వ్యక్తి, నిరంతరం విద్యారంగం బాగు కోసం తపించే వ్యక్తి ని మరోసారి ఎమ్మెల్సీ గా గెలిపించి శాసనమండలికి పంపాలని అని అన్నారు.జిల్లా అధ్యక్షులు నన్నబోయిన సోమయ్య మాట్లాడుతూ... రాష్ట్రంలోని విద్యావ్యవస్థ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఆరేళ్లుగా నిరంతరం ప్రభుత్వంతో పోరాడి సాధించారని మరోసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే మరింత శ్రమించి ఉ పాధ్యాయుల పక్షాన పోరాడతారని హామీ ఇచ్చారు. అలాగే పాఠశాలలకు వెళ్లిన సందర్భంలో ఆయా పాఠశాలల ఉ పాధ్యాయులు మాట్లాడుతూ.. అనునిత్యం విద్యారంగా పరిరక్షణ కోసం ఉపాధ్యాయుల హక్కుల కోసం కొట్లాడుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లినర్సిరెడ్డి పనితీరును గుర్తు చేశారు.తప్పనిసరిగా మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపిస్తామని మాటిచ్చారు.ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి గుల్ల వెంకటయ్య, జిల్లా కార్యదర్శి మల్లెపాక రవీందర్, తుంగతుర్తి మండల ఉపాధ్యక్షులు ఎడ్ల గోపయ్య, సీనియర్ ఉపాధ్యాయులు అల్లి నాగయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు జోగులూరి దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### యాదవుల సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమే సదర్ సమ్మేళనం

కోదాడ టౌన్, నవంబర్ 4 (ప్రజా జ్యోతి):

కోదాడ,నవంబర్ 04:యాదవుల సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమే సదర్ సమ్మేళనమని శ్రీశైలం యాదవ్ అన్నారు.కోదాడ,హుజూర్ నగర్ నియోజకవర్గాల యాదవ సంఘాల ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలో స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా సదర్ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు,బిజెపి రాష్ట్ర నాయకులు మల్లెబోయిన అంజి యాదవ్ నివాస గృహములో దున్నపోతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టణ పురవీధులలో పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.దున్నపోతుల విన్యాసాలను ప్రదర్శించారు.ఈ ప్రదర్శనలు ప్రజలను ఎంతో ఆకర్షించాయి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో యాదవ సంఘం రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు నియోజకవర్గాల సంబంధించిన యాదవ కుల సంఘ పెద్దలు మాట్లాడారు కోదాడ చరిత్రలో తొలిసారిగా యాదవ సంస్కృతి సాంప్రదాయాలు తెలియజేయటానికి సమ్మేళనాన్ని నిర్వహించిన నిర్వహణ కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సదర్ సమ్మేళనం యాదవుల ఆర్థిక రాజకీయ సామాజిక చైతన్యం రావడానికి ఎంతగానో ఉ పయోగపడుతుందని అన్నారు. గత చరిత్రలో తీసుకుంటే యాదవులు పాడి పశువులను సమృద్ధి చేసి ఆ పాడి తోటి జీవనోపాధి కొనసాగించే వాళ్ళని ఆనాటి నుండి నేటి వరకు పాడి పశువులను పూజించే సాంప్రదాయం యాదవులకు వస్తుందని దానినే సదర్ సమ్మేళనంగా నిర్వహించే వాళ్ళని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ సమ్మేళనాన్ని కొత్తగా నిర్వహిస్తుందని దానికి యాదవులంతా ఎంతో సంతోషం వ్యక్తం చేయాలని అన్నారు.ఈ సమ్మేళనంలో పలురకాల పశువులను పూజించి వాటిని ఈ సమ్మేళనంలో ప్రదర్శించారని ఈ ప్రదర్శన పలువురిని ఆకర్షించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్



ఎన్ ఎం శ్రీకాంత్ యాదవ్,అధ్యక్షులు బొల్లం సిద్ధు,జక్కుల నరేందర్,బత్తుల కిట్టు,మర్ల వీరబాబు,బొమ్మ సాయి కృష్ణ,వీరబోయిన లింగయ్య,కోడి ఉ పేందర్,జడ అంజి యాదవ్,గొట్టి నాగరాజు,పెద్దలు ఈదుల కృష్ణయ్య,కట్టెబోయిన శ్రీను,గుండెల సూర్యనారాయణ,జక్కుల మల్లయ్య,మాదాల ఉ పేందర్,యాదవ ప్రజాప్రతినిధులు,యాదవ కులస్తులు పాల్గొన్నారు.

# చదువుల తల్లికి అండగా ఎమ్మెల్యే మందుల సామెల్

## దళిత పుత్రిక పట్ల ఔదార్యం

## ఆర్థిక సహాయం అందజేసి అక్కున చేర్చుకున్న ఎమ్మెల్యే

తుంగతుర్తి నవంబర్ 4 (ప్రజా జ్యోతి)

ఉన్నత చదువులకు ఆటంకంగా నిలిచిన ఆర్థిక పరిస్థితితో దిక్కుతోచని స్థితిలో ఉన్న దళిత నిరుపేద విద్యార్థినికి తుంగతుర్తి



శాసనసభ్యులు మందుల సామెల్ అండగా నిలిచారు. ఆమె విద్యాభ్యాసానికి అండగా ఉ ంటానని భరోసానిచ్చారు. నూతనకల్ మండలం ఎర్ర పహాడ్ గ్రామానికి చెందిన దంతాల అనుష చిన్ననాటి నుంచి చదువులో అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తూ వస్తుంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నీటు పరీక్ష ఫలితాలలో ఎంబిబిఎస్ సీటు సాధించింది. రోజువారి కూలీ కుటుంబం కావడంతో ఇతర ఖర్చులు కూడా భరించలేని స్థితిలో ఉంది. స్థానిక నాయకుల ద్వారా వారి పరిస్థితి ఎమ్మెల్యే మందుల సామెల్ దృష్టికి వచ్చింది. వెంటనే స్పందించి అనుష పాటు ఆమె తల్లిదండ్రులను పిలిపించారు. అనుష మెడికల్ విద్యకు విద్య అండగా ఉంటానని హామీ ఇచ్చి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు.

తోటి విద్యార్థులకు అనుష స్ఫూర్తి అత్యంత నిరుపేద పరిస్థితుల్లో అనేక సవాళ్లు దాటుకొని చదువులో రాణిస్తున్న అనుష తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని సూర్యాపేట శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. ప్రజ్ఞాపాటవాలు ఎవరి సొత్తు కాదని, కృషితో ఎలాంటి లక్ష్యాన్నైన సాధించవచ్చనే విషయాన్ని నిరూపించిందని అన్నారు. అనుష లాంటి ఒక అద్భుతమైన టాలెంట్ ఉన్న ఆడబిడ్డకి అండగా నిలవడం తనకు అత్యంత సంతోషాన్ని, సంతృప్తిని ఇస్తున్నదని అన్నారు. వైద్య రంగంలో భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కాగా తన విద్యకు సాయమందించిన మందుల సామెల్ కి అనుష, ఆమె కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# గుంటి పిచ్చయ్యకు జాతీయ సేవా పురస్కారం

మఠంపల్లి నవంబర్ 4 ప్రజా జ్యోతి

మఠంపల్లి మండలానికి చెందిన గుంటి పిచ్చయ్యకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ గాంధీ నగర్ లో హనుమంతరాయ గ్రంథాలయం అక్కినేని నాగేశ్వరరావు ఆడిటోరియం నందు ఐఎస్ఓ అంతర్జాతీయ గుర్తింపు పొందిన సంస్థ తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ మరియు నాట్య రవళి డాన్స్ మరియు మ్యూజిక్ అకాడమీ వారి ఆధ్వర్యంలో ఉత్తమ న్యాయ నిర్ణీత జీవిత సాఫల్య జాతీయ సేవ పురస్కారాన్ని ప్రధానం చేశారు.నాట్య రవళి డాన్స్ మరియు మూజిక్ అకాడమీ ద్వారా గత దశాబ్ద కాలంలో వారు నిర్వహిస్తున్నటువంటి అనేక జానపద,చారిత్రక,పౌరాణిక,సాంఘిక సాంస్కృతిక కార్యక్రమాలకు నిష్పక్షపాతంగా న్యాయ నిర్ణేతగా వ్యవహరించినందుకు ఈ ఉ త్తమ న్యాయ నిర్ణీత జీవిత సాఫల్య జాతీయ సేవ పురస్కారము 2024ను ప్రధానం చేశారు.గజమాల,జ్ఞాపిక,మెడల్ శాలువాతో ఘనంగా సత్కరించారు.డాక్టర్ గుంటి పిచ్చయ్య కళా రంగ సేవలను సామాజిక సేవలను పలువురు అతిథులు అభినందించారు.ఈ కార్యక్రమంలో తెలుగు కళా రత్నాలు జాతీయ అధ్యక్షులు డాక్టర్ మాడుగుల రత్నకుమారి ప్రధాన కార్యదర్శి



యువి రత్నం అదనపు సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ మురళీకృష్ణ,ఎస్ఆర్ఎస్ ప్రసాద్ ప్రముఖ పౌరాణిక దర్శకులు ఏసుబాబు,పలువురు కళాకారులు సామాజికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.డాక్టర్ గుంటి పిచ్చయ్య ఈ జాతీయ పురస్కారం స్వీకరించిన సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన హెూప్ స్వచ్ఛంద సేవా సమితి మరియు సింధు ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి సామాజిక కార్యకర్త దైద వెంకన్న అనిత నీరుడు విజయ్ మునగలేటి వీరబాబు పుట్టల మల్లేష్ శ్రీలక్ష్మి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## 100పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఆగిన నిర్మాణం వెంటనే చేపట్టాలి

## రైతులను మోసం చేసిన ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి

## బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి నవంబర్ 4 (ప్రజా జ్యోతి)

గత ఎన్నికల సమయంలో సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి



అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి మంజూరైన వంద పడకల ఆసుపత్రి నిర్మాణం మధ్యలో ఆగిపోవడంతో తిరిగి పనులు పున: ప్రారంభించాలని సోమవారం తుంగతుర్తి బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రి గేటు ముందు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ...తుంగతుర్తి నియోజకవర్గకేంద్రం లో గత ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం లో అప్పటి ఎమ్మెల్యే కిశోర్ ప్రతి పాదనలో 100 పడకల ఆసుపత్రి 45 కోట్ల రూపాయలతో మంజూరి చేసి అప్పటి మంత్రులు హరీష్ రావు,జగదీష్ రెడ్డి గార్ల చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు.తదనంతరం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే హడాఉ డిగా పనుల ప్రారంభం చేపట్టి ఆరంభ శూరత్వం లాగ చేసి మధ్య లోనే పనులు ఆపేశారని ఎద్దేవ చేశారు. 8 నెలలైన తిరిగి పనులు ప్రారంభించకపోవడం శోచనీయమన్నారు.ఆసుపత్రి లో మందుల కొరత,డాక్టర్ల కొరత నివారించాలని,డిజిటల్ %ఇ% రే, అంబులెన్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన 100 పడకల ఆసుపత్రి నిర్మాణం మధ్యలో ఆగి పోవడం వలన ప్రజలు నిరాశకు గురవుతున్నారని అన్నారు. 100 రోజుల్లో ఇచ్చిన 6 గ్యారంటీలో అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ రోజులు గడుస్తున్న హామీలు అమలు చేయలేదని అన్నారు. రైతులను నట్టేట ముంచిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని రాష్ట్రంలో రైతులకు రైతుబంధు వడ్లకు బోనస్ లేదు అని అన్నారు. ఐకెపి కేంద్రాలు ప్రారంభించి రోజులు గడుస్తున్న ఇప్పటికి తూకాలు ప్రారంభం కాకపోవడంతో ఇదే అదునుగా దళారులు 30% వడ్లు కొన్నారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్



నాయకులు గుండగానీ రాములుగౌడ్,తునికి సాయిలు, గాజుల యాదగిరి,కొండగడుపుల నాగయ్య, మల్యాల రాములు, తునికి లక్ష్మి,తూము బిక్షం,నరేష్, నాయక్. గోపగాని శ్రీనివాస్, ఉప్పుల నాగమల్లు,మల్లెపాక రాములు,గుడిపాటి వీరయ్య, పోలేపాక సోమయ్య, పుల్లూరు పరుశరాములు, యాదగిరి. గుండ్ల వెంకన్న, మాన్సింగ్ నాయక్, ఉప్పలయ్య,మహేందర్, జటంగి రవి, రవి నాయక్, సురేష్,తదితరులు పాల్గొన్నారు.

### ఊరికి సేవ చేసిన మమ్మల్ని అరెస్టు చేయడం న్యాయమా..?

మా కుటుంబాలను రోడ్డున పడేయడం దారుణం

పెండింగ్ బిల్లులు చెల్లించి మా కుటుంబాలను ఆదుకోండి

తుంగతుర్తి నవంబర్ 4 (ప్రజా జ్యోతి)

గ్రామ అభివృద్ధి కోసం ఖర్చు చేసిన డబ్బులు ఇవ్వాలని కోరితే మమ్మల్ని అరెస్టు చేస్తారా అని మాజీ సర్పంచ్ యాకు నాయక్ ప్రశ్నించారు. సోమవారం చలో హైదరాబాద్ జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి వద్ద ఏర్పాటుచేసిన శాంతియుత నిరసన కార్యక్రమానికి వెళు తుండడంతో మండల పరిధిలోని పలు గ్రామాల తాజా మాజీ



సర్పంచు లను సోమవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు.. ఈ సందర్భంగా మాజీ సర్పంచుల ఫోరం జేఏసీ నాయకులు తాజా మాజీ సర్పంచ్ యాకు నాయక్ మాట్లాడుతూ.. శాంతియుతంగా ఉద్యమిస్తున్న మాజీ సర్పంచుల ఉద్యమాన్ని అణిచివేయడం తో పాటు అక్రమంగా అరెస్టు చేసి సమస్యలను పక్కదారి పట్టించడం తగదని అన్నారు. మేమంతా అప్పులు తెచ్చి ఆస్తులు అమ్మి భారే పిల్లల బంగారం తాకట్టు పెట్టి మా చేతనైనంతగా గ్రామాన్ని అభివృద్ధి చేశామని అన్నారు. ప్రజా పాలన అంటే ఊరికి సేవ చేసిన మాజీ సర్పంచ్లను అరెస్టు చేయడమేనా? అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తారు కానీ పేద,బీద సర్పంచుల కు చెల్లించరా? అని ఆవేదన వ్యక్తం చేశారు.

### ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరం

అడ్డగూడూరు నవంబర్ 4 (ప్రజా జ్యోతి)

అడ్డగూడూరు మండల పరిధిలోని కోటమర్తి గోపాలమిత్ర సెంటర్లోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సహకారంతో "ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం " నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దీర్ఘకాలికంగా గర్భం దాల్చని పశువులను గుర్తించి





తగిన చికిత్స చేయడం ఎదలో ఉన్న వాటికి కృత్రిమ గర్భధారణ చేశారు. అదేవిధంగా చూడి పరీక్షలు చేయడం దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది గాలికుంటు నివారణ టీకాలు వేశారు రైతులకు కృత్రిమ గర్భధారణ మరియు మేలు జాతి పాడి పశువులపై అవగాహన కల్పించడం జరిగింది విటమిన్ ఇంజక్షన్లు ఇవ్వడం పాల దిగుబడిని పెంచే ఖనిజ లవణ మిశ్రమాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు విఎ ఎస్ అనిల్ రెడ్డి విఎల్ వో శ్రీరాములు విఏ ఈశ్వరయ్య గోపాలమిత్ర సూపర్వైజర్ మర్రి మహేష్ గోపాల మిత్ర రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### మృతుల కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 04 (ప్రజాజ్యోతి)

పట్టణ కేంద్రంలోని అభినవ యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో ఇటీవల ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకున్న రావుల నాగేష్ అనారోగ్యంతో మరణించిన మారేపల్లి శేఖర్ కుటుంబాలకు 100 కిలోల బియ్యం మరియు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జోగు రవీందర్ ఉపాధ్యక్షులు సుంకి



సాయి కుమార్ కార్యదర్శి వేముల నరేష్ సహాయ కోశాధికారి కొయ్యడ లింగస్వామి క్రీడాల కార్యదర్శి సిద్దుల దయాకర్ సాంస్కృతిక కార్యదర్శి బిజ్జా బాలకృష్ణ విడెం పవన్ కుమార్ పాల్గొన్నారు.

### ఎటువంటి తప్పులు లేకుండా కుల గణన చేపట్టాలి

భువనగిరి,నవంబర్ 4 (ప్రజాజ్యోతి

భువనగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు ' సామాజిక ఆర్థిక,విద్య, ఉపాధి,రాజకీయ మరియు కుల,సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ,సర్వేపై ఎన్యూ మరేట్ లైన





ఉపాధ్యా యులకు,సూపర్వైజర్ లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా జెడ్పి సీఈఓ శోభారాణి మాట్లాడుతూ ఈనెల 6నుండి కుల గణన సర్వే ప్రారంభం కాబోతుందని ఈ సర్వే లొ ఎటువంటి తప్పులు జరగకుండా,జాగ్రత్తగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లొ ఎంపీడీవో శ్రీనివాస్ తహసీల్దార్ శ్రీకాంత్ రెడ్డి,సిపిఓ శ్యాముల్ ఎంపీఓ,దినకర్ మాస్టర్ ట్రైనర్ నరేందర్ రెడ్డి ఎంపీఎస్ ఓ బాల్ నర్సయ్య ప్రత్యేక అధికారులు,ఎం,ఈ,ఓ నాగవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## పట్టభద్రులందరు ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

– కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రాజీవ్



తాడ్వాయి, నవంబర్ 4 (ప్రజాజ్యోతి): 2021 వరకు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న ప్రతి వ్యక్తి రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నవంబర్ 6 వరకు ఓటరుగా నమోదు చేసుకోవాలి అని తాడ్వాయి మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాజీవ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ మాట్లాడుతూ అన్ని ఎన్నికలకంటే ఈ ఎన్నికలు ప్రత్యేకమైనవని అని ,కేవలం పట్టభద్రులకు మాత్రమే అవకాశంకల్పించబడునని, భవిష్యత్తు తరాలకు అందించే గొప్పనైనా తరగని ఆస్తి విద్య ఒక్కటే కాబట్టి విద్యా వ్యవస్థ బలోపేతానికి అదిలాబాద్ కరీంనగర్,నిజామాబాద్,మెదక్ లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంచి నాయకున్ని ఎన్నుకొనే బాధ్యత డిగ్రీ పట్టా పొందిన ఉద్యోగులు, నిరుద్యోగులు, ఉపాధ్యాయులు అందరిపై ఉందన్నారు.

## అమ్మ ఒడి కార్యక్రమంలో గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు

బాన్సువాడ ఆర్సీ, 04 (ప్రజాజ్యోతి ): బీర్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమ్మఒడి కార్యక్రమంలో భాగంగా ప్రతి సోమవారం గర్భిణులకు వివిధ ఆరోగ్య పరీక్షలు చేసి గర్భిణులకు



మందులు పంపిణీ చేయడం జరుగుతుందని. ఎ%శీ%ఎల్ హెచ్ పీ, ప్రీతి తెలిపారు. గర్భిణీలు ఆరోగ్యంగా ఉండడం కొరకు మరియు, లోపల బేబీ గ్రోత్ పెరగడానికి కావలసిన మందులు అవసరము మేరకు ఇస్తామని గర్భిణీలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఎం ఎల్ హెచ్ పి,ప్రీతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సుశీల, ఆరోగ్య,ఆశాకార్య కర్తలు పాల్గొన్నారు.

## దైవదర్శనంలో ప్రభుత్వ ఆప్కార్ మార్క్ ఫెడ్ చైర్మన్ మారా గంగారెడ్డి



రామారెడ్డి, నవంబర్ 4 (ప్రజా జ్యోతి): తెలంగాణ ప్రభుత్వ ఆప్కాబ్ మార్క్ ఫెడ్ చైర్మన్ మారా గంగారెడ్డి రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామంలో వెలిసినటు వంటి స్వయంభు బుగ్గ రామేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. పూజ అనంతరం మాట్లాడుతూ మార గంగారెడ్డి తెలంగాణ రాష్ట్ర రైతాంగం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు జరిపినట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గిరెడ్డి మహేందర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సీనియర్ నాయకులు అనీఫ్ మొహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి

రామారెడ్డి నవంబర్ 4 (ప్రజా జ్యోతి) : తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని సోమవారం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి





మోహన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ హాస్టల్లో, గురుకులాలతోపాటు ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులకు డైట్, కాస్మోటీస్ చార్జీలను పెంచి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ లో విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలను నిర్వహించారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేసి పట్టించుకున్న పాపన పోలేదని ఎద్దేవా చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గి రెడ్డి మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మా గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంబాయి ప్రసాద్, నా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బండి ప్రవీణ్, దుంపల బాలరాజు, మహమ్మద్ అనీఫ్, చింతకుంట కిషన్, పోతుల పెద్ద భాస్కర్ రెడ్డి, నామాల రవి, పిప్పిరి గణేష్, బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.. రైతులలో ఆనందం

బాన్సువాడ, 4 నవంబర్( ప్రజాజ్యోతి): కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలోని బైరాపూర్ సహకార సంఘంలో ఈరోజు వరి కొనుగోలు కేంద్రాన్ని సహకార సంఘం చైర్మన్ శ్యామ్, సీఈఓ భూమయ్య ప్రారంభించారు ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఇటు ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో, దళారుల పాలవుతుందని ఆశలు వదులుకున్న రైతులు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ కలుపుకొని 28 వందల రూపాయలు వస్తాయని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు ఎవరు కూడా దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రతి గింజ ప్రభుత్వమే కొంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ శ్యామ్, మరియు సీఈఓ భూమయ్య రైతులు పాల్గొన్నారు.



## దోమకొండ గ్రంథాలయాన్ని సందర్శించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి

దోమకొండ, నవంబర్ 4 (ప్రజాజ్యోతీ): కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంతరెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇలియాజ్ సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ, గ్రంథాలయాలను సద్వినియోగం



చేసుకోవాలని గ్రంథాలయాలు జ్ఞాన బండ గారాలు అని, విద్యార్థినీ విద్యార్థులు, యువతి యువకులు, ప్రజలకు సామాజిక వికాసానికి ఎంతగానో దోహదపడుతుంది అని,విద్యార్థి గ్రంథాలయాలను సద్విని యోగం చేసుకోవాలని చైర్మన్ మద్ది చంద్ర కాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు ఇలియాస్ అన్నారు.గ్రంథాలయం సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయం ముందు టాయిలెట్స్ పురుషుల తో మహిళలు ఇబ్బందులనుగాను గ్రంథాలయపు ముందు బాగాన కంచె ప్రహరీ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అనంతరెడ్డికి సూచించారు. గ్రంథాలయంలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. గ్రంథాలయం కు పదివేలు ఇలియాస్ డొనేషన్ చేశారు. బుక్స్ కోసం 50,000 వేలు అవసరము ఉన్నందున దానికి దాతలు ముందుగా వచ్చి మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, రైస్ మిల్ అధ్యక్షులు తాటిపల్లి శ్రీకాంత్,శంకర్ రెడ్డి, ఐరన్ నర్సయ్య, నర్సారెడ్డి దాతలుగా డబ్బులు సహాయం అందించారు. జిల్లా గ్రంథాలయంకు మొట్ట మొదటిసారిగా వచ్చినందుకు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా యూత్ అధ్యక్షులు ఇలియాస్ ను, చైర్మన్ మద్ది చంద్ర కాంత్ రెడ్డిని బిక్నూర్ వ్యవసాయ



మార్కెట్ చైర్మన్ రాజును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తీగల తిర్మల్ గౌడ్, మాజీ సీడీసీ చైర్మన్ ఐరేని నర్సయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయినా స్వామి, నర్సారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కదిరే గోపాల్ రెడ్డి, పట్టణ ఉపధ్యక్షులు సీతారాం ప్రసాద్, రామస్వామి గౌడ్, నల్లపు శ్రీనివాస్, చాముండేశ్వరి ఆలయ చైర్మన్ పెద్దిరెడ్డి సిద్ధారెడ్డి, బిక్నూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి,నాయకులు పిన్నం నాగేంద్ర వర్మ డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరుస్తాం

ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్

ఎల్లారెడ్డి, నవంబర్ 4(ప్రజాజ్యోతి): ఎల్లారెడ్డి పట్టణంలోని 2వ వార్డు కింద గల బీసీ కాలనీలో మురికి నీరు నిలువ ఉండకుండా నూతన మురికి కాలువ ను నిర్మిస్తామని స్థానిక మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 2వ వార్డులో నెలకొన్న మురికి కాలువ సమస్యను చైర్మన్ , మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు తో కలిసి స్వయంగా పరిశీలించారు. వారం క్రితం కాలని వాసులు సమస్య గురించి చైర్మన్ కు ఫిర్యాదు చేశారు. స్పందించిన చైర్మన్, కమిషనర్, మున్సిపల్ ఏఈ వినోద్ తో కలిసి కాలనిలో నెలకొన్న సమస్యను ప్రత్యక్షంగా చూసి, లోతట్టు ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న మురికి కాలువ, భారీ వర్షానికి ఎగువ ప్రాంతం నుంచి వచ్చే నీటిని దిగువన సాఫీగా వెళ్ళడానికి వీలు లేనందున నీరు ఇళ్లలోకి వస్తుందని గుర్తించి , నీరు సాఫిగా వెల్లెలా నీటి సామర్థ్యానికి అనుగుణంగా నూతన మురికి కాలువ నిర్మాణం పనులను వెంటనే చేపట్టే విధంగా ఏ ఈ వినోద్ ను ఆదేశించారు. అలాగే ఈ ప్రాంతం నుంచి 1 వ వార్డు లోకి వెళ్లే వారికి... రోడ్డు లేక దాదాపు గా పావు కిలోమీటరు దూరం చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, గత వారం కాలనీ వాసులు మూకుమ్మడిగా మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ కు కలిసి వినతిపత్రం అందజేసి కాలనీలో ఉన్న సమస్యలను వివరించారు. రెండోవార్డు నుంచి ఒకటో వార్డు వెళ్లే వారి కోసం అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్డు నిర్మాణం పనులను పూర్తి చేయడం కోసం పైపులైను ఏర్పాటు చేసి కాలనీ వాసుల సమస్యను పరిష్కరిస్తానని తెలిపి, ఇట్టి పనులను సైతం మంగళవారం ప్రారంభి స్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ తెలిపారు. క్షేత్ర స్థాయిలోకి సంబంధిత



అధికారులతో వచ్చిన చైర్మన్, ఇందుకు సంబంధించి పనులను చేపట్టేందుకు మున్సిపల్ ఏఈ, కాంట్రాక్టర్లను సైతం పిలిపించి పనులను మంగళవారం ప్రారంభించాలని ఆదేశించడం పట్ల రెండవ వార్డు కాలని ప్రజలు చైర్మన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, కమిషనర్ శ్రీహరి రాజు, ఏ ఈ వినోద్, కౌన్సిలర్ అల్లం శ్రీను, నాయకులు మంచిర్యాల విద్యాసాగర్, గాదె తిరుపతి, బిట్ల సురేందర్, కాలనీ వాసులు మహేష్, అమృత్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ పూర్వ వైభవానికి కృషి

సమన్వయ సమావేశంలో సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి

సీడ్స్ కార్పొరేషన్ విత్తనాలనే వినియోగించాలని పిలుపు

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 04(ప్రజాజ్యోతి): రైతాంగ ప్రయోజనాలే పరమావధిగా ప్రభుత్వ రంగంలో నెలకొల్పబడిన తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థకు పూర్వ వైభవం చేకూర్చేందుకు అన్ని వర్గాల వారు తమవంతు తోడ్పాటును అందించాలని ఆ సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి కోరారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం



సమావేశ మందిరంలో సోమవారం విత్తనాభివృద్ధి సంస్థ, వ్యవసాయ శాఖ అధికారులు, సహకార సంఘాల చైర్మన్లు, సీఈఓ లతో చైర్మన్ అధ్యక్షతన నిజామాబాద్, కామారెడ్డితో కూడిన ఉమ్మడి జిల్లా సమన్వయ సమావేశం జరిగింది. 2024 –2025 యాసంగి సీజన్ లో విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా రైతులకు ఆయా పంటల సాగుకు అవసరమైన విత్తనాలను సరఫరా చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించి, సలహాలు, సూచనలు స్వీకరించారు.



ఈ సందర్భంగా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు అధిక దిగుబడులు సాధించేలా నాణ్యమైన విత్తనాలు అందించాలనే లక్ష్యంతో అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో 1976 లో ప్రభుత్వం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థను నెలకొల్పిందని గుర్తు చేశారు. తదనుగుణంగానే నాణ్యమైన విత్తనాలకు విత్తనాభివృద్ధి సంస్థ మారుపేరు అనే నమ్మకాన్ని పొందగలిగిందని అన్నారు. అయితే గత ప్రభుత్వ నిర్లిప్త ధోరణి కారణంగా గడిచిన పదేళ్ల కాలంలో విత్తనాభివృద్ధి సంస్థ తన ప్రభావాన్ని కోల్పోయిందని ఆక్షేపించారు. ప్రైవేట్ కంపెనీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయని, నకిలీ, నాసిరకం విత్తనాలతో అనేక చోట్ల రైతులు మోసపోతూ నష్టాలను చవిచూడాల్సి పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుస్థితిని నివారిస్తూ రైతులకు మేలు చేకూర్చేందుకు గాను సహకార సంఘాల ద్వారా విత్తనాభివృద్ధి సంస్థకు సంబంధించిన నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలని నిర్ణయించామన్నారు. దీనివల్ల రైతులకు ప్రయోజనం చేకూరడంతో పాటు సహకార సంఘాలకు, విత్తనాభివృద్ధి సంస్థకు కూడా మేలు కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక్క నిజామాబాద్ జిల్లాలోనే యాసంగి సీజన్లో సుమారు ఐదున్నర లక్షల ఎకరాల విస్తీర్ణంలో పంటలు సాగు చేస్తారని, లక్షా 20 వేల క్వింటాళ్ల విత్తనాలు అవసరం అవుతాయన్నారు. సంస్థ ద్వారా మేలు రకం విత్తనాలను ఉత్పత్తి చేసి, సకాలంలో రైతులకు అందించాలనే తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ లక్ష్యానికి వ్యవసాయ, సహకార శాఖలు తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా అందించే విత్తనాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి గ్రామగ్రామాన విస్తృత ప్రచారం నిర్వహిస్తూ రైతులు వీటినే కొనుగోలు చేసేలా అవగాహనను పెంపొందించేలా చొరవ చూపాలని కోరారు. ప్రైవేట్ కంపెనీల విత్తనాలు మొలకెత్తక పెట్టుబడులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఇలా జరిగిన సందర్భాల్లో ప్రైవేట్ కంపెనీలు ఎలాంటి బాధ్యత వహించవని అన్నారు. విత్తన చట్టంలో అనేక లొసుగులు నెలకొని ఉండడం వల్లే ప్రైవేట్ కంపెనీలు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నాయని చైర్మన్ అన్వేష్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విత్తన చట్టంలో సమగ్ర మార్పులు తెచ్చేలా చూస్తామన్నారు. రైతులు ప్రైవేట్ కంపెనీల విత్తనాలను కొని మోసపోవద్దని, విత్తనాభివృద్ధి సంస్థ అందించే నాణ్యమైన విత్తనాలనే వినియోగించాలని హితవు పలికారు. అందరి సహకారంతో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను సీడ్ హబ్ గా తీర్చిదిద్దేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, మాజీ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్, సహకార సంఘాల చైర్మన్లు, సీఈఓలు, సీడ్స్ కార్పొరేషన్, ఆగ్రోస్, వ్యవసాయ, సహకార శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పెరిగిన వసతి గృహాల డైట్ కాస్మోటిక్ చార్జీలను వినియోగించుకోండి

బాన్సువాడ, 04 నవంబర్( ప్రజా జ్యోతి ): కామారెడ్డి జిల్లా బాన్సువాడ పరిధిలో గల ఎస్సీ బాలికల వసతి గృహాన్ని తెలంగాణ స్టూడెంట్ పరిషత్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ సందర్శిస్తూ ప్రభుత్వం 40% పెంచిన కాస్మోటిక్ డైట్ చార్జెస్



ను ప్రతి ఒక్క విద్యార్థి ఉపయిగించుకుంటూ మంచి క్రమశిక్షణతో ఎప్పటికి అప్పుడు తమను తాము మానసికంగా గాను దృఢత్వంగా గాను చదువు విషయంలో ముందుగా రానించాలని, ఆడపిల్లలకు స్టేట్ గవర్నమెంట్ సెంట్రల్ గవర్నమెంట్ అన్ని రంగాలలో మంచి అవకాశాలను కలిపిస్తుందని,ఇటువంటి అవకాశాలను విద్యార్థిని విద్యార్థినిలు అందరూ సద్వినియోగం చేసుకుంటూ ఒక ఐఏఎస్, ఒక ఐపిఎస్ గా కావాలంటూ ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ గంగ సుధా,విద్యార్థిని విద్యార్థినిలు పేరెంట్స్ పాల్గొనడం జరిగింది.

## బాధిత కుటుంబానికి అభయహస్తం సిండికేట్ ఆర్థిక సహాయం

రామారెడ్డి నవంబర్ 4 (ప్రజా జ్యోతి): ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు తక్షణ సహాయంగా రామారెడ్డి మండల కేంద్రంలోని అభయ హస్తం సిండికేట్



ద్వారా మ్యాదరి సంతోష్ అకాల మరణాన్ని తెలుసుకున్న అభయ హస్తం సిండికేట్ సంఘ సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి, వారి కుటుంబానికి సిండికేట్ ద్వారా 3000/– రూపాయలు ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది.ఇలాగే ముందు ముందు మరిన్ని సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆ యొక్క సంఘ నిర్వాహకులు తెలిపారు.

## గోదాం నిర్మాణానికి భూమిపూజ

బోధన్ రూరల్, ప్రజాజ్యోతి, నవబర్ 04 : బోధన్ మండలం రాజీవ్ నగర్ తాండ గ్రామంలో 250 మెట్రిక్



టన్నుల గోదాం నిర్మాణానికి సొసైటీ వైస్ చైర్మన్ బోయి తిరుమలేశ్ భూమిపూజ చేశారు. గోదాం నిర్మాణానికి 20 లక్షల రూపాయలు మంజురైనట్లు సహకార బ్యాంకు ఏ ఈ నరేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి రాజేశ్వర్,గ్రామస్థులు విఠల్, బిక్యనాయక్, టిక్యా,రవి,సొసైటీ రమేష్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలని 'కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధనసమితి' జాతీయ అధ్యక్షుడు పరుశురాం కోరారు. నగరంలోని ప్రెస్ క్లబ్లో ఆయన మాట్లాడారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్




ఇండియా ఏర్పాటుకు మూలకారకులైన అంబేద్కర్ను విస్మరించడం తగదన్నారు. ఈ విషయమై డిసెంబర్ 3, 4,5 తేదీల్లో ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏవైఎస్ జిల్లా అధ్యక్షుడు మాలాజి, ఉపాధ్యక్షుడు సౌద జయరాజు, మహానాడు జిల్లా అధ్యక్షుడు సక్కి విజయకుమార్ పాల్గొన్నారు.

## ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

బోధన్ ప్రతినిధి నవంబర్ 04(ప్రజాజ్యోతి ): రెంజల్ మండలంలోని పలు గ్రామలు బాగేపల్లి, దండిగుట్ట గ్రామాలలో



ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐకేపీ ఏపీఎం చిన్నయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం విక్రాయించాలని తెలియజేస్తూ, దళరులను నమ్మి రైతులు మోసపోవద్దు అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో సాయిబాబా గౌడ్, సురేందర్ గౌడ్, ఐకేపీ సిబ్బంది విఓఏలు , సిసి లు గ్రామపెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విహార యాత్రలకు ఆర్టీసీని వినియోగించుకోండి

– డిపో మేనేజర్ సురేఖ



మెదక్ (ప్రజాజ్యోతి ):
కార్తీక మాసం పురస్కరించుకొని పుణ్యక్షేత్రాల దర్శనానికి విహారయాత్రలకు వివాహలకు అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ బస్సు చార్జీలను తగ్గించినట్లు మెదక్ ఆర్టీసీ డిపో మేనేజర్ సురేఖ సోమవారం తెలిపారు. ఇదివరకు గత రేట్లను పోల్చితే ప్రస్తుతం పల్లె వెలుగు బస్సు కు 11/– రూపాయలు ఎక్స్ప్రెస్ కు 7/– రూ డీలక్స్ బస్సు కు 8/ –రూ, సూపర్ లగ్జరీ బస్సు కు 6/–రూ మేర చార్జీలు తగ్గించినట్టు మెదక్ డిపో మేనేజర్ తెలిపారు.అదేవిధంగా అయ్యప్ప స్వాములకు శబరిమల యాత్రకై అద్దె బస్సులను ఇస్తున్నట్లుగా డిపో మేనేజర్ పేర్కొన్నారు. కావున మీ ప్రయాణ అవసరాలకు శుభకార్యములకు విహారయాత్రలకు ఆర్టీసీ బస్సులను అద్దెకు తీసుకొని క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.మరియు విద్యార్థులకు విహారయాత్ర కొరకు బస్సులను బుక్ చేసుకునే ప్రభుత్వ విద్యా సంస్థలైన పాఠశాలలు కళాశాలలు 10 శాతం ప్రత్యేక రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు.చెప్పడం మరిన్ని వివరాలకొరకు మెదక్ డిపో నందు. 9490866244.7780775815.9959226268 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని డిఎం తెలిపారు.

## రామకోటి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా కార్తీకమాస అభిషేకాలు

మహా శివునికి ప్రీతికమైన మాసమే ఈ కార్తీక మాసం భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

రాయపోల్ నవంబర్ 4 ప్రజా జ్యోతి:
శివునికి ఇష్టమైన మాసం కార్తీక మాసం. కార్తీకమాసం సోమవారం సందర్భంగా గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో అద్దాల



మందిరం వద్ద మహాశివునికి రామకోటి రామరాజు దంపతులు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భజనలతో భగవంతుణ్ణి వేడుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు మాట్లాడుతూ కార్తీక మాసానికి సమానమైన మాసం మరొకటి లేదన్నారు. ప్రతిరోజు ఓ పర్వదినమే. శివాలయాల్లో, వైష్ణవ దేవాలయాల్లో సంధ్యా సమయాల్లో దీపం పెట్టి పూజిస్తే సకల శుభాలు కలుగుతాయన్నారు. రామకోటి సంస్థ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు ప్రతి నిత్యం కార్తీక అభిషేకాలు జరుగుతాయన్నారు.

## సిసిఐ కేంద్రాల్లో పత్తిని విక్రయించండి

– గజ్వేల్ మార్కెట్ చైర్మన్ నరేందర్ రెడ్డి

జగదేవపూర్, నవంబర్04(ప్రజాజ్యోతి)
ప్రభుత్వం ద్వారా కొనుగోళ్ళు జరిపే (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకొని, సంపూర్ణ మద్దతు ధరను పొందాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జగదేవపూర్ మండల కేంద్రంలోని గొల్లపల్లి రోడ్డు లో గల శ్రీనివాస కాటన్



ఇండస్ట్రీ లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని గజ్వేల్ మార్కెట్ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం రైతుల నుంచి పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు దళారులకు పత్తిని విక్రయించకుండా సిసిఐ కొనుగోలు కేంద్రాల్లోని పత్తిని విక్రయించాలని సూచించారు. దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని చెప్పారు. తేమశాతం లేకుండా రైతులు పత్తిని తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ హరినాథ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మహేష్ యాదవ్, కరుణాకర్, రాము, రమేష్, మైసయ్య, మహేందర్ రెడ్డి, ఏఓ వసంతరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమత్తు పనులను వెంటనే పూర్తి చేయాలి

చేర్యాల ప్రజాజ్యోతి :
శభాష్ గూడెం నుండి సాల్వాపూర్ వరకు గత 4 నెలల కాలం నుండి రోడ్డు నిర్మాణ పనులను మధ్యంతరంగా నిలిపివేయడం వల్ల నిత్యం ప్రయాణికులు



ప్రమాదాల బారిన పడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఈ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని సిపిఎం మండల కమిటీ సభ్యుడు ఎన్ కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున శభాష్ గూడెం సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఈ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని ప్రమాదాలను నివారించాలని నిరసన కార్యక్రమాన్ని చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ కనకయ్య మాట్లాడుతూ వెంటనే ఈ రోడ్డు మరమతులను పూర్తి చేయాలని ఈ రోడ్డు వెంట వెళుతున్న ప్రయాణికులు ప్రమాదాల బారినపడి నష్టపోతున్నారని వెంటనే ఈ రోడ్డు మరమ్మతులను పూర్తి చేసి ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు ఈ రోడ్డు మరవతల పై వెంటనే దృష్టి పెట్టి పూర్తిచేయాలని లేని పక్షంలో శభాష్ గూడెం, సాల్వాపూర్ గ్రామాల ప్రజలను ఏకం చేసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి ధన్ల రమేష్, దాసరి కనకయ్య, గంధాల బాలు,బొడ్డు ప్రకాశం, బండ కింది సంపత్, ధన్ల కొమురయ్య ,నాగపూర్ కిరణ్, గొలుసుల సురేష్, బొడ్డు నాగేష్, పుల్లంపల్లి మహేష్, మేరమైన రాజు, బోదాసు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతులు సిసిఐ కొనుగోలు ద్వారా అమ్ముకోవాలి

దళారుల అమ్మి రైతులు మోసపోవద్దు

తేమ లేని పత్తి తెచ్చి అధిక ధర పొందగలరు

నారాయణఖేడ్ శాసనసభ్యుడు సంజీవరెడ్డి

నారాయణఖేడ్, నవంబర్ 4 ప్రజా జ్యోతి:
రైతులు ఎవరు కూడా దళారులకు పత్తి అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం



ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు ద్వారానే అమ్ముకోని అధిక ధర పొందగలరు అని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. నాగలిగిద్ద మండల పరిధిలోని పూసల్ పాడ్ గ్రామ చౌరస్తా దగ్గర ఉన్న విజయ పత్తి మిల్లులో సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం శాసనసభ్యులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల పత్తి రైతు నష్టపోయారని అని అన్నారు. ఆరబెట్టిన పత్తి మాత్రమే కొనుగోలు కేంద్రం ద్వారా అమ్ముకోవాలని, దళాలకు ఇచ్చి ఎవరు మోసపోవద్దని తెలిపారు. క్వింటాల్ పత్తి రూ. 7521 ధర ఉందని ప్రతి ఒక్క రైతు ఆరబెట్టిన పత్తి తెచ్చి అధిక ధర



పొందగలరని తెలియజేస్తున్నాను అని అన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని అమ్ముకున్న డబ్బులు వెంటనే మీకు అకౌంట్లో వేసే విధంగా తాను చూస్తానని అన్నారు. మీకు ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకోరావాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండె రావు పాటిల్,అనిల్ పాటిల్,సంజీవ్ పాటిల్,తాజా మాజీ సర్పంచ్లు, విష్ణువర్ధన్ రెడ్డి, విజయ్ కుమార్ సచిన్ పాటిల్, సంతోష్ కుమార్, డి హనుమంతు, రైతులు,తదితర నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేదల కోసమే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్

నారాయణఖేడ్, నవంబర్ 4 ప్రజా జ్యోతి:
నిరుపేదల కోసమే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ప్రతి ఒక్కరు అర్హులు సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి అన్నారు. మున్సిపల్ పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు



కార్యాలయంలో సోమవారం కంగ్టి మండలనికి చెందిన మొత్తం లబ్ధిదారులు 14 మరియు మానూర్ మండలానికి మొత్తం లబ్ధిదారులు11 మరియు నగాల్ గిద్ద మండలానికి చెందిన మొత్తంలో లబ్ధిదారులు 54 మరియుమండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి %ద% షాదీ ముబారక్ మొత్తం 79 చెక్కులను మరియు %జవీ=ఖీ% మొత్తం 16 చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన శాసనసభ్యులు సంజీవరెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు పార్టీలకతీతంగా ప్రతి పేదవానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని అందిస్తామన్నారు, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 2 సంవత్సరాల నుండి 3 సంవత్సరాల వరకు కళ్యాణ లక్ష్మి చెక్కులు మరియు షాది ముబారక్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ అని తెలిస్తే చాలు వారికి చెక్కులను ఇవ్వకుండా వారికి ఇబ్బందుల కలిగించేవారు,గత బిఆర్ఎస్ నాయకుల లాగా వ్యవహరించకుండా అలా కాకుండా మ ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుండి వివాహం జరిగిన 5 నెలలు లేదా 6 నెలల లోపు కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు చేసే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుంది అని అన్నారు. ప్రతి ఒక్కరికి మా ఈ ప్రజా ప్రభుత్వంలో పార్టీతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి ప్రతి పథకం అందే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుంది అని అన్నారు.
ఈ కార్యక్రమంలో బొజీ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, రమేష్ చౌహాన్,వినోద్ పాటిల్,గుండె రావు పాటిల్, ప్రభాకర్ రెడ్డి,ఆనీల్ పాటిల్ తాజా మాజీ సర్పంచ్లు,అంజి రెడ్డి, దొండే రావు పాటిల్, పండరి నాథ్ మాజీ ఎంపీటీసీ లు,యాదవ్ రెడ్డి,జ్ఞానేశ్వర్ పాటిల్, పల్లవి పరశు రాం,మోహన్ రెడ్డి, విష్ణువర్దన్ రెడ్డి,కే.అఖిలేష్ రెడ్డి,ఆకాశ్ రావు పాటిల్, కురుమ రాజు, సంతోష్ కుమార్, బి.హనుమంతు, కూర్తే శ్రీనివాస్ రెడ్డి, దేవదాస్ %ంఎ% సెల్ నాయకులు,తదితర మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# షిఫ్టింగ్ పద్ధతుల్లో మాకొద్దు కళాశాల చదువులు

–కౌడిపల్లిలో రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహతో మొరపెట్టుకున్న కళాశాల విద్యార్థులు

కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 4
షిఫ్టింగ్ పద్ధతుల్లో కళాశాల చదువులు మాకొద్దు అంటూ కౌడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు రోడ్డెక్కి నిరసన తెలిపారు. నర్సాపూర్ నుంచి మెదక్ వైపు వెళ్తున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కాన్వాయ్ కౌడిపల్లికి వచ్చేసరికి వందలాది మంది విద్యార్థులు నేషనల్ హైవే పైకి వచ్చి మంత్రికి వినబడేలా నినాదాలు చేశారు. దీంతో కాన్వాయ్ ని ఆపి కారు దిగి మంత్రి విద్యార్థుల వద్దకే వెళ్లారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కౌడిపల్లి కి డిగ్రీ కళాశాల మంజూరైన విషయం మంచిదే సార్... కాగా మా జూనియర్ కళాశాలలోనే ప్రస్తుతానికి 343 మంది విద్యార్థులు ఇప్పటికే తరగతి గదుల కొరతతో ఇబ్బందులు పడుతూ చదువుకుంటున్నాం. మళ్లీ డిగ్రీ కళాశాలను సైతం మా కళాశాలలో నడిపిస్తారంటా... డిగ్రీ కళాశాల నడిపిస్తే షిఫ్టింగ్ పద్ధతుల్లో నడిపించాల్సి వస్తుంది. షిఫ్టింగ్ పద్ధతుల్లో కళాశాలలు నిర్వహిస్తే అటు డిగ్రీ ఏమో కానీ ఇటు మా చదువులకు మాత్రం ఆటంకం జరుగుతుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కావున దయచేసి డిగ్రీ కళాశాలను వేరొక చోటకు మార్చాలంటూ మంత్రికి విద్యార్థులు మొరపెట్టుకుని మెమొరాండాలని అందజేశారు. డిగ్రీ కళాశాల నిర్వహించేందుకు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సార్ బిల్డింగ్ ఉచితంగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ మమ్మల్ని ఇబ్బందికి గురి చేయడం ఏమిటని విద్యార్థులు ప్రశ్నించారు. మమ్మల్ని ఇబ్బంది పెట్టడంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దామోదర్ సార్ పాత్ర ఉందని విద్యార్థులు మంత్రితో మొరపెట్టుకున్నారు. విద్యార్థులతో ముచ్చటించిన మంత్రి ఆందోళన చెందాల్సిన పనిలేదని మీ కళాశాల భవనంలోనే జూనియర్ కళాశాల



విద్యార్థులు మాత్రమే చదువుకుంటారని.... అనవసరంగా ఆందోళన చెందాల్సిన పనిలేదని వారికి సర్దుజెప్పారు. దీంతో విద్యార్థులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటసుబ్బయ్య, కళాశాల సిబ్బంది సురేందర్ రెడ్డి, దుర్గయ్య లతోపాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

కొనుగోలు జాప్యం రైతులకు శాపం

వెంటనే కొనుగోలు ప్రారంభించాలి.. రైతులకు టార్పాలిన్ లు అందజేయాలి

మెదక్ ఎంపీ రఘునందన్ రావు , ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి

కౌడిపల్లి, ప్రజా జ్యోతి, నవంబర్ 4:
ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యాలు బాగుపడినట్టు చరిత్రలో లేదని ప్రభుత్వం అధికారంలోకొస్తే రైతులను ఆదుకుంటామని నమ్మబలికి



అధికారంలోకి వచ్చాక రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఎద్దేవా చేశారు సోమవారం మండల పరిధి మహమ్మద్ నగర్ గేటు వద్ద నూతనంగా నిర్మించిన వ్యవసాయ సహకార సంఘం భవన ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై భవనాన్ని ప్రారంభించారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని అధికారులకు రాకముందు అన్ని విధాలు ఆదుకుంటామని నమ్మబలికి అధికారంలోకి వచ్చాక రైతన్నలను నడిరోడ్డుపై ఈడిచ్చిందని మండిపడ్డారు ధాన్యానికి బోనస్ 500 రూపాయలు ఇస్తామని చెప్పి ఇప్పుడు కేవలం సందరకానికి కొలతలు వేసి బోనస్ ఇస్తామనడం విడ్డూరమన్నారు కొనుగోలు సెంటర్ల వద్ద ధాన్యం వర్షంలో నానుతూ ఎండలో ఎండుతూ ధాన్యం పోక రైతులు పడిగాపులు కాస్తున్నారని కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు టార్పాలిన్ అందజేయడం లేదని వెంటనే ప్రభుత్వం స్పందించి త్వరితగతిన ధాన్యం తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎలాంటి శత్రువులు లేకుండా మద్దతు ధర తోపాటు బోనస్ కూడా ఇవ్వాలన్నారు రెండు లక్షల రుణమాఫీ ఇంకా 60 శాతం మంది రైతులు మిగిలి ఉన్నారని వారికి కూడా రుణమాఫీ పూర్తి చేసి ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ప్రజల పక్షాన ప్రజాక్షేత్రంలో పోరాడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సంతోష్ కుమార్ రెడ్డి ,మాజీ సిడిసి చైర్మన్ చిలుముల దుర్గారెడ్డి మాజీ ఎంపీపీ రాజు నాయక్ వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా ‌్ట కార్యవర్గ సభ్యులు రఘువీరా రెడ్డి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సారా రామా గౌడ్ బిజెపి పార్టీ అధ్యక్షుడు కాజీపేట రాకేష్ , బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కాజీపేట రాజేందర్ మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గుంజర ప్రవీణ్ కుమార్, నాయకులు మహిపాల్ రెడ్డి ఎల్లం, మాణిక్య రెడ్డి, శ్యాంసుందర్రావు, నాయికోటి లింగం యువ నాయకులు పూల నవీన్ కుమార్ బెస్త అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి

చేర్యాల సీఐ శ్రీను సూచన

చేర్యాల, ప్రజాజ్యోతి:
పట్టణం లోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్



టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు చేర్యాల సీఐ ఎల్. శ్రీను, హుస్నాబాద్ షీటీమ్ బృందం ఈ సందర్భంగా చేర్యాల సీఐ ఎల్. శ్రీను మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్ లో భాగంగా కార్యక్రమం జరుగుతుందన్నారు.అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు తెలిసి తెలియని వయసులో ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పెద్దలను గురువులను గౌరవించాలని సూచించారు. ఇష్టపడి చదివే వారు తప్పకుండా ప్రయోజకులు అవుతారని జీవితంలో మంచిగా స్థిరపడతారని తెలిపారు. తాత్కాలిక ఆనందం గురించి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. క్లాస్ రూమ్ లలో అందరితో కలిసి ఉండాలని ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధిత క్లాస్ టీచర్ లేదా హెడ్మాస్టర్ కు తెలియపరచాలి. లేకపోతే పోలీసులకు కానీ షీ టీమ్స్ ను కానీ సంప్రదించాలని సూచించారు.
మహిళల రక్షణ గురించి ప్రతి కళాశాల స్కూళ్లలో షీ టీమ్ ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మహిళలకు ఎవరికైనా ఏదైనా ఇబ్బంది ఈ బాక్స్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారుఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, అధ్యాపకులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్.తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**అధికారం రాగానే ఇచ్చిన మాట మర్చిపోయిన రేవంత్ రెడ్డి**

**బీఆర్ ఎస్ నాయకులు**

చిన్నకోదూర్, నవంబర్ 4 (ప్రజాజ్యోతి): సిద్దిపేట జిల్లా చిన్నకోదూరు మండల కేంద్రంలో సోమవారం గురించి మీడియా సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి మాజీ సర్పంచులకు ఇచ్చిన మాటను మర్చిపోన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లును ఇవ్వకుండా జాప్యం చేయడమే కాకుండా అడుగుదామని వస్తే అక్రమంగా అరెస్టు



చేయించడం సరికాదు అన్నారు. ఎన్నికల ముందు ప్రగల్బాలు పలికిన రేవంత్ రెడ్డి శుద్ధిని శుద్ధ పూసని అన్నట్లుగా వ్యవహరిస్తున్నాడని. సర్పంచ్ ల కాలంలో లక్షల రూపాయలు అప్పులు తీసుకొచ్చి గ్రామాలలో అభివృద్ధి పనులు చేస్తే ఇంతవరకు కూడా. పెండింగ్ బిల్లులను విడుదల చేయకపోవడం సరైనది కాదని మిత్తికి మిత్తి కట్టాల్సిన పరిస్థితి సర్పంచులకు దాపరించిందని విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసిగోడు విన్నవించుకుందామంటే పోలీసుల చేత ఎక్కడికక్కడ అరెస్టు చేయడం సరైనది కాదని. పెండింగ్లో ఉన్న డబ్బులను వెంటనే విడుదల చేయాలని లేకుంటే ప్రభుత్వానికి మనుగడ ఉండదని హెచ్చరించారు. కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

చేర్యాల ప్రజాజ్యోతి: చర్యల పట్టణ కేంద్రంలో సోమవారం సిసిఐ పత్తి కొనుగోల్లు ప్రారంభించారు.డి డి ఎమ్ ప్రసాద్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా కొనుగోళ్ళు జరిపే (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకొని, సంపూర్ణ మద్దతు



ధరను పొందాలని తెలిపారు.సోమవారం నుండి సీసీఐ ద్వారా పత్తి కొనుగోళ్లు వాసవి కాటన్ ఇండస్ట్రీస్ లో ప్రారంభం అయ్యాయి. 8 నుండి 12% తేమ ఉన్న పత్తికి క్వింటాల్ కి రూపాయలు 7521 నుండి 7220 వరకు మద్దతు ధర ఉంటుందని, రైతులు తమ ఆధార్, బ్యాంక్ అకౌంట్, ఆధార్ తో అనుసంధానం ఉన్న మొబైల్ నెంబర్ ను పత్తి విక్రయ కేంద్రాలను తీసుకురావాలని సూచించారు. సీసీఐ అధికారి అమిత్ మాట్లాడుతూ పత్తి తేమ శాతం 12% మించకుండా తెచ్చుకోవాలని సూచించారు.తేమశాతం 12% దాటితే పత్తిని కేంద్రాల్లో కొనుగోలు చేయబడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి పరమేశ్వర్,మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత, వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి,చేర్యాల మున్సిపాలిటీ చైర్మన్ అంకుగారి స్వరూపరాణి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మార్కెట్ సిబ్బంది,సీసీఐ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## గృహప్రవేశానికి హాజరైన మేకల కనకయ్య

జగదేవపూర్, నవంబర్04(ప్రజాజ్యోతి):
జగదేవపూర్ మండలం మునిగడప గ్రామానికి చెందిన శ్రీశైలం నూతన గృహప్రవేశం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఇల్లు లగ్నం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు, టిఆర్ఎస్ బీసీ సెల్ మర్కూక్ మండల అధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు రాగుల రాజు, మర్కూక్ మాజీ సర్పంచ్ భాస్కర్ గృహప్రవేశానికి హాజరయ్యారు. శ్రీశైలం అతిధులుగా హాజరైన వారికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం అమ్మవారి ప్రసాదం అందించారు.



## సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవు

### –పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈఓ

తాండూర్, నవంబర్ 4(ప్రజాజ్యోతి):

తాండూరు మండలం గుండ్లమడుగు తాండ,మైసమ్మ తండా, ఉద్దండపూర్, జినుగూర్తి తాండ,





జినుగూర్తి, కోట బాస్పల్లి పాఠశాలలను మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించి ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మధ్యాహ్నం భోజనములో విద్యార్థులకు పౌష్టిక ఆహారము అందించడంతోపాటు విద్యా ప్రమాణాలలో మార్పులు తీసుకురావాలి సూచించారు. అదేవిదంగా విద్యార్థులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పాఠ్య ప్రణాళిక ప్రకారం బోధించాలని సూచించారు. విద్యాశాఖ సూచనలను అనుసరించి దినచర్య ప్రారంభించాలన్నారు. అదేవిధంగా రోజువారి ప్రణాళిక ప్రకారం ప్రతి ఉపాధ్యాయుడు కూడా సమయపాలన పాటించాలని ఆదేశించారు.

## ఎమ్మెల్యేను కలిసిన విద్యుత్ శాఖ అధికారులు

తాండూర్ నవంబర్ 4 ప్రజా జ్యోతి :

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వికారాబాద్ జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ లీలావతి సోమవారం



రోజు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి పూల మొక్క అందజేసిన అధికారులతో విద్యుత్ సమస్యలపై చర్చించారు. గ్రామాలలో విద్యుత్ సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఎమ్మెల్యేను కలిసిన వరిలో తాండూరు డిఈ బాను ప్రసాద్, పట్టణ ఏఈ రఘువీర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మాజీ సర్పంచులు, ఉపసర్పంచులను అరెస్ట్ చేసిన పోలీసులు

తాండూర్ నవంబర్ 4 ప్రజాజ్యోతి :

గతంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించడంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేస్తుందని సెక్రెటేరియట్ ముట్టడి కార్యక్రమానికి మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్ చేపట్టిన నిరసన ధర్నాకు వెళ్లకుండా కరన్ కోట్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.



ఈ సందర్భంగా పలువురు సర్పంచులు మాట్లాడుతూ సర్పంచ్ పదవులలో కొనసాగుతున్న సమయంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు సకాలంలో చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేస్తుందని విమర్శించారు. ఎంతోమంది సర్పంచులు అప్పులు చేసి వడ్డీలు కట్టలేని పరిస్థితిలో ఆస్తులను అమ్ముకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నయని చెప్పారు. ప్రభుత్వం స్పందించి మాజీ సర్పంచుల బిల్లులను వెంటనే చెల్లించే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసిన వారిలో అమృత్ రెడ్డి, రాజప్ప గౌడ్,నరేందర్ రెడ్డి, కరన్ కోట్ ఉపసర్పంచ్ హేమంత్ కుమార్, తదితరులు ఉన్నారు.

## కులగణన కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### ఎంపీడీవో విజయలక్ష్మి

మోమిన్ పెట్ నవంబర్ 4 (ప్రజా జ్యోతి)

ప్రభుత్వ ఆదేశాల మేరకు కులగణన కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు సోమవారం మోమిన్పేట్ మండల పరిషత్ కార్యాలయంలో కూడా ఘనంగా సర్వే ను పకడ్బందీగా నిర్వహించడానికి సమావేశం నిర్వహించారు గ్రామాలలో కుటుంబ సర్వేన






నిర్వహించేటప్పుడు ప్రభుత్వ సూచన మేరకు 54 ప్రశ్నలను అడిగి పకడ్బందీగా ఏ తప్పు లేకుండా నిర్వహించాలని సంబంధిత ఉపాధ్యాయులకు అంగన్వాడీ టీచర్స్ కు సంబంధిత అధికారులకు సూచించారు గ్రామాలలో వెళ్లేటప్పుడు గ్రూపు వైస్ గా వెళ్లి ప్రతిరోజు ఏడు ఇండ్లను సర్వే నిర్వహించాలని ఆమె అన్నారు ఎలాంటి అవకాశం జరగకుండా చూసుకోవాలని సరియైన కుటుంబ సభ్యులతో కలిసి పూర్తి వివరాలు తీసుకొని తమకు ఇచ్చినటువంటి పారాన్ని పూర్తి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ యాదగిరి ఏఈఓ జయశంకర్ అంగన్వాడి సూపర్వైజర్ ఎం మంజుల తదితరులు పాల్గొన్నారు

## కుటుంబ సమగ్ర సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

### –ఈ నెల 6 నుండి 18 వరకు ఇంటింటి సర్వే పూర్తి చేయాలి
### –ప్రభుత్వ ఉపాధ్యాయులకు కుటుంబ సర్వే పై ప్రత్యేక శిక్షణ
### –నమూనా ఫారాలు ఇవ్వకుండానే శిక్షణ తరగతుల
### –మండల ప్రత్యేక అధికారితో వాగ్వాదానికి దిగిన ఉపాధ్యాయులు
### –సకాలంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తాం
### –మండల ప్రత్యేక అధికారి ఎంఏ సత్తార్, ఎంపీడీవో విశ్వప్రసాద్

తాండూర్ నవంబర్ 4 ప్రజా జ్యోతి :

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టనున్న కుటుంబ సమగ్ర సర్వేను పారదర్శకంగా నిర్వహించెందుకు ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు కీలక పాత్ర పోషించాలని



తాండూర్ మండల ప్రత్యేక అధికారి ఎంఏ సత్తార్, ఎంపీడీవో విశ్వప్రసాద్ సూచించారు. సోమవారం నిర్వహించిన కుటుంబ సమగ్ర సర్వే పై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు . ఇట్టి శిక్షణకు సంబంధించిన అంశాలను ప్రొజెక్టర్ ద్వారా ఉపాధ్యాయులకు వివరించారు. శిక్షణ తరగతులు నిర్వహించే క్రమంలో పలు అంశాలపై ఉపాధ్యాయులు అధికారులను నిలదీశారు. కుటుంబ సమగ్ర సర్వే శిక్షణ తరగతులకు హాజరైన ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శులకు నమూనా ఫారాలు ఇవ్వకుండానే శిక్షణ ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. సర్వే అంశాలు నమున ఫారాలలో చూస్తేనే ఏది రాయాలో ఏది అడగాలో కూడా తెలుస్తుందని గుర్తు చేశారు. అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉంటేనే శిక్షణ తరగతులు పూర్తి చేయాలని అధికారులపై పలువురు ఉపాధ్యాయులు మండిపడ్డారు. దీంతో అక్కడే ఉన్న మండల విద్యాధికారి తో పాటు పలువురు సీనియర్



ఉపాధ్యాయులు జోక్యం చేసుకోవడంతో కాస్త సద్దుమణిగింది. తదుపరి కొనసాగి తదుపరి కొనసాగిన శిక్షణ తరగతులలో వారు మాట్లాడుతూ ఈనెల 6 నుండి 18 వరకు సమగ్ర కుటుంబ సర్వేను పారదర్శకంగా పూర్తి చేయాలని కోరారు. తదుపరి కుటుంబ సర్వే పూర్తి చేసిన అనంతరం ఆ ఇంటి తలుపులకు ప్రభుత్వం ద్వారా అందించిన స్టిక్కర్ను అతికించాలని సూచించారు. ఈ శిక్షణ తరగతులలో ఉపాధ్యాయులు నాగప్ప, కిష్టప్ప, జైపాల్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు లాలప్ప, ఇస్మాయిల్, పలువురు ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### –డీసీఎంఎస్ ప్రాంగణంలో వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు
### –వరి కోతలకు ముందుగానే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం
### – తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూర్ నవంబర్ 4 ప్రజా జ్యోతి:–

ప్రజల పక్షాన నిలబడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వరి ధాన్యం కోతలకు ముందుగానే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. సోమవారం రోజు తాండూరు పట్టణంలోని డిసిఎంఎస్ ప్రాంగణంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యంమని పేర్కొన్నారు. కాంగ్రెస్ సర్కారు రైతులకు ఇచ్చిన మాట ప్రకారమే రెండు లక్షల రైతు రుణాలు మాపి చేయడంతో పాటు కొనుగోలు కోసం కావలసినన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చెప్పారు . వరి ధాన్యం పండించిన రైతులకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలకు రూ.2060 రూపాయలు కాగా , బీ గ్రేడ్ కు రూ.2040 రూపాయల చొప్పున మద్దతు ధర అందిస్తుందన్నారు. రైతుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. దళారుల వద్ద మోస పోకుండా ఉండేందుకు రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దనే విక్రయించాలని సూచించారు , ఈ కార్యక్రమంలో తాండూర్



వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ళ బాల్ రెడ్డి,డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, నాయకులు, డీసీఎంఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హాజిపల్లి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

### హాజిపల్లి నుండి షాద్ నగర్ వరకు బీటి రోడ్డు సౌకర్యం కల్పిస్తాం
### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
### "టీ వరల్డ్" ను ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్

నందిగామ, నవంబర్ 04(ప్రజాజ్యోతి):

షాద్ నగర్ పట్టణ కేంద్రానికి అత్యంత చేరువలో ఉన్న హాజీపల్లి గ్రామానికి బీటీ రోడ్ సౌకర్యాన్ని జనవరి వరకు కల్పిస్తామని



షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. సోమవారం హాజీ పల్లి గ్రామ శివారులో టీ వరల్డ్ ను ఎమ్మెల్యే శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా టీ వరల్డ్ యజమాని వెంకటేష్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే శంకర్ కు స్థానిక కాంగ్రెస్ నేత మాజీ ఉపసర్పంచ్ సింగారం సుదర్శన్ ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ సింగారం సుదర్శన్ గ్రామ రోడ్డు సమస్యపై ఎమ్మెల్యేతో మాట్లాడగా ఆయన స్పందిస్తూ జనవరి వరకు పనులు ప్రారంభమవుతాయని సూచనప్రాయంగా ఎమ్మెల్యే



తెలిపారు. టీ వరల్డ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మధురపురం మాజీ ఎంపిటిసి భార్గవ్ కుమార్ రెడ్డి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సింగారం సుదర్శన్, యువ నాయకులు లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం టి వరల్డ్ ముందర ఉన్న పాన్ షాప్ ను మాజీ ఎంపీటీసీ భార్గవ కుమార్ రెడ్డి ప్రారంభించారు.

## సెన్సార్ లో అవగాహన ఏర్పరచుకోవాలి

### –గీతం యూనివర్సిటీ నిర్వహించిన సదస్సులో డాక్టర్ ఏజీ కృష్ణకాంత్

పటాన్ చెరు/నవంబర్04(ప్రజాజ్యోతి):

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో సెన్సార్ పోషించే కీలక పాత్రపై





విద్యార్థులు అవగాహన ఏర్పరచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఏఎంఎస్ సెమీ కండక్టర్ అనలాగ్ మిక్స్–డ్–సిగ్నల్ పరిశోధన–అభివృద్ధి డైరెక్టర్ డాక్టర్ ఏజీ కృష్ణకాంత్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'ఇంటిగ్రేటెడ్ సీఎంవోస్, సెన్సార్ ఇంటర్–ఫేస్ సర్క్యూట్ ల అనే అంశంపై సోమవారం ఆయన పాల్గొని ఉపన్యాసం చేశారు. ఖచ్చితమైన సెన్సార్ ఇంటర్–ఫేస్–ల కోసం డిజైన్ ట్రేడ్–ఆఫ్లు, సమర్థవంతమైన సెన్సార్ సర్క్యూట్–లను రూపొందించడానికి లోతైన పరిశోధనలు అవసరమని డాక్టర్ కృష్ణకాంత్ తెలిపారు పారిశ్రామిక విప్లవం 4.0లో సెన్సార్లు కీలక భూమిక పోషిస్తున్నాయని, కృత్రిమ మేథ, మెషిన్ లెర్నింగ్ రంగం ఈ సెన్సార్ల ద్వారా రూపొందించిన డేటాపై ప్రాథమికంగా ఆధారపడుతుందని ఆయన అన్నారు. అనలాగ్ సిగ్నల్స్ ద్వారా ఎదురయ్యే సవాళ్లను పరిష్కరిస్తూ, ఈ సిగ్నల్–లను, వాటి సమగ్రతను కాపాడుకోవడానికి వెంటనే డిజిటల్ ఫార్మాట్–లలోకి మార్చడం అత్యావశ్యకమని తెలిపారు ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ ఏదీ సంపూర్ణంగా ఉండదని, వాటి వైవిధ్యాలపై లోతైన అవగాహన కల్పించారు. వివిధ నెట్–వర్క్ ప్రక్రియలలో సర్క్యూట్ పటిష్టతను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈసీఈ అధ్యాపకుడు డాక్టర్ ఎం.ప్రశాంతరెడ్డి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల తాజా మాజీ సర్పంచ్ ల ముందస్తు అరెస్టు

సంగారెడ్డి నవంబర్ 4 (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్రంలో సర్పంచులకు పెండింగ్ బిల్లులను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని నిరసనగా సోమవారం హైదరాబాదులో సర్పంచుల నిరసన, ధర్నాకు రాష్ట్రం యొక్క తాజా మాజీ సర్పంచ్




సంఘం పిలుపుమేరకు రాయికోడ్ మండల తాజా మాజీ సర్పంచ్ లు వెళుతుండగా స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసులు అరెస్టు చేసి నిర్బంధించారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ లు ప్రవీణ్ కుమార్, హనుమంతు, కిష్టారెడ్డి, శంకర్ తదితరులు ఉన్నారు.

## కుటుంబ కలహాలతో ఇంటి నుండి వెళ్లిపోయిన భర్త

అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 4 ( ప్రజాజ్యోతి ) :

భార్యాభర్తల మధ్య తలెత్తిన గొడవల కారణంగా భర్త ఇంటి నుండి



వెళ్లిపోయిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నిరుడు నరేందర్,ఉష ప్రేమ వివాహం చేసుకొని హయత్ నగర్ డివిజన్ శుభోదయ కాలనీ రోడ్ నెంబర్ 2 లో నివాసం ఉంటున్నారు.ఈ క్రమంలో గత నెల 20న నరేందర్ ఉషా మధ్య గొడవ తలెత్తడంతో నరేందర్ తన భార్యపై అలిగి ఇంటి నుండి వెళ్లిపోయాడు. మరుసటి రోజు భార్య ఉష కాల్ చేసి ఎక్కడ ఉన్నావు అంటూ అడుగగా తాను ఉద్యోగం పనిమీద బయటకి వెళ్తున్నాను అంటూ సమాధానం చెప్పి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. బంధువులు స్నేహితులు పరిచయస్తుల వద్ద వెతికిన ఫలితం లేకపోవడంతో హయత్ నగర్ పోలీసులను ఆశ్రయించడం జరిగింది.భార్య ఉష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ పర్యవేక్షణలో దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.

## అసత్య పక్షపాత కథనాలను ప్రచురించిన నమస్తే తెలంగాణ పై సివిల్ క్రిమినల్ చర్యలు

### ఎల్బీనగర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ప్రవీణ్ కుమార్

అబ్దుల్లాపూర్మెట్ నవంబర్ 4 ( ప్రజాజ్యోతి )

సమాజంలో శాంతి భద్రతలే ధ్యేయంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసు శాఖను లక్ష్యంగా చేసుకొని పోలీసుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా నమస్తే తెలంగాణ దినపత్రికలో ఈ నెల 3 న "పోలీసులా కీలు బొమ్మలా" అనే శీర్షికన అసత్య ప్రేరేపిత పక్షపాత కథనాలను ప్రచురించిన సదరు దినపత్రికపై సివిల్ క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఎల్బీనగర్ జోన్ డిసిపి ప్రవీణ్ కుమార్ తెలిపారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను ఆయన వెల్లడిస్తూ గత నెల 31న బాలాపూర్ తాసిల్దార్ ఇందిరాదేవి ఫిర్యాదు మేరకు ప్రవీణ్ రెడ్డి అనే వ్యక్తి మీద అదే రోజు ఎఫ్ఐఆర్ నమోదు చేయడంజరిగిందని, తాసిల్దార్ ఇచ్చిన ఫిర్యాదులో బాలాపూర్ మండలం నాదర్గుల్ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 92 అసైన్డ్ భూమిని ప్రవీణ్ రెడ్డి అనే వ్యక్తి డెవలప్మెంట్ చేస్తానని రైతుల నుండి అట్టి అసైన్డ్ భూమిని అగ్రిమెంట్ చేసుకున్నాడని ఒక వార్త కథనం వచ్చిందని,రెవిన్యూ డిపార్ట్మెంట్ పేరును అప్రతిష్ట పాలు చేస్తున్నాడని ఈ విషయంపై తగు చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. బాలాపూర్ తాసిల్దార్ ఫిర్యాదు మేరకు మీర్పేట్ ఇన్స్పెక్టర్ తగు విచారణ నిమిత్తం ప్రవీణ్ రెడ్డి అని వ్యక్తిని పోలీస్ స్టేషన్కు పిలిపించి విచారించి అందుకు సంబంధించిన తగు పత్రాలను సమర్పించవలసిందిగా అతనికి తెలియజేయడం జరిగిందన్నారు. సర్వేనెంబర్ కు సంబంధించిన భూమి రికార్డుల కోసం తాసిల్దార్ ఒక లెటర్ పంపించడం జరిగిందని, నమస్తే తెలంగాణ దినపత్రికలో పేర్కొన్నట్లు ప్రవీణ్ రెడ్డి పేరును ఎఫ్ఐఆర్ లో నిందితుడి కాలంలో చేర్చలేదు అని, గుర్తుతెలియని వ్యక్తి అని పేర్కొన్నారు అంటూ ప్రచురించారన్నారు. వాస్తవానికి తమకు ఫిర్యాదు అందిన రోజే ఎఫ్ఐఆర్ నమోదు చేసి ప్రవీణ్ రెడ్డి అని వ్యక్తి పేరును ఎఫ్ఐఆర్లో నిందితుడి కాలంలో చేర్చడం జరిగిందని, ఈ కేసుకు సంబంధించి పూర్తి విచారణ కొనసాగుతుందని, ఈ అసైన్డ్ భూములకు సంబంధించి అసైన్డ్ భూమి పట్టాదారులు ఈ నెల1 న మీర్పేట పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీనికి సంబంధించిన విషయం ఏమనగా 1968 సంవత్సరంలో సర్వేనెంబర్ 92 లో గల దళితులు బలహీన వర్గాల నిరుపేదలైన సుమారు 200 మందికి భూమిని కేటాయించడం జరిగిందని, అట్టి భూమిని ప్రభుత్వం వారి తల్లిదండ్రుల పేరు మీద పట్టా ఇవ్వడం జరిగిందని, ఆ భూమిపై మా తల్లిదండ్రులు తర్వాత మేము వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నామని, హైదరాబాద్ సిటీ విషయంలో భాగంగా గత ప్రభుత్వం హయాంలో హెచ్ఎండిఏ డెవలప్మెంట్ చేస్తాము అని చెప్పడంతో చర్చలు జరిపి అంగీకరించడం జరిగిందని, అందులో భాగంగా ఎకరానికి 700 గజాల స్థలం ఇవ్వాలంటూ ప్రతిపాదించడం జరిగిందని,కొన్ని అనివార్య కారణాల వలన ఈ ప్రతిపాదన ముందుకు వెళ్లలేదన్నారు. అసైన్డ్ భూమిని ల్యాండ్ పూలింగ్ లో వారికి కొంత భూమిని కేటాయించమని అధికారులను పలుమార్లు కలిసి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.అంతేతప్ప వారి భూమిని ఎవరికి అమ్మడం గాని డెవలప్మెంట్ అగ్రిమెంట్కు గాని ఎవరికి ఇవ్వలేదు అని,తరతరాలుగా మా వంశపారంపర్యంగా వస్తున్న ఈ భూమి విషయంలో గత నెల 31న నమస్తే తెలంగాణ దినపత్రిక లో ప్రవీణ్ రెడ్డి అనే వ్యక్తికి అమ్ముకుంటున్నట్లుగా ఫేక్ ఫోర్జరీ డాక్యుమెంట్ ఉపయోగించి సత్యదూరమైన వార్త కథనాన్ని ప్రచురించి మాకు నష్టం కలిగించారని,మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి మీర్పేట్ ఇన్స్పెక్టర్ దర్యాప్తు చేపట్టారని, ఈ రెండు ఫిర్యాదుల ఆధారంగా బాలాపూర్ తాసిల్దార్ గుర్రం గూడా రైతులు ఇచ్చిన ఫిర్యాదులపై మీర్పేట్ పోలీస్ స్టేషన్ నందు కేసులు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందన్నారు.ప్రస్తుతం ఈ రెండు కేసులు విచారణలో ఉన్నాయని, ఫిర్యాదుల విచారణలో భాగంగా ఎలాంటి ఒత్తిళ్లకు తలొగక చట్టపరంగా వ్యవహరిస్తున్నమన్నారు. ఊహాజనిత కథనాలను ప్రచురించి ప్రజలను రైతులను భయాందోళనకు గురి చేయవద్దని డీసీపీ ప్రవీణ్ కుమార్ సూచించారు.

# ఆసుపత్రి ప్రచారానికి "ఆరోగ్య శ్రీ"

## - ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం
## - చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు




హుజురాబాద్, నవంబర్ 4, ప్రజా జ్యోతి : కవితకు కాదేది అనర్హం అన్న విధంగా ప్రచారానికి సైతం కాదేది అనర్హం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు కొంతమంది అక్రమార్కులు. డబ్బు సంపాదనే ధ్యేయంగా వారి ఇష్టం వచ్చిన విధంగా ప్రచారాలు చేస్తూ రోగులను ఆకర్షిస్తున్నారు కొంతమంది వైద్యులు. ఆ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు లేకున్నా ఉన్నాయంటూ పోచారం చేస్తున్నారు. కొంతమంది వైద్యులు మెడికల్ బిల్స్ లో తగ్గింపు ఇస్తామని ప్రచారాలు చేసుకుంటుంటే మరి కొంతమంది వైద్యులైతే ఏకంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "ఆరోగ్యశ్రీ"నే తన ఆసుపత్రి ప్రచారానికి వాడుకుంటున్నాడు. నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్యం అందాలనే లక్ష్యంతో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి రెండు లక్షల వరకు వైద్య సేవలను ప్రవేట్ ఆసుపత్రుల్లో సైతం అందించే విధంగా చర్యలు చేపట్టారు. అప్పటినుండి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆ పథకాన్ని అలాగే కొనసాగిస్తూ వచ్చింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని మరింత పరిమితిని పెంచి ఇస్తున్నారు. ఇదే అదునుగా భావించిన కొంతమంది అక్రమార్కులు ఆరోగ్యశ్రీ ఏర్పాటు చేసేందుకు ఏలాంటి అర్హతలు లేకపోయినప్పటికీ తమ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ ఉందంటూ ప్రచారం చేస్తూ రోగులను ఆకర్షిస్తున్నారు. ఆరోగ్యశ్రీ ఉందనుకొని తన వద్దకు వచ్చిన రోగులను హనుమకొండ, కరీంనగర్ వంటి పట్టణాల్లోని కార్పోరేట్ స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇదంతా బహిరంగంగానే



జరుగుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల పలువురు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.

- మా ఆస్పత్రిలో ఆరోగ్య శ్రీ ద్వారా ఆపరేషన్లు చేయబడును

ఆరోగ్యశ్రీ ఏర్పాటు చేసేందుకు ఎలాంటి అనుమతులు, సదుపాయాలు లేకుండానే తమ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సౌకర్యం ఉందంటూ పట్టణానికి చెందిన బాలాజీ ఆర్థో, జనరల్ ఆసుపత్రి వైద్యులు బోర్డ్ ను ఏర్పాటు చేశారు. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు పొందేందుకు ఆసుపత్రికి వెళ్లిన రోగులను వేరే ఆసుపత్రులకు రిఫర్ చేస్తూ ఓపి, ప్రథమ చికిత్సల పేరిట డబ్బులు దండుకుంటున్నారు. ఆస్పత్రి యాజమాన్యం బహిరంగంగానే ఆరోగ్యశ్రీ సౌకర్యం కలదని బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తుంది. మామూల్లో మత్తులో పడి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఇలాంటి ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు.

- ఆరోగ్యశ్రీ అనుమతి పొందాలంటే ఈ సదుపాయాలు ఉండాల్సిందే..

ఆరోగ్యశ్రీ అనుమతులు పొందాలంటే ఆసుపత్రులకు ఉండాల్సిన సదుపాయాలు ఇవే. 50 పడకల ఆసుపత్రి అయి ఉండాలి, ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు చేసే వైద్యులు కచ్చితంగా ఉండాలి. ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్, ఐసీయూ ఉండాలి. జనరల్ వార్డులో సైతం ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు పొందిన రోగులకు 8 బెడ్ లను ఏర్పాటు చేయాలి. ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ కౌంటర్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. ఆరోగ్యశ్రీ ద్వారా నియమించబడిన ఆరోగ్య మిత్రలు కచ్చితంగా ఉండాలి.

- హుజురాబాద్ లో ఏ ప్రైవేటు ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సౌకర్యం లేదు.

- డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ చందు

హుజురాబాద్ పట్టణంలో ఏ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ సదుపాయం లేదని తెలిపారు. ఎవరైనా ఆరోగ్య శ్రీ సదుపాయం ఉందని తప్పుడు ప్రచారాలు చేస్తే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆస్పత్రిని మూసివేయడంతో పాటు సదరు వైద్యులపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

## మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

చొప్పదండి, నవంబర్ 4 (ప్రజా జ్యోతి): చొప్పదండి పట్టణంలోని ఒక ప్రైవేటు పాఠశాలలో మత్తు పదార్థాల వినియోగ పరిణామాలపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ పద్మాకర్ రెడ్డి




మాట్లాడుతూ దేశాభివృద్ధిలో కీలకమైన యువత మాదకద్రవ్యాల బారిన పడటం బాధాకరమని అన్నారు. మత్తు పదార్థాలు వివిధ రూపాల్లో లభిస్తుండడంతో ధూమపానం మద్యపానం వంటివి క్రమంగా జీవితంలో భాగమైపోతున్నాయని పేర్కొన్నారు. మత్తు పదార్థాల ప్రభావంతో విచక్షణ మరిచి నేరాలకు పాల్పడుతున్నారని, విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దని సూచించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై లక్ష్మణ్, చైల్డ్ వెల్ఫేర్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సంపత్, కానిస్టేబుల్ స్వప్న, మిషన్ పరివర్తన కమ్యూనికేటర్ మాలతి, పాఠశాల ఇంచార్జ్ శంబయ్య, ప్రిన్సిపాల్ సాంబరాజు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో వాగొడ్డు రామన్నపల్లిలో సేవా కార్యక్రమాలు

ఇల్లందకుంట,నవంబర్4,ప్రజాజ్యోతి:

ఇల్లందకుంట మండలంలోని వాగొడ్డు రామన్నపల్లె గ్రామంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థలు కరీంనగర్ జిల్లా యువ విభాగం ఆధ్వర్యంలో నగర సంకీర్తన, వైద్యశిభిరం, గృహ భజనలు,బాలవికాస్ కార్యక్రమాలు నిర్వహించారు..



ఈ సందర్భంగా సత్యసాయి సేవ సంస్థల యువ విభాగం సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో వైద్య శిబిరం లో భాగంగా గ్రామ ప్రజలకు సుమారు 150 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులు అందజేశామన్నారు.. గ్రామంలో ప్రతి ఇంట భజన కార్యక్రమం ఎంతో భక్తిశ్రద్ధలతో 9 ఇండ్లలో భజన కార్యక్రమం నిర్వహించారు..గ్రామంలోని పిల్లలకు నీతి కథలు బోధించి ప్రోటీన్ పౌడర్ పంపిణీ చేశారు.. గ్రామంలోని దేవాలయంలో స్వచ్ఛత సేవా కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రం చేశామని తెలిపారు..ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు పి. లింగమూర్తి, జమ్మికుంట సమితి కన్వీనర్ డాక్టర్ సత్యం సావిత్రి,డాక్టర్ ముక్క శరత్, ,డాక్టర్ సాయి లక్ష్మి జిల్లా యువ సమన్వయకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రుక్మాపూర్ లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

చొప్పదండి, నవంబర్ 4 ( ప్రజా జ్యోతి): చొప్పదండి మండలం రుక్మాపూర్ లో సీసీఐ ఆధ్వర్యంలోని పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. చాకుంట గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రం తో పాటు వెదురుగట్ట గ్రామంలో డి సి ఎం ఎస్ ద్వారా కొత్తగా అనుమతులు పొంది రైతులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ రంగ సంస్థ అయినటువంటి సీసీఐకి నాణ్యమైన పత్తి తీసుకువచ్చి మొదటి రకం ధరను పొందాలన్నారు. అనుమతులు లేకుండా ప్రైవేటు వ్యక్తులు ఎవరైనా తక్కువ ధరలకు కొంటూ రైతులను మోసం చేయాలని చూస్తే మాత్రం చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వెదురుగట్ట గ్రామంలో తాటి చెట్టు పై నుండి పడి నడుం విరిగి మంచానికే పరిమితమైన గీత కార్మికుడు మడ్డి లచ్చయ్యను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. భూపాలపట్నం గ్రామానికి చెందిన ఎలగందుల సుకుమార్



చిన్న వయసులోనే అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. రాబోవు రోజుల్లో వీరి కుటుంబాలను ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా ఆదుకోవడానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందించిన శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఉమేష్ కుమార్

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: జాతీయ సాహస శిబిరం 2024 పదిరోజుల శిక్షణ కార్యక్రమాన్ని ధర్మశాల హిమాచల్ ప్రదేశ్ లో విజయవంతంగా ముగించుకొని వచ్చిన పదిమంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను వారితో పాటుగా ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్సంట్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కాంటిజెంట్ లీడర్ డాక్టర్ పడాల తిరుపతిని వైస్ ఛాన్సర్ అభినందిస్తూ, జాతీయ సాహస శిబిర శిక్షణ కార్యక్రమాలలో శాతవాహన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల యొక్క శిక్షణ,ప్రతిభా పాటవాలను తెలుసుకొని ప్రశంసించారు. వీరితోపాటు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వరప్రసాద్, ఎన్ఎస్ఎస్ సెల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈ మనోహర్ గారు



ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను కాంటినెంట్ లీడర్ డాక్టర్ పడాల తిరుపతిని అభినందిస్తూ చక్కటి సమన్వయంతో సాంస్కృతిక కార్యక్రమాలలో తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించి జాతీయస్థాయిలో శాతవాహన విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ప్రతిభను చాటినందుకు సగర్వంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ కంచు తిరుపతి, డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ స్వప్న, డాక్టర్ శ్రీనివాస్ యాదవ్, డాక్టర్ ఆడేపు శ్రీనివాస్, డాక్టర్ డాక్టర్ అర్జున్, డాక్టర్ వి రాజేశం, డాక్టర్ గోలి శ్రీనివాస్ తదితర ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

## డబ్బా గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజా జ్యోతి: జగిత్యాల్,నవంబర్ 4

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించరు రైతులకు ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తు దొడ్డు వడ్లకు మద్దతు ధర 2320 రూపాయలు ఇస్తున్నట్లు రైతులందరూ దళారుల చేతుల్లో మోసపోకుండా



ప్రభుత్వం నిర్వహించే ధాన్యం కొనుగోలు.కేంద్రాలలో అమ్ముకోవాలని,ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర పొందాలని రైతులకు రైతాంగానికి మేలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నదని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భూస రాజేశ్వర్ భూక్యా రాజేందర్ మరియు డబ్బా గ్రామ మాజీ సర్పంచులు కంఠం రమేష్ పుప్పాల నర్సయ్య లింగంపల్లి గంగాధర్ మరియు నాయకులు దేశెట్టి జీవన్ జానా శంకర్ ఎలుక అశోక్ కోటి దేవారెడ్డి బైన నడిపి మల్లయ్య పాడి ప్రొక్యూర్మెంట్ డీసీఎం ఎస్ వోల్లాడపు శ్రీనివాస్ రైతులు అమిలాల్ రంజిత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయండి రూ.500 బోనస్ ఇవ్వండి...

### తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించిన శంకరపట్నం బిజేపి నేతలు...

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: రైతుల పంట ( వడ్లను) తక్షణం కొనుగోలు చేయాలని, మద్దతు ధరతో పాటు రూ.



500బోనస్ కూడా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బిజెపి శంకరపట్నం మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో సోమవారం మండల తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లాకు ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ శంకరపట్నం మండలంలోని అన్ని గ్రామాల్లో రైతుల పంట కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన కొనేదిక్కు లేకుండా పోయిందన్నారు. పలు గ్రామాల్లో ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించని దుస్థితి ఉందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కుప్పలను పోసుకొని రైతులు రోజుల తరబడి పంట కొనుగోలు కోసం ఎదురుచూస్తున్న దయనీయ పరిస్థితి ఏర్పడిందని, ముఖ్యంగా కొనుగోలు కేంద్రాలన్నీ వడ్ల కుప్పలతో నిండిపోయి, స్థలం లేక రైతులు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం కొనుగోళ్లు ప్రారంభించకపోవడం బాధాకరమన్నారు. వాతావరణ పరిస్థితులు, పలు ప్రాంతాల్లో కురిసిన అకాల వర్షానికి రైతులు పంట కాపాడుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్ల విషయంలో చేస్తున్న ప్రకటనకు ఆచరణకు పొంతన లేకుండా పోయిందన్నారు. రైతుల పంట కొనుగోళ్ళ విషయంలో ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు , కొర్రీలు పెట్టకుండా పూర్తిస్థాయిలో పంటను కొనుగోలు చేయాలని , వడ్ల కొనుగోళ్ల ను తక్షణం ప్రారంభించాలని , అలాగే అన్ని రకాల సన్న వడ్లకు మద్దతు ధర చెల్లించి , కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూ. 500 బోనస్ వెంటనే ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే కొనుగోలు కేంద్రాలలో కోసం రైతుల కు కనీస వసతులు ఏర్పాటు చేయాలని , కొనుగోలు కేంద్రాల్లో రైతులు నీడ పట్టున ఉండడానికి చర్యలు తీసుకొని , త్రాగునీరు, టార్పాలీన్లు అందుబాటులో ఉంచాలనిఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడ అశోక్, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కనకం సాగర్, శక్తి కేంద్ర ఇన్చార్జులు రాసమల్ల శ్రీనివాస్, బొజ్జ సాయిప్రకాష్, చెర్ల శ్రీనివాస్, దాసరి సంపత్, వడ్లకొండ రాజేందర్, రెడ్డి శ్రీనివాస్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

జమ్మికుంట, నవంబర్4,ప్రజాజ్యోతి : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్రంగా మోసం చేసిందని బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ ఆరోపించారు... ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జమ్మికుంట తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు... అనంతరం జీడి మల్లేష్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతు డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని మినిమం సపోర్ట్ ప్రైస్ ధరకు 500 రూపాయలు బోనస్ కలిపి కొంటామని చెప్పి అధికారంలోకి వచ్చాక నేడు సన్న రకం వరి ధాన్యాన్నికి మాత్రమే 500 రూపాయల బోనస్ ఇస్తామని దొడ్డు రకం వరి ధాన్యానికి బోనస్ ఇవ్వలేమని చెప్పి రైతులను మోసం చేశారని జీడి మల్లేష్ మండిపడ్డాడు. కాంగ్రెస్ మేనిఫెస్టో లో చెప్పిన విధంగా దొడ్డు రకం వరి ధాన్యానికి కూడా 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశాడు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని, కానీ వరి కోతలు ప్రారంభమై రైతులు దిక్కుతోచని స్థితిలో తక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులకు వరి ధాన్యం అమ్ముకునే దుస్థితి రాష్ట్రంలో తయారైందని, దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వం సరైన సమయంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడమేనని మల్లేష్ ఆరోపించారు. రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు అన్నకి ఇది నిదర్శనం అని అన్నారు. వెంటనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన ప్రతి గింజలు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక వసతులు కల్పించి, గన్ని సంచులు, సుతిలు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లేనట్లయితే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని మల్లేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోరే రవీందర్, పల్లపు రవి, మేక సుధాకర్ రెడ్డి, ఇటికాల స్వరూప, మోడం రాజు, బూరుగుపల్లి రామ్, రాచపల్లి ప్రశాంత్, రామస్వామి, ముకుందం సుధాకర్, అప్పల రవీందర్, కొండపర్తి ప్రవీణ్, యాంసాని సమ్మయ్య, సృజన శ్రీ తదితరులు పాల్గొన్నారు..



## రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్ కు ఎంపికైన సైనిక్ విద్యార్థులు

చొప్పదండి, నవంబర్ 4 (ప్రజా జ్యోతి): రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్ కు చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు సైనిక్ స్కూల్ డైరెక్టర్ కెసి రావు తెలిపారు. ఈనెల 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు సంగారెడ్డి జిల్లా అంబేద్కర్ స్టేడియంలో అండర్ 17 విభాగం రాష్ట్ర టోర్నమెంట్ జరగనున్నట్లు డైరెక్టర్ వివరించారు. కరీంనగర్ జిల్లా టీం తరఫున రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు వి. మనోజ్, ఎన్. భరత్, ఆర్. భరత్, టి .గౌతమ్, కె .తేజ, ఆర్. హృతిక్ పాల్గొంటారని తెలిపారు.




## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

పజావాణి ఫిర్యాదులు : 22

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్.

ప్రజా జ్యోతి: జగిత్యాల్,నవంబర్ 4

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డితో కలసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 22 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, ఆర్డీఓ లు మధు సుధన్, శ్రీనివాస్, జివాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంత రావు,



వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగణనను బీసీఈ తెగకు చెందిన ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలి

ఇల్లందు, నవంబర్ 4, ప్రజాజ్యోతి:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ కులగణన ఈ నెల 6 నుంచి ప్రారంభం కానున్నందున బీసీఈ తెగకు చెందిన ముస్లిమ్ లు సద్వినియోగం చేసుకోవాలని ఆల్ ఇండియా అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్ కోరారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ (బీసీ-ఈ) సర్టిఫికెట్ ఉన్నవారు ఇంటికి సర్వే కోసం వచ్చే అధికారులకు వారి కుటుంబంలో ఎవరికైనా బీసీ-ఈ సర్టిఫికెట్ ఉంటే చూపించాలని కోరారు. ఈ సర్వేకు మైనార్టీ, మజీద్, ముస్లిం కమిటీ సభ్యులు సైతం సహకరించాలని కోరారు. ఆయా వార్డులో పరిధిలో ఉన్న బీసీ కులానికి చెందిన ముస్లిం మైనార్టీల వివరాలు తెలుసుకొని సర్వేకు వచ్చే అధికారులకు మజీద్, ముస్లిమ్ కమిటీ సభ్యులు సహకరించాలన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైతం సర్వేలో భాగస్వాములు కావాలని కోరారు.

## వివోఏ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

పాల్వంచ, నవంబర్ 04, ప్రజాజ్యోతి :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వివోఏల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం సాయంత్రం కొత్తగూడెంలో విఓఏల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు సమస్యలపై చర్చించారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ



అధ్యక్షులుగా పృథ్వీరాజ్, అధ్యక్షులుగా షేక్ షాహినా, ప్రధాన కార్యదర్శిగా శ్రీను, గోపాల్, కోశాధికారి గా జున్ను సత్యనారాయణ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రేడింగ్ పద్ధతిని రద్దు చేయాలన్నారు. వివోఏ లకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, వివోఏ లకు సీసీలుగా ప్రమోషన్లు ఇవ్వాలని, వివోఏలకు ఆరోగ్య భద్రత ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రమీల, పవన్, మోతిలాల్, భారతి, రమేష్, నాగేశ్వరరావు, భారతి, శివకుమారి, పాపారావు, సునీత, రేష్మ, బేబీ తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాలకై ముఖాముఖీ నిర్వహణ

ఇల్లందు, నవంబర్ 4, ప్రజాజ్యోతి:

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం జాన్ ఆనంద్ ఆదేశాల మేరకు సోమవారం కారుణ్య నియామకాల కోసం మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగి కుమార్తె కు ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ముఖాముఖి (ఇంటర్వ్యూ)



నిర్వహించారు. ఇల్లందు ఏరియా ఏరియా సెక్యూరిటీ డిపార్ట్మెంట్ నుండి కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసురాలుకు వారి కుటుంబ సభ్యులు, సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అన్ని వివరాలు నమోదు చేసుకున్నట్లు ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు తెలిపారు. ఇంటర్వ్యూలు పూర్తయిన తరువాత అందరిని వైద్యపరీక్షలకు పంపించి అనంతరం నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయి స్వరూప్, సూపరింటెంట్ రామకృష్ణ, అపర్ణ, రత్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం శిక్షణ

ఇల్లందు, నవంబర్ 4, ప్రజాజ్యోతి:

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఈ నెల 6న ప్రారంభం కానున్నంది. సోమవారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు



సంబందించిన శిక్షణ కార్యక్రమాన్ని తహసీల్దార్ కోట రవికుమార్, యంపిడిఓ దన్ సింగ్ లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షణకు మున్సిపాలిటీ నుండి 81, రూరల్ నుండి 139 ఎన్యూమరేటర్లు, అలాగే 22మంది సూపర్వైజర్లు హాజరు కావడం జరిగిందన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పొందుపరచబడిన అంశాలను ఆయన కుటుంబ సభ్యుల వద్ద నుండి తెలుసుకోని పూర్తిచేయాలని సూచించారు.

## పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

బూర్గంపహాడ్ నవంబర్ 4 ప్రజా జ్యోతి:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామంలోని వ్యవసాయ మార్కెట్లో సిసిఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీఐ కేంద్రాన్ని ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. 2024-25 సంవత్సరానికిగాను ప్రకటించిన మద్దతు ధర క్వింటాకు రూ. 7521



కేటాయించడం జరిగిందని తెలిపారు. అనంతరం 2లక్షల 85 వేల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును 9 మంది లబ్ధి దారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఏడిఏ తాతారావు, ప్రభుత్వ వ్యవసాయ శాఖ అధికారులు, బూర్గంపాడు మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, ఎంపీడీవో జమునా రెడ్డి, జిల్లా మైనార్టీ సంఘం అధ్యక్షులు మహమూద్ ఖాన్, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయ సాధనకు నిరంతరం పోరాటం

టేకులపల్లి, నవంబర్ 4, ప్రజాజ్యోతి:

టేకులపల్లి కాచనపల్లి అమరవీరుల ఆశయ సాధనకు నిరంతరం పోరాటాలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు జరుపుల సుందర్, టేకులపల్లి మండల కార్యదర్శి ధర్మపురి వీర బ్రహ్మాచారి లు పిలుపునిచ్చారు. సోమవారం అమరవీరుల స్థూపం వద్ద నేతలు జెండా ఆవిష్కరించి, అమరవీరుల ఆశయ సాధనకు నిరంతరం పోరాటం చేద్దాం అని అమరవీలకు నాయకులు విప్లవ జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనదేశంలో భూస్వాములు, పెట్టుబడిదారులు పోవాలని, పేదల రాజ్యం రావాలని, వడ్డీ, నాగులకు వ్యతిరేకంగా అమరవీరులు పోరాడారని తెలిపారు. పేద ప్రజలకు అండగా నిలబడి పోడు భూములు కొట్టించారని, పోడు భూములకు పట్టాలు కొరకు ఎన్నో పోరాటాలు చేసి పట్టాలు సాధించుకున్న చరిత్ర అమరవీరులకు ఉన్నదని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో విద్యా, వైద్యం మంచినీరు, సాగునీరు, రోడ్లు అన్ని రకాల సౌకర్యాలు కావాలని ఎన్నో పోరాటాలు చేశారన్నారు. రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కావాలని అనేక పోరాటాలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సామ్రాజ్యవాద, విష సంస్కృతిని ప్రతి పల్లెటూర్లో ప్రవేశించే విధంగా సామ్రాజవాదులకు మద్దతుగా ఉంటున్నారని ఆరోపించారు. కార్మికులు, కర్షకులు, రైతుల చట్టాలను తుంగలో తొక్కి కొత్త చట్టాలు ఏర్పాటు చేసి అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బంది పెట్టేట్టు వ్యవహారం చేస్తుందని ఆరోపించారు. యువతి, యువకులను అశ్లీల సినిమాలు అనుమతులు ఇచ్చి మద్యం లైసెన్స్ లు ఇచ్చి యువతరాన్ని చెడగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ



ప్రభుత్వాలకు వ్యతిరేకంగా అమరవీరుల ఆశయ సాధన కోసం కార్మికులు, కర్షకులు అన్ని వర్గాల ప్రజలు, యువతి, యువకులు పోరాడడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ టేకులపల్లి మండల నాయకులు ఏనుటి నాగయ్య, బానోత్ లింగ, పాల్య సీతారాములు, సుడిగాలి వెంకన్న, బానోత్ జగ్గయ్య, కాశీరాం, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పురస్కార గ్రహీత బిఎన్ఆర్ కి పూర్వ విద్యార్థులు అభినందనలు

బూర్గంపహాడ్ నవంబర్ 4 ప్రజా జ్యోతి:

గాడ్ సన్ హోలీ స్పిరిట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ స్థాయిలో డాక్టరేట్ పురస్కారాన్ని



హైదరాబాద్ లో ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్న బిఎన్నార్ కి బ్రిలియంట్ విద్యా సంస్థల పూర్వ విద్యార్థులు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023-2024 సంవత్సరానికి గానూ ప్రతిష్ఠాత్మకమైన ఉత్తమ కరస్పాండెంట్ అవార్డు ను, 2024-25 సంవత్సరానికి గానూ ఉత్తమ ఉపాధ్యాయులుగా గురుబ్రహ్మ అవార్డును,జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా బంగారు నంది అవార్డు అందుకున్న బిఎన్ఆర్ నేడు అంతర్జాతీయస్థాయిలో డాక్టరేట్ పురస్కారానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి తమ గురువు బిఎన్ఆర్ ని ఎంపిక చేయడం మాకెంతో సంతోషం గా ఉందని అన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక కీర్తి పతాకాన్ని రాష్ట్ర నలుమూలల ఎగురవేసిన ప్రముఖ విద్యా వక్త, విద్యా విశారద బియన్ఆర్ ఏజెన్సీ ప్రాంతంలో నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యనందిస్తూ విద్యారంగంలో విశేష కృషి చేసి విరామమెరుగని సారధిగా నిలిచారని కొనియాడారు. గత 30 సంవత్సరాలుగా విద్యార్థుల ఆలోచనలకు పూల బాట వేసి ఉన్నత శిఖరాలను అదిరోహించేలా తీర్చిదిద్దిన బిఎన్ఆర్ కి అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో ఘన కీర్తిని పొంది అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గౌరవ డాక్టరేట్ అవార్డును ఎందరో అతిరథ మహారథుల చేతుల మీదుగా స్వీకరించిన బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ బియన్ఆర్ మున్ముందు ఎన్నో అత్యున్నత పురస్కారాలను పొందాలని ఆనందిస్తూ ఆకాంక్షిస్తూన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ పూర్వ విద్యార్థులు నెమ్మికంటి రమేష్, ఇమ్మడి మనోజ్, గొల్లపూడి శ్రీ రామ్ ,సయ్యద్ ఆఫ్రోజ్ ఫాజిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన కాంట్రాక్టు కార్మికుల కల: భూపతి అప్పారావు

-మేటర్నిటీ బెన్ఫిట్ లీవ్ జీతపు చెక్కుల అందజేసిన సింగరేణి సంస్థ

-సింగరేణి సంస్థ ఒక ఆదర్శ పరిశ్రమ

కొత్తగూడెం, నవంబర్ 04, ప్రజాజ్యోతి:

ఎన్నో ఏళ్లుగా కాంట్రాక్టు కార్మికుల కల ఫలించిదని అఖిల భారతీయ సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి భూపతి అప్పారావు అన్నారు. సోమవారం కొత్తగూడెం





సింగరేణి కార్పొరేట్ సివిల్ డిపార్ట్మెంట్ కార్యాలయంలో 9 మంది కాంట్రాక్టు మహిళా కార్మికులకు సంబదించిన 180 రోజుల మేటర్నిటీ బెన్ఫిట్ లీవ్ జీతపు చెక్కులను సింగరేణి యాజమాన్యం అందజేశారన్నారు. దేశం మొత్తంలో పిబ్లిక్ సెక్టార్ ఇండస్ట్రీలో మేటర్నిటీ లీవులు కాంట్రాక్టు కార్మికులకు మంజూరు చేసి సింగరేణి సంస్థ ఒక ఆదర్శ పరిశ్రమగా నిలిచిందన్నారు. 2018 మే 31వ తేది అప్పటి సింగరేణి సి%డ%ఎండి శ్రీధర్ బాబు సమక్షంలో సింగరేణి భవన్ లో అఖిల భారతీయ సఫాయి కర్మచారి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని రెండు సంవత్సరాల తరువాత 2020వ సంవత్సరంలో ఒకే మహిళా కార్మికురాలికి మాత్రమే లబ్ది చేకూరిందని మిగతా వారిని పరిగణలోకి తీసుకోలేదన్నారు. మొత్తంగా 14 మంది కాంట్రాక్టు కార్మికులకోసం మళ్ళీ ఉద్యమించామని మేటర్నిటీ బెన్ఫిట్ చట్టం 1963 ప్రకారం ప్రైవేట్ సంస్థల్లో విధులు నిర్వహించే వారికీ చెందవలసిన ఫలాలు వారికి అందేలా కృషి చేశామని ఈ విషయం పై జాతీయ లేబర్ కమిషనర్ ఢిల్లీ వారి దృష్టికి తీస్కొని వెళ్లడం జరిగిందన్నారు. ఉద్యమ ఫలితంగా జాతీయ లేబర్ కమిషనర్ ఆదేశాల ప్రకారం ప్రైవేట్ సంస్థలలో విధులు నిర్వహించే వారికి అందవలసిన నిధులను వెంటనే చెల్లించాలని కమీషనర్ కార్యాలయం నుండి ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ ఉత్తర్వుల ద్వారా మిగిలిన 14 మంది కార్మికులకుగాను 9 మందికి (లబ్ది చేకూరిన అభ్యర్థులు) సింగంపల్లి గాయత్రి, భూక్యా జ్యోతి, భూక్యా లిఖితశ్రీ, ములుగు దుర్గా భవాని, జీలకర్ర సింధు, వెంగళ కావాలి, ఏండి అక్బరున్నిసా బేగం, లక్ష్మి భవాని, చైతన్య వీరికి సోమవారం మేటర్నిటీ బెన్ఫిట్ సెలవు జీతపు చెక్కులను అందజేశారన్నారు. కొన్ని అనివార్య కారణాల వలన మిగతావారికి వచ్చే 2 నెలల్లో చెక్కులను అందజేయడం జరుగుతుందని పర్సనల్ డిపార్ట్మెంట్ డిప్యూటీ జిఏం(సివిల్) రాజశేఖర్ హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సిఏంఓ పి సుజాత, టి.రాజశేఖర్ (డి.జి.ఎం)సివిల్, వరప్రసాద్(డి.జి.ఎం)పర్సనల్, ఎస్వి రమణ మూర్తి, ఎస్. పీతాంబరం, ఏం. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలి రావాలి

-ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలుచేయండంలో ప్రభుత్వం విఫలం

-ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య

కొత్తగూడెం, నవంబర్ 04, ప్రజాజ్యోతి:

ఎన్నికల సమయంలో, ఆ తర్వాత ఆటో కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయడంలో పూర్తిగా విఫలమైందని ఏఐటీయూసీ అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య ఆరోపించారు. ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర జెఏసి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ ఇందిరాపార్కులో చేపట్టనున్న మహాధర్నా జయప్రదం చేయాలని కోరుతో జిల్లా వ్యాపిత ప్రచారం ముగించుకున్న అనంతరం స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం "శేషగిరిభవన్"లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడారు. ఆటో కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్న పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సౌకర్యం పథకం వాళ్ళ మరింత కష్టాలఊబిలోకి నెట్టివేయబద్దమను, దీన్ని అధిగమించేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఫ్రీ బస్సు పథకంతో నష్టపోయి ఆత్మహత్య చేసుకున్న కార్మికుల కుటుంబాలకు రూ.10లక్షల పరిహారం అందించిలని, ఆటో డ్రైవర్లకు నెలకు రూ. 15వేల ఆర్థికసాయం అందించాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల సంక్షేమంకోసం సంక్షేమ చట్టం రూపొందించి అమలు చేయాలనీ 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు పెన్షన్, ప్రమాద భీమా



రూ.10లక్షలకు పెంచి సాధారణమరణాలకు కూడా అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 2019 మోటారు వాహన చట్టాన్ని రద్దు చేయాలనీ థర్డ్ పార్టీ ఇన్సురంచె ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల పరిస్కారంకోసం 5న హైద్రాబాదులో మహా ధర్నా చేపడుతున్నామని, ఆటో కార్మికులు సంఘాలకు అతీతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. విలేకర్ల సమావేశంలో నాయకులు బత్తుల సత్యనారాయణ, అబ్బులు, ఎస్ డి పాషా, ఆరేల్లి కృష్ణ, దేశి, చింటూ, గోవర్ధన్, కన్ను, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఎన్నికల హామీలు అమలు చేయాలి

చంద్రుగొండ బీనవంబర్ 4బీ ప్రజాజ్యోతి:

తెలంగాణ పాపన కోసం మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆ సంఘం అధ్యక్షుడు గాదే లింగయ్య డిమాండ్ చేశారు. సోమవారం చంద్రుగొండ తహసిల్దార్ కార్యాలయం ఎదుట మలిదశ ఉద్యమకారులు ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్ఐ అక్బర్ కు



అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులకు ఇళ్లస్థలం ఇంటి నిర్మాణానికి అయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరించాలన్నారు. ఉద్యమకారులకు పింఛన్ స్వాతంత్ర సమరయోధులకు ఇచ్చే విధంగా అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు జాఫర్, ఉమర్ ,జాకీర్ , వెంకట్రావు, దుంప అర్జున్, తేజావత్ భీముడు తదితరులు పాల్గొన్నారు.

## 9న గిరిజన సమాఖ్య జిల్లా మహాసభ

-అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న గిరిజనులను ప్రభుత్వం ఆదుకోవాలి

-గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

-గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీనివాస్

కొత్తగూడెం, నవంబర్ 04, ప్రజాజ్యోతి: ఏండ్లు గడుస్తున్నప్పటికీ అభివృద్ధికి, సంక్షేమానికి నోచుకోని గిరిజన తెగలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని తెలంగాణ గిరిజన సమాఖ్య (టిజిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం టిజిఎస్ జిల్లా కార్యాలయం "శేషగిరిభవన్"లో జరిగిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 35 లక్షలకు పైగా గిరిజనులు




నివసిస్తున్నారని, వీరిని పాలకులు కేవలం ఓటు బ్యాంకుగానే వినియోగించుకొని, గద్దెనెక్కేందే తడవుగా గాలికి వదిలి వేస్తున్నారని అన్నారు. గిరిజన తండాలు, గూడేల అభివృద్ధికోసం విడుదల చేస్తున్న సబ్ ప్లాన్ నిధులు మళ్ళించుకొని మొండిచేయి చూపిస్తున్నారని విమర్శించారు. గిరిజనులకు ఏర్పాటు చేసిన చట్టాలు పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదని, జనాభా ప్రాతిపదికన గిరిజనులకు అందాల్సిన ఫలాలు అందడంలేదన్నారు. జనాభా ప్రాతిపదికన పది శాతం రిజర్వేషన్ కల్పించాలని, బడ్జెట్టులో కేటాయింపులు పెంచి పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనులు సాగుచేసు కుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని, ఐటిడిఏని బలోపేతం చేయాలనీ డిమాండ్ చేశారు. నవంబర్ 9న జరిగే జిల్లా మహాసభలో సమస్యలపై చర్చి పోరాట కార్యక్రమాలు రూపొందిస్తామని తెలిపారు. సమావేశంలో నాయకులు భూక్యా పద్మవతి, భూక్య దస్రు, జర్పుల ఉపేందర్, వెంకట్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## కెయూ అథ్లెటిక్స్ లో ప్రియదర్శిని విద్యార్థుల ప్రతిభ

కొత్తగూడెం, నవంబర్ 04, ప్రజాజ్యోతి:

ఈ నెల 2, 3 తేదీల్లో ఖమ్మం నగరం లోని సర్దార్ పటేల్ స్టేడియం లో జరిగిన కాకతీయ యూనిర్సిటీ అథ్లెటిక్స్ పోటీలో తమ విద్యార్థులు పలు విభాగాల్లో రెండు బంగారు , ఒక రజత



పతాకాన్ని సాధించినట్లు ప్రియదర్శిని విద్యాసంస్థల అధినేత డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు తెలిపారు. బి. కాం మొదటి సంవత్సరం చదువుతున్న మాలోత్ అఖిల్ 500 మీటర్ల , 1500 మీటర్ల పరుగు పందెం , రెండు విభాగంలలో బంగారు పతకం సాదించగా, బి. కాం మొదటి సంవత్సరం చదువుతున్న మాలోత్ ప్రేమ్ కుమార్ 10 కిలోమీటర్ల పరుగు పందెంలో రజత పతకం సాధించినట్లు కళాశాల డైరెక్టర్ శ్రీరామనేని చలపతిరావు , ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నయీం పాషా తెలిపారు . ఈ సందర్భముగా సోమవారం సాయంత్రం కళాశాల ఆవరణలో అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్ పి.డి కాశిమల్ల రమేష్ మరియు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

చంద్రుగొండ, నవంబర్ 4, ప్రజా జ్యోతి:

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ మూడు బాలాజీ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం చంద్రుగొండ తహసిల్దార్ సంధ్యారాణికి వినతి పత్రం అందజేసి ఆయన విలేకరులతో మాట్లాడారు. దివ్యాంగులకు ఐదు శాతం ఇల్లు కేటాయించాలని, ఇండ్ల లబ్ధిదారులు ఎంపిక పూర్తిగా పారదర్శకంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీల ప్రోద్బలం లేకుండా అర్హులకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు.



## ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతం చేయండి

### – అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 04(ప్రజాజ్యోతి):
కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. ఇందల్వాయి మండలం సిర్నాపల్లి, ధర్పల్లి మండల కేంద్రంతో పాటు హొన్నాజీపేట్, సీతాయిపేట్, సిరికొండ, పెద్దవాల్గోట్, గడ్కోల్ తదితర ప్రాంతాల్లో ప్రభుత్వ పరంగా నెలకొల్పిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సోమవారం సందర్శించారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు.





ధాన్యం తరలించిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. కాంటా చేసేందుకు సిద్ధంగా ఉంచిన ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియచేయాలని రైతులకు సూచించారు. కాగా, నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట లారీలలో లోడ్ చేయించి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయాగౌడ్ తదితరులు ఉన్నారు.

## ప్రజావాణికి 64 ఫిర్యాదులు

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 04(ప్రజాజ్యోతి):
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని





ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 64 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను ట్రైనీ కలెక్టర్ తో పాటు మెప్మా పీ.డీ రాజేందర్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఏ.సీ.పీ కిరణ్ కుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని ట్రైనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 76శాతం పెరిగిన పావ్నా ఇండస్ట్రీస్ వార్షికాదాయం

బంజారాహిల్స్,నవంబర్4(ప్రజాజ్యోతి) :
ప్రముఖ ఓఈఎంల కోసం విస్తృత శ్రేణి విశ్వసనీయమైన అధిక నాణ్యత ఆటోమోటివ్ విడిభాగాల తయారీ వ్యాపారంలో నిమగ్నమై ఉన్న ప్రముఖ సంస్థ పావ్నా ఇండస్ట్రీస్

pavna
Industries Limited

లిమిటెడ్ 28అక్టోబర్ 2024న జరిగిన బోర్డు మీటింగ్‌లో ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను ఆమోదించిందని, 30 సెప్టెంబర్ 2024తో ముగిసిన త్రైమాసికం అర్ధ సంవత్సరం ఆదాయంలో 76శాతం వృద్ధి సాధించిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 30 సెప్టెంబర్ 2024తో ముగిసిన త్రైమాసికంలో (స్టాండలోన్), కంపెనీ కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయం రూ.7952.26 లక్షల ద్వారా 16శాతం పెరుగుదల సాధించినదని పేర్కొన్నారు. ముందుగా కన్వర్టిబుల్ వారెంట్ల ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా రూ.410.81 కోట్ల వరకు నిధులను సమీకరించడానికి తమ బోర్డు ఆమోదించినట్లు కంపెనీ ప్రకటించిందన్నారు. ప్రతిపాదిత కేటాయింపుల్లో ఎఫ్ఐఐలు యునికో గ్లోబల్ ఆపర్చునిటీస్ ఫండ్ లిమిటెడ్, నెక్సపాక్ట్ లిమిటెడ్, నార్త్ స్టార్ ఆపర్చునిటీస్ ఫండ్ విసిసి, ఎమినెన్స్ గ్లోబల్ ఫండ్ పిసిసి, ఎజి డైనమిక్ ఫండ్స్ లిమిటెడ్ సభ్యులు, ఇతర వర్తించే అనుమతులకు లోబడి కంపెనీ చెల్లించిన ఈక్విటీ మూలధనం ఓటింగ్ హక్కులలో 49శాతం వరకు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల (ఎఫ్ఐఐ) హోల్డింగ్ పరిమితిని పెంచడాన్ని బోర్డు ఆమోదించిందని పేర్కొన్నారు.

# నేడే అమెరికా అధ్యక్ష ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి..

ఈసందర్భంగా నేట్ సిల్వర్ మాట్లాడుతూ.. న్యూయార్క్ టైమ్స్ స్వింగ్ స్టేట్స్ పోల్స్ హారిస్‌కు సానుకూలంగా ఉన్నా.. అద్భుతంగా మాత్రం లేవు. అలానే మార్నింగ్ కన్‌స్టలెంట్‌వి ట్రంప్‌నకు మంచిగానే ఉన్నా.. అమోఘంగా లేవు. ఇది పూర్తిగా హోరాహోరీ పోరే అని విశ్లేషించారు. రిపబ్లికన్లకు పట్టున్న అయోవాలో ట్రంప్ వెనుకంజలో ఉన్నారంటూ సె÷–జలెర్ సర్వే శనివారం ప్రకటించడాన్ని నేట్ సిల్వర్ ప్రస్తావించారు. ఆ ఒక్క రాష్ట్రంతో అధ్యక్ష పదవి వచ్చే అవకాశం లేదన్నారు. ఆదివారం ఉదయం వరకు సిల్వర్ తాను చేపట్టిన నేషనల్ పోలింగ్ యావరేజ్‌ను విడుదల చేశారు. దీనిలో దేశవ్యాప్తంగా చూసుకొంటే హారిస్‌కు 48.5శాతం ఓట్లు రాగా.. ట్రంప్‌నకు 47.6శాతం ఓట్లు లభించాయి. కానీ, స్వింగ్‌స్టేట్స్ అయిన నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, నెవడా, జార్జియా, అరిజోనాల్లో ట్రంప్ స్వల్ప ఆధిక్యంలో ఉన్నట్లు పేర్కొన్నారు. హారిస్‌కు మిషిగన్, విస్కాన్సిన్‌లో ఆధిక్యం చూపుతు న్నట్లు పేర్కొన్నారు. ఇకపోతే అమెరికా అధ్యక్ష ఎన్నికలను ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఇప్పటికే ముందస్తు ఓటింగ్ మొదలుకాగా.. నవంబర్ 5న పోలింగ్ జరగనుంది. ఓటర్లకు సౌలభ్యంగా ఉ ఒడేందుకు ఆయా రాష్ట్రాలు వివిధ భాషల్లో బ్యాలెట్‌లను అందుబాటులో ఉంచుతున్నాయి. ఈ క్రమంలో న్యూయార్క్ రాష్ట్రం ఇంగ్లిష్‌కు అదనంగా మరో ఐదు భాషల్లో వీటిని ముద్రించగా.. అందులో భారతీయ భాష 'బెంగాలీ' ఉండటం విశేషం. ఎన్నికల పక్రియలో ఇంగ్లిష్ కాకుండా మరో నాలుగు భాషలకు చోటు కల్పించారు. చైనీస్, స్పానిష్, కొరియన్, బెంగాలీ భాషల్లో బ్యాలెట్ అందుబాటులో ఉందని న్యూయార్క్ రాష్ట్ర ఎన్నికల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మైఖేల్ జే రియాన్ పేర్కొన్నారు. ఇక్కడ స్థిరపడిన వారికి ఇంగ్లిష్ తెలిసినప్పటికీ మాతృ భాషలో



అందుబాటులో ఉండటం ఆయా ప్రాంతాల వారికి సంతోషకర అంశమన్నారు. అయితే, భారత్‌లో అనేక భాషలున్నప్పటికీ గతంలో కోర్టులో వేసిన ఓ దావా వల్ల ఎన్నికల పక్రియలో బెంగాలీకి చోటు లభించింది. ఎన్నికల నిర్వహణలో అనేక దేశాలు ఏకీకృత వ్యవస్థను అనుసరిస్తున్నప్పటికీ అమెరికా మాత్రం ఇందుకు భిన్నం. ప్రచార చట్టాలను ఫెడరల్ ఎలక్షన్ కమిషన్ పర్యవేక్షిస్తుండగా.. ఎన్నికల పక్రియను మాత్రం ఆయా రాష్ట్రాలు చూసుకుంటాయి. బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పోలింగ్ సమయం, కౌంటింగ్ పక్రియకు ఆయా రాష్ట్రాలు ప్రత్యేక నిబంధనలను పాటిస్తాయి.

# ప్రజలపై భారం పడకూడదు

మొదటిపేజీ తరువాయి..

సబ్ కమిటీ సమావేశమైంది. సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుతో పాటు మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. జాయింట్ వెంచర్స్‌లో విలువైన ఆస్తులు ఉన్నాయి.. ప్రైవేట్



వ్యక్తులు కోర్టుకు వెళ్లి వివాదాలు సృష్టిస్తున్నారన్నారు. ఈ అంశంపై నలుగురు ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు అధ్యక్షతన మున్సిపల్, హౌసింగ్, లా సెక్రెటరీలతో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కమిటీ సమావేశమై వారంలోగా సమస్యకు పరిష్కారం అయ్యేలా ప్రణాళికలు రూపొందించాలని భట్టి విక్రమార్క ఆదేశించారు. రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న ప్లాట్ల స్థితిగతులను సబ్ కమిటీ సమీక్షించింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో 5 ఎకరాల విస్తీర్ణంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు ఇండస్ట్రియల్ పార్కు నిర్మించాలని పరిశ్రమల శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

## ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం



మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. మరోవైపు.. ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఢిల్లీలో తన కార్యక్రమాన్ని రద్దు చేసుకుని సంఘటనా స్థలానికి బయలుదేరారు. బాధితులకు ఆర్థిక సాయం ప్రకటించడంతో పాటు మెజిస్ట్రేట్ విచారణకు కూడా ఆదేశించారు. ఈ ప్రమాద ఘటనపై పౌరీ, రాంనగర్‌లోని ఏఆర్‌టీఓలను వెంటనే సస్పెండ్ చేశారు.ఘర్వాల్ ప్రాంతంలోని పౌరీ నుంచి కుమావోన్‌లోని రామ్‌నగర్‌కు బస్సు వెళుతున్నట్లు సమాచారం. గర్వాల్ మోటార్ ఓనర్స్ అసోసియేషన్ నిర్వహిస్తున్న బస్సు ఉదయం 8 గంటల ప్రాంతంలో ప్రమాదానికి గురైంది. రామ్‌నగర్‌కు కేవలం 35 కిలోమీటర్ల దగ్గర్లో అల్మోరాలోని మార్చులా ప్రాంతంలో 650 అడుగుల లోతైన లోయలో పడిపోయింది. ఈ ఘటన ఎందుకు, ఎలా జరిగింది అనేది విచారణలో తేలాల్సి ఉంది. ప్రాథమిక కారణం ఓవర్‌లోడింగ్ అని అంటున్నారు. బస్సులో 43 మంది ప్రయాణీకులకు సీట్లు ఉండగా.. అందులో 55 మంది ఉన్నారు. ఇరుకైన మలుపు దగ్గర డ్రైవర్ బస్సును అదుపు చేయలేక కాలువలో పడిపోయినట్లు అధికారులు చెబుతున్నారు. ఘటనాస్థలంలోని దృశ్యాలు చూస్తే ప్రమాద తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ ఘటనపై సమాచారం అందిన వెంటనే పోలీసులు, ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించినట్లు జిల్లా



మేజిస్ట్రేట్ అలోక్ కుమార్ పాండే తెలిపారు. ఘటనా స్థలంలో కొంతమంది చనిపోగా.. మరికొంత మందిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. గాయపడిన వారిని రాంనగర్ ఉపజిల్లా ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. తీవ్రంగా గాయపడిన ముగ్గురిని విమానంలో రిషికేశ్‌లోని ఎయిమ్స్‌కు తరలించారు. గాయపడిన ఒకరిని హల్ద్వానీలోని %ూు౧% ఆసుపత్రిలో చేర్చారు. అల్మోర ప్రమాద బాధితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సాయం ప్రకటించాయి. రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున పరిహారం ప్రకటించగా, క్షతగాత్రులకు రూ.లక్ష చొప్పున సాయం అందజేస్తామన్నారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేలు ప్రధానమంత్రి విపత్తు సహాయ నిధి నుంచి అందజేయనున్నట్లు ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటించింది.

## ఆనాడు సర్పంచులను మోసి చేసి.. నేడు వారితో కలసి ధర్నాలు చేయడమా!

మొదటిపేజీ తరువాయి..

చెల్లించని వారే ఆందోళనకు దిగడం విడ్డూరంగా ఉందన్నారు. సర్పంచ్‌ల బకాయిలకు ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందని, రాజకీయ పార్టీల ట్రాప్‌లో పడవద్దన్నారు. గాంధీభవన్‌లో మంత్రి పొన్నం మీడియా ప్రతినిధులతో నిర్వహించిన ఇష్టాగోష్టిలో మాట్లాడారు. సర్పంచులకు మార్చిలోపు బకాయిలు చెల్లిస్తామన్నారు. వంద ఎలుకలు తిన్న పిల్లి మాదిరిగా భారాస నేతలు సర్పంచ్‌ల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో సర్పంచ్‌ల ఆత్మహత్యలకు కారణమైన వారే.. ఇప్పుడు ధర్నాలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి విషయం అందరికి తెలుసునని చెప్పారు. కాస్తా ఓపిక పట్టాలని ఈ సందర్భంగా సర్పంచులకు మంత్రి పొన్నం సూచించారు. వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి బకాయిలు చెల్లిస్తామని రైతులకు మంత్రి స్పష్టం చేశారు. సర్పంచుల బకాయిలు చెల్లించేందుకు తమ ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుందన్నారు. పొలిటికల్ పార్టీల ట్రాప్‌లో పడకండంటూ తెలంగాణలోని సర్పంచులకు ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ హితవు పలికారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణకు ఏం చేశారని మంత్రి ప్రశ్నించారు. రాష్ట్రంలో వరదలు సంభవించినప్పుడు రూ.10 వేల కోట్ల నష్టం వాటిల్లితే.. కేంద్రం కేవలం రూ.400 కోట్లే ఇచ్చిందని మండిపడ్డారు. ూష్ట్రంలో



వరద నష్టంపై నివేదికను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు తమ ప్రభుత్వం అందజేసిందని గుర్తు చేశారు. అయితే వరదల వల్ల రూ. 10 వేల కోట్ల నష్టం జరిగితే.. కేంద్రం మాత్రం కేవలం రూ. 4 వందల కోట్లు మాత్రమే సాయం చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై పొన్నం ప్రభాకర్ నిప్పులు చెరిగారు. రాష్ట్రం నుంచి మోదీ కేబినెట్‌లో ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణకు ఏం ప్రయోజనాలు చేకూర్చారని ప్రశ్నించారు. కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి మమ్మల్ని ప్రశ్నించే ముందు గత పదేళ్లలో ఏం చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర పర్యాటక శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి చేసింది శూన్యమని ఆయన గుర్తు చేశారు. గత దశాబ్ద కాలంలో ఏం చేసిందో చెప్పాలంటూ కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూటిగా సవాల్ విసిరారు. అమర వీరుల స్థూపం వద్ద చర్చకు రావాలని వారిద్దరకు పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కేంద్ర మంత్రులు ఇద్దరిలో తెలంగాణ డీఎన్ఏ ఉంటే ఏమైనా చేసే వారని.. కానీ వారిలో అది లేదంటూ మంత్రి పొన్నం ఎద్దేవా చేశారు.మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను బిఆర్ఎస్ పార్టీ రెచ్చకొట్టే కార్యక్రమం ముగిశాక.. వారికి న్యాయం చేయడానికి తాము వెళతామన్నారు.

# ప్రజల గొంతుతడిపే అద్భుత స్కీం అమృత్

మొదటిపేజీ తరువాయి..

ఫిల్టర్ బెడ్ వద్ద కేంద్రమంత్రి 1500కేల్ క్లియర్ వాటర్ సంపు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నగర మేయర్ సునీల్ రావు మాట్లాడారు. రాబోయే 30 సంవత్సరాల వరకు నగరపాలిక పరిధి జనాభా ఐదు లక్షలు అయినా తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.రూ 18 కోట్లతో చేపట్టే పనులతో డిసెంబర్ చివరికల్లా హౌసింగ్ బోర్డ్ కాలనీ పరిధిలో 24 గంటలు తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. కేంద్రమంత్రి, ఎమ్మెల్యేలకు స్థానిక సంస్థల్లో పనిచేసిన అనుభవం ఉందని వారికి ప్రజా సమస్యలు ఎలా



పరిష్కరించాలో తెలుసన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సాయంతో నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటున్నామని.. రాబోయే రోజుల్లో 24 గంటలు తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. విలీన గ్రామాల ప్రజలకు తాగునీటికీ ఇబ్బంది లేకుండా 150 కిలోమీటర్ల మేర పైపులైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చామని.. పార్టీలకతీతంగా ప్రజల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కౌన్సిలర్ స్థాయి నుంచి వచ్చిన నాకు ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలోనే ప్రథమంగా నగరపాలికలోని అన్ని డివిజన్లకు రోజు తాగునీటిని సరఫరా చేస్తున్నామని.. రాబోయే రోజుల్లో 24 గంటలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఎవరు తాగు నీటిని వృధా చేయవద్దని కోరారు. అండర్ గ్రౌండ్ పైప్ లైన్ కోసం తవ్వి వదిలేయడంతో నీరు కలుషితమై డెంగీ మరణాలు సంభవిస్తున్నాయని అన్నారు. పనులు సకాలంలో పూర్తి చేయాలని ఏజెన్సీకి సూచించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన మానేరు రివర్ ఫ్రంట్ పనులు పూర్తి చేసేలా చొరవ తీసుకోవాలని కేంద్రమంత్రికి విన్నవించారు. ఇది పూర్తయితే దక్షిణ భారతదేశంలోనే మొదటిది అవుతుందని వివరించారు. 11 నెలల కిందట జిల్లా కేంద్రంలో ఆలయం నిర్మించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానానికి పదెకరాలు కేటాయించామని.. పూర్తిచేసేలా ఏపీ ప్రభుత్వానికి లేఖ రాయాలని కోరగా కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నోవేటివ్ సోలార్ సొల్యూషన్స్‌ను ప్రారంభించిన సర్వోటెక్ పవర్ సిస్టమ్స్

ఖైరతాబాద్,నవంబర్4(ప్రజాజ్యోతి ) :
పునరుత్పాదక ఇంధన పరిష్కారాల తయారీలో అగ్రగామిగా ఉన్న సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్ సోలార్ ఆన్ గ్రిడ్ ఇన్వర్టర్లు, సోలార్ హైబ్రిడ్ ఇన్వర్టర్లు, సోలార్ మైక్రో ఇన్వర్టర్లు, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌లు వినూత్నమైన హైటెక్ శ్రేణి కొత్త సిరీస్‌ను విడుదల చేశామని ఫౌండర్ మేనేజింగ్ డైరెక్టర్ రామన్ భాటియా పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మా సోలార్ సొల్యూషన్‌లను మార్కెట్‌కు పరిచయం చేయడం పట్ల మేము సంతోషిస్తున్నామని, ఈ పరిష్కారాలు వ్యక్తులు వ్యాపారాలు తమ

SERVOTEC
smart power solutions

కార్బన్ పాదముద్రను తగ్గించడమే కాకుండా స్థిరమైన వృద్ధిని సాధించడంలో సహాయపడతాయని అన్నారు. గ్లోబల్ లీడర్‌గా పునరుత్పాదక ఇంధన రంగం, మేము మరింత ఉత్పాదక మరియు స్థిరమైన భవిష్యత్తును వేగవంతం చేయడంలో ముందంజలో ఉన్నామని, మా డిజిటల్ ఎనేబుల్‌తో ఇంధన–సమర్థవంతమైన, డీకార్బనైజింగ్ వలయ పరిష్కారాలను అందించడానికి మేము నిరంతరం సాంకేతికత సరిహద్దులను పెంచుతామని, అధునాతన పరిష్కారాలు, మేము మా కస్టమర్‌లు భాగస్వాములకు వారి కార్యకలాపాలలో ఎక్కువ పనితీరు, భద్రత విశ్వసనీయతను సాధించడానికి అధికారం అందిస్తామని పేర్కొన్నారు. సోలార్ పంప్ కంట్రోలర్‌లు కేంద్ర ప్రభుత్వ పథకాలైన పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన నివాస వాణిజ్య పైకప్పుల కోసం పిఎం కుసుం స్కీమ్‌లకు అనుగుణంగా ఉంటాయని, సౌర శక్తిని వినియోగించుకోవడానికి స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడానికి రైతులను శక్తివంతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ అత్యాధునిక పరిష్కారాలు దేశీయ వాణిజ్య అనువర్తనాల కోసం మరింత సమర్థవంతమైన, విశ్వసనీయమైన సులభంగా లభించే పరిష్కారం కోసం సామరస్యపూర్వకంగా పని చేస్తాయని, స్వచ్ఛమైన ఇంధనం కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి సంప్రదాయ విద్యుత్ వనరులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి రూపొందించబడ్డాయని పేర్కొన్నారు.

## యాప్ ద్వారా ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక

మొదటిపేజీ తరువాయి..

చెప్పారు. ఖమ్మం రూరల్ మండలం దానావాయిగూడెంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి



మీడియాతో మాట్లాడుతూ... ఈయాప్ ద్వారా ఇళ్ల నిర్మాణం పరిశీలన జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం కోసం రూరల్‌లో రూ.71 వేలు , అర్బన్‌లో లక్షా యాబై వేలు రూపాయలు ఇస్తుందని తెలిపారు. మిగిలిన డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం భరించి పేదవారి చిరకాల స్వప్నం నెరవేరుస్తుందని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో పింక్ కలర్ చొక్కా వేసుకున్న వారికే స్కీంలు ఇచ్చారని.. వారు ఇంకా అదే భ్రమలో ఉన్నారని విమర్శించారు. గ్రామ సభలు పెట్టి మంత్రుల ద్వారా ఇళ్లను అప్రూవ్ చేస్తామని అన్నారు. ఈ ప్రభుత్వానికి పేదవారికి అండగా ఉండాలనే ఆలోచన ఉందని స్పష్టం చేశారు. అర్హులైన వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఇళ్లు ఇస్తామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో లక్షా యాబై వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టామని బీఆర్ఎస్ నేతలు చెప్పారని అన్నారు. కేవలం 91 వేల ఇళ్లు మాత్రమే కట్టి అందులో మౌలిక వసతులు కల్పించలేదని ధ్వజమెత్తారు. తెలంగాణలో 63 వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు వివిధ దశల్లో నిలిచి పోయాయని.. వాటిని కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967